# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త



మంగళవారం 23, డిసెంబర్ 2025 | 16 పేజీలు




2వ పేజీలో...

## మావోయిస్టుల డంప్ స్వాధీనం

### సుక్మా జిల్లాలో ఘటన

చర్ల డిసెంబర్22,(ప్రభాతవార్త)
చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లాలో భద్రతా బలగాలు మావోయిస్టులు రహస్యంగా దాచిపుంచిన భారీ డంప్ ను స్వాధీనం చేసుకున్నారు. సెర్చ్ ఆపరేషన్ లక్షంగా అటవి ప్రాంతంలో వెళ్లిన బలగాలకు మావోయిస్టుల డంప్ ను కొనుగొని వెలికితీశారు.




2వ పేజీలో...

# సమస్యలతో.. స్వాగతం

పగ్గాలు చేపట్టిన పాలకవర్గాలు

ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్, ఉప సర్పంచ్లు

అటహాసంగా ప్రమాణ స్వీకారం పండుగ

జిల్లా వ్యాప్తంగా 471 పంచాయతీలు

**కొత్తగూడెం, ప్రభాతవార్త:** సుమారు రెండేళ్ల పాటు వెలవెలబోయిన సర్పంచ్ కుర్చీలు కళకళలాడాయి... సర్పంచ్ పదవి కాలం ముగియడంతో పాలన కుంటూ పడకుండా ఉండేందుకు ప్రభుత్వం అధికారులకు అదనపు బాధ్యతలను అప్పగించారు నాటినుండి నేటి వరకు అధికారులు తమ విధి నిర్వహణతో పాటు పంచాయతీల్లో పనులను చక్కబెట్టేందుకు తమ వంతు కృషి చేశారు అయినా కానీ చాలా వరకు పంచాయతీలో సమస్యలు ఎక్కడివక్కడే నెలకొన్నాయి ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచులు సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు మూడు విడుదల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా 471 మంది సర్పంచ్లు కొలువుదీరారు అయితే పంచాయతీలో నెలకొన్న సమస్యలు కొత్త పాలవర్ పాలకవర్గానికి స్వాగతం పలికాయని, ఇన్ని రోజులుగా మోక్షం లభించే సమస్యలు కొత్త పాలకవర్గంలో పరిష్కారం అవుతాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### మోరాయిస్తున్న ట్రాక్టర్లు...

గత ప్రభుత్వంలో పంచాయతీలోని చెత్తాచెదారాన్ని



తరలించేందుకు కొనుగోలు చేసిన ట్రాక్టర్లు ప్రస్తుతం మొరాయించి మూలనపడ్డాయి. సర్పంచ్ల పాలన ముగియడంతో వాటి ఆలనా పాలన పట్టించుకునేవారు కరువయ్యారు అధికారులు పంచాయతీలను పరిశీలిస్తున్నప్పటికీ తమ విధులతో పాటు అదనపు బాధితులు ఉండడంతో రెండువైపులా పనిచేసేందుకు వారు వారు నానా విధాలుగా ఇబ్బందులు పడ్డారు బాధితులు చేపట్టిన సర్పంచ్లు మొరాయిస్తున్న ట్రాక్టర్లకు మరపత్తులు చేసి పంచాయతీలో పరిశుద్ధ కార్యక్రమాలను సక్రమంగా



2వ పేజీలో...

నేడు నరసింహా వతారంలో స్వామి వారి దర్శనం

## వరాహావతారంలో దర్శనమిచ్చిన

# భద్రాద్రి రామయ్య



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో శ్రీస్వామి వారు శ్రీమహా విష్ణువు దశావతారాలల్లోని మూడవ అవతారమైన వరాహావతారంలో భద్రాద్రి రామయ్య భక్తులకు దర్శనమిచ్చారు. మొదటగా అర్చకస్వాములు ఉత్సవమూర్తిని అలంకరించి ప్రత్యేక పల్లకీలో బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారిని ఊరేగింపుగా దేవస్థాన దక్షిణ ద్వారం గుండా మెట్ల నుంచి బయటకు తీసుకుని వచ్చి దేవస్థాన పురవీధులలో



16 లో..

# అత్యవసర సమయాల్లో అప్రమత్తత ద్వారా నష్టాలను నివారించవచ్చు

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

విపత్తుల సమయంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

బూర్గంపహాడ్, డిసెంబర్ 23, ప్రభాతవార్త

విపత్తుల సమయంలో సమర్థవంతమైన స్పందన కోసం విస్తృత స్థాయి మాక్ డ్రిల్ విజయవంతంగా నిర్వహించబడిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన మాడ్రిల్ లో ప్రత్యక్షంగా పాల్గొని, ఐడీఓసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ (నివీది) ద్వారా అన్నిశాఖల చర్యలను

## వరాహావతారంలో దర్శనమిచ్చిన భద్రాద్రి రామయ్య

**(మొదటి పేజీ తరువాయి..)**

మేళతాళాలు, వేదమంత్రాల నడుమ ఊరేగించారు. ఊరేగింపుగా బయలుదేరిన శ్రీస్వామి వారికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి కే.దామోదర్‌రావు కొబ్బరికాయతో దిష్టితీశారు. అదేవిధంగా ఊరేగింపులో భక్తజనం శ్రీస్వామి వారికి హారతులు పట్టి, పుష్పఫలాలు నివేదించి కొబ్బరికాయలు కొట్టి నీరాజనం పలికారు. రామయ్య తిరిగే రోడ్లన్ని కలాపు చల్లి రంగురంగుల ముగ్గులను వేశారు. భక్తులు బాణాసంచాలు కాల్చి ఘనస్వాగతం పలికారు. స్వామి వారి ముందు మహిళా బృందం చేసిన కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఊరేగింపు అనంతరం శ్రీస్వామి వారిని మిథిలాస్టేడియంలో భక్తుల దర్శనార్థం ఆశీనులను చేశారు. అర్చకస్వాములు స్వామి వారికి నైవేద్యం సమర్పించిన అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భక్తులకు వరాహావతారం విశిష్టతను వివరించారు. ప్రజా సృష్టి చేద్దామనుకున్న స్వాయం భువుని, బ్రహ్మాదుల మొర విన్న నారాయణుడు నీటిలో మునిగి ఉన్న భూమిని పైకి తీయడానికి వరాహావతారాన్ని ధరించాడు. భూమిని తన కోరలతో పైకెత్తాడు. ఈ కార్యంలో ఆటంకం కలిగించిన కంటకుడైన హిరణ్యాక్షుడు అనే రాక్షసుడిని సంహరించి భూమిని రక్షించాడు. రాహుగ్రహ బాధలున్న వారు ఈ అవతారాన్ని చూడడం వలన ఆ బాధల నుంచి విముక్తులవుతారని వెల్లడించారు. అనంతరం సాయంత్రం వేళ స్వామి వారికి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించి దేవస్థాన ప్రాంగణానికి తీసుకుని వెళ్ళారు.

**– నేడు నరసింహావతారంలో స్వామి వారి దర్శనం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారు బుధవారం శ్రీమహావిష్ణువు అవతారాలలో నాలుగవ అవతారమైన నరసింహావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. తన ప్రియభక్తుడైన ప్రహ్లాదుని అనేక బాధలకు గురిచేస్తున్న హిరణ్యకశివుడు అనే రాక్షసుని సంహరించడానికై నారాయణుడు నరసింహావతారాన్ని ధరించాడు. ఈ అవతారం నడివి స్వల్పకాలికమైన భగవానుని సర్వవ్యాపకతను తెలియజేస్తుంది. భూతగ్రహ బాధలు, కుజగ్రహ బాధలు ఉన్నవారు ఈ అవతారాన్ని పూజించడం వలన వాటి నుంచి విముక్తి పొందుతారని వేదపండితుల ఉవాఛ.

# గ్రామ అభివృద్దే ప్రధాన ఎజెండా






**నేరడ ప్రజలకు రుణపడి ఉంటా**

**సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన దూసరి నేతాజి**

**చింతకాని, ప్రభాతవార్త**

గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన ఎజెండా అని నేరడ సర్పంచ్ దూసరి నేతాజీ అన్నారు. సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ దూసరి నేతజీతో పాటు పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా దూసరి నేతాజి మాట్లాడుతూ....తనపై నమ్మకం ఉంచి, ఓటు వేసి గెలిపించిన నేరడ గ్రామ పంచాయతీ ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని పాలకవర్గ సభ్యులతో కలిసి నెరవేరుస్తామని అన్నారు.నేరడ గ్రామ పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని, మౌళిక సదుపాయాల కల్పన, తాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామ సమస్యల పరిష్కారం కోసం ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఖాతాదారుల సేవలు గాయత్రి బ్యాంకు లక్ష్యం

**ఖాతాదారుల సేవలో గాయత్రి బ్యాంకు ముందంజ : జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;**

ఖాతాదారుల సేవలు గాయత్రి బ్యాంకు లక్ష్యంగా పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కొడిమ్యాల యందు ది గాయత్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు యొక్క 68 వ శాఖను జగిత్యాల జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ బి.సత్యప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభించారు. సోమవారం జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా సహకార అధికారి శ్రీ సి. హెచ్ మనోజ్ కుమర్ గారు, జగిత్యాల ఆర్.డి.ఓ. పి. మధుసూదన్, కొడిమ్యాల యం.పి.డి.ఓ. ఇ. స్వరూప, యం.ఆర్.ఓ. యం. కిరణ్ కుమార్, గ్రామ సర్పంచ్ శ్రీ గడ్డం జీవన్రెడ్డి గారు, వార్డు మెంబర్ శ్రీమతి చిట్యాల సుమలత నరేంధర్ గారు మరియు పాలక వర్గ సభ్యులు, పుర: ప్రముఖులు, సహకార అధికారులు మరియు బ్యాంకు ముఖ్యకార్యనిర్వహణాధికారి వనమాల శ్రీనివాస్ గార్లు పాల్గొని బ్యాంకు యొక్క వివిధ విభాగాలను ప్రారంభించారు.జగిత్యాల కేంద్రంగా పనిచేస్తున్న గాయత్రి బ్యాంకు మల్టిస్టేట్ బ్యాంకుగా రెండు తెలుగు రాష్ట్రాలలో 67 బ్రాంచీలతో 8,76,581 మంది వినియోగదారులకు బ్యాంకింగ్ సేవలందిస్తూ, మన చొప్పదండి నియోజకవర్గంలోని కొడిమ్యాల యందు 68వ బ్రాంచిని ప్రారంబించుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.అనంతరం బ్యాంకు అధ్యక్షులు శ్రీ గుండేటి గంగాధర్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజల బ్యాంకుగా గుర్తింపు పొంది సహకార రంగంలో స్ఫూర్తిదాయకమైన బ్యాంకుగా పనిచేస్తుందని రూ॥ 3855.02 కోట్ల వ్యాపారాన్ని సాధించి తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానానికి చేరుకోవడం పట్ల బ్యాంకు యాజమాన్యాన్ని అభినందించారు. కొడిమ్యాల మండల ప్రజల ఆర్థిక ఉన్నతికి బ్యాంకు సహకరించాలని వినియోగదారులు బ్యాంకును తప్పక ఆదరించాలని కోరారు.తదుపరి జిల్లా సహకార అధికారిసి. హెచ్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా బ్యాంకును ఆదరిస్తూ బ్యాంకు యొక్క ఉన్నతిలో భాగమైన 8 లక్షల 76 వేల మంది వినియోగదారులకు కృతజ్ఞతలు తెలియజేసారు. రూ॥ 2208.23 కోట్ల డిపాజిట్లతో, రూ॥ 1646.79 కోట్ల రుణ విలువ రలిగి 0!! ఎన్.పి.ఎ కలిగి ఉన్నామని ఈ ఆర్థిక సరౌలో మరో 14 బ్రాంచీలను తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో విస్తరించనున్నామని దాంతో మొత్తం 81 బ్రాంచీలకు చేరుకోనున్నారని తెలియజేశారు.తదుపరి జగిత్యాల ఆర్.డి.ఓ.పి. మధుసూదన్ గారు మాట్లాడుతూ సహకార రంగానికి గాయత్రి బ్యాంకు ఆదర్శప్రాయమని బ్యాంకు పనితిరుతో సేవా దృక్పదంతో వినియోగదారుల మన్ననలు పొందుతూ వారి ఆర్థిక వృద్ధికి చేయుతనిస్తుందని అన్నారు.అనంతరం కొడిమ్యాల యం.ఆర్.ఓ. యం. కిరణ్ కుమార్ గారు మాట్లాడుతూ గాయత్రి బ్యాంకు మన ప్రాంతంలో ప్రారంబించడం ఇట్టి ప్రాంతానికి గర్వకారణమని కొడిమ్యాల బ్రాంచీని ప్రజలు ఉపయోగించుకొని ఆర్థిక క్రమశిక్షణను అలవాటు చేసుకోవాలని అన్నారు.అనంతరం కొడిమ్యాల గ్రామ సర్పంచ్ శ్రీ గడ్డం జీవన్ రెడ్డి గారు మాట్లాడుతూ కేవలం 600/రూపాయలకే సేవింగ్ ఖాతాను ప్రారంభిస్తారని అన్నారు.

## సమస్యలతో స్వాగతం...

**(మొదటి పేజీ తరువాయి..)**

నిర్వహిస్తారంటూ ఆయాపరిచేతులు ప్రజలు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు.

**పగ్గాలు చేపట్టిన పాలకవర్గాలు**

ఈనెల 11, 14, 17 తేదీల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మొత్తం 471 పంచాయతీల సర్పంచ్లు సోమవారం తమ పదవి బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వ అధికారులు దగ్గరుండి ఆయా పంచాయతీల సర్పంచ్లు ఉపసర్పంచ్లు వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. పంచాయతీల అభివృద్ధికి తమ తోడ్పాటు ఎల్లప్పుడూ ఉంటుందని ప్రజలు తమపై నమ్మకం ఉంచి ఓట్ల ద్వారా గెలిపించాలని ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా కచ్చితంగా పంచాయతీని అన్ని సంఘాలు అభివృద్ధి చేస్తామంటూ ప్రతి ఒక్కరూ ప్రమాణం చేశారు. పంచాయతీలో నెలకొన్న సమస్యలు అన్నిటిని తెలుసుకొని వాటి పరిష్కార దిశగా కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని కొత్త సర్పంచ్లు వెల్లడిస్తున్నారు.

**అట్టహాసంగా ప్రమాణస్వీకారం**

సర్పంచ్ల పదవీకాలం ముగిసి రెండేళ్ల తర్వాత మరల కొత్త సర్పంచ్లు కొత్త పాలకవర్గం పదవిలోకి రావడంతో పంచాయతీలు కొత్త కళను సంతరించుకున్నాయి. తమ బంధుమిత్రులు పాలకవర్గం పంచాయతీ ప్రజల సమక్షంలో నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులందరూ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పంచాయతీలకు రంగులు వేయించడం తోరణాలు కట్టడం తో పండుగ సంతరించుకుంది ఏది ఏమైనా నూతన పాలకవర్గానికి చాలానే సవాళ్లు ఎదుర్కొనే ఎదుర్కోవాల్సి ఉంటుందని ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తారా నెరవేరుస్తారని ప్రజలు ఆశిస్తున్నారు.

## మావోయిస్టుల డంప్ స్వాధీనం

**(మొదటి పేజీ తరువాయి..)**

మావోలు దాచిన డంప్ లో భారీగా ఆయుధాలు లభ్యం అయ్యాయి.భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్న వాటిలో సింగిల్ షాట్ రైఫిల్స్ ఎనిమిది 12 బోర్ కార్ట్రిడ్జ్ లు 15 డిటోనేటర్లు 5 వైర్లు పేలుడు పదార్థాలకు ఉపమోగించే అమ్మోనియా కట్టర్ యంత్రం ఆయుధాల తయారీకి ఉపమోగించే సామాగ్రిని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నారు.

## యావర్ రోడ్డు విస్తరణ జరిగితేనే మళ్ళీ రాజకీయాల్లో కొనసాగుతా

**జగిత్యాల బ్యూరో-ప్రభాతవార్త:**

యావ ర్ రోడ్డు విస్తరణ చేపట్టిన తర్వాతనే రాజకీయాల్లో కొనసాగుతానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు..తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి నీ వారి కార్యాలయం లో కలిసి జగిత్యాల నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి నీ వారి కార్యాలయం లో కలిసిజగిత్యాల ప్రజల చిరకాల కోరిక యావర్ రోడ్డు విస్తరణ గురించి చర్చించడం జరిగింది.2001 ముందు 80 ఫీట్ ల రహదారి గా యావర్ రోడ్డు ఉంది.యావర్ రోడ్డు మొదటి నుండి వ్యాపార సముదాయాలు కలిగి అతి తక్కువ నివాస ప్రాంతం కలిగి ఉన్నది.చాలా ప్రాంతం రెసిడెన్షియల్ పబ్లిక్ సెమీ పబ్లిక్ జోన్ గా ఉన్నది .అలాంటి దాన్ని 2021 లో 100 ఫీట్ల రోడ్డు తో కమర్షియల్ జోన్ గా మార్చడం జరిగింది రెసిడెన్షియల్ జోన్ గా మార్చడం వల్ల నేటి నిర్మాణాలు 100 ఫీట్ల వెడల్పు తో జరుగుతున్నాయి.గతంలో 30,50,80 ఫీట్ల పై అనుమతి పొంది నిర్మించిన వాటిని తొలగించాలంటే వారికి నష్ట పరిహారం చెల్లించాల్సి ఉంటుంది అని దీని కోసం రోడ్డు విస్తరణ కు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ని కోరగా వెంటనే స్పందించి ప్రిన్సిపాల్ సెక్రటరీ శ్రీదేవి గారికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.జగిత్యాల పట్టణానికి రాష్ట్రంలోనే అత్యధిక నిధులు 62.50 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు, యావర్ రోడ్డు విస్తరణ కు హామీ ఇచ్చినందుకు గాను గౌరవ ముఖ్యమంత్రి ని శాలువా తో సత్కరించి ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఇట్టి స్థలం విషయం లో గతంలో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసి కోరడం జరిగింది అన్నారు.ముఖ్యమంత్రి 204 కోట్లు మంజూరు కాగా 135 కోట్ల తో హాస్పిటల్ బిల్డింగ్ కు టెండర్ ప్రక్రియ పూర్తిఅయిందని,భూమిపూజ కార్యక్రమానికి రావాలని కోరడం జరిగింది అని,జనవరి లో భూమిపూజ కార్యక్రమం ఉంటుందని, జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కీ కూడా తెలియజేయడం జరిగింది అని అన్నారు.యావర్ రోడ్డు విస్తరణ జరిగితేనే మళ్ళీ రాజకీయాల్లో కొనసాగుతా అని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ స్పష్టం చేశారు.జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు

# కొలువుదీరిన కొత్త పంచాయతీ పాలక వర్గాలు

**కామేపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త:** కామేపల్లి మండలంలో కొత్త పంచాయతీ పాలకవర్గాలు సోమవారం కొలువు దీరాయి. మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీలలో నూతన పాలకవర్గాలు కొలువు దీరాయి. పండుగ వాతావరణంలో నూతన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగింది. పంచాయతీ కార్యాలయాలు కొత్త పాలకవర్గ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులతో కిటకిటలాడాయి. ఎంపీడీవో జి.రవీందర్, మండల వ్యవసాయ శాఖ అధికారి బి. తారా దేవి తదితర అధికారులు గెలిచిన ప్రజాప్రతినిధులతో ప్రమాణ స్వీకారం చేయించారు అన్ని పంచాయతీలలో నూతన పాలకవర్గాలు పరిపాలన పగ్గాలను చేపట్టాయి. కొత్తలింగాల సర్పంచ్ ఇట్ట శ్రీనివాసరావు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో ఎంపీడీవో రవీందర్ ప్రమాణ స్వీకారం చేయించారు. పంచాయతీ సమగ్రాభివృద్ధికి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని సర్పంచ్ ఇట్ట శ్రీనివాస్ రావు స్పష్టం చేశారు. అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా, నిరంతరం కృషి పంచాయితీని జిల్లాలోని ఆదర్శంగా నిలపడం జరుగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి చరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, మాజీ



ఎంపీటీసీ రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, ఎడ్లపల్లి శేషగిరి రావు, కమటం వెంకటేశ్వర్లు, తోటకూరి శ్రీనివాసరావు, తుమ్మలపల్లి రాంబాబు, బ్రహ్మం, రాయల విజయ్ కుమార్, కొనకంచి నాగేశ్వరరావు, రాయల చిన్న వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి పెద్ద వీరయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. కామేపల్లి, ఆర్యేపురం, ఊట్కూరు, జోగ్గూడెం, కెప్టెన్ బంజర, పండితాపురం, ముచ్చర్ల, తాళ్లగూడెం తదితర పంచాయతీల్లో ప్రమాణ స్వీకార మహోత్సవం కోలాహలంగా పండుగ వాతావరణంలో జరిగింది.

# అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలవాలి

**తల్లాడ, డిసెంబర్ 22 ప్రభాతవార్త:** పల్లె సీమలే దేశానికి పట్టుగొమ్మలు అని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందినట్లు అని పలికిన మహాత్మా గాంధీ చెప్పిన విధంగా గ్రామాలను అభివృద్ధి చేసుకొని, ఆదర్శ



గ్రామాలుగా తీర్చిదిద్దాలని పాలకవర్గ సభ్యులకు జిల్లా కాంగ్రెస్ నాయకులు పలువురు నూతనంగా నప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్‌లు, వార్డు మెంబర్లకు హితవు చెప్పారు. పిలుపునిచ్చారు. మండల వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గాలు సోమవారం కొలువు తీరాయి. ఈ నేపథ్యంలో తల్లాడ మేజర్ పంచాయతీ, అంబేద్కర్ నగర్‌పంచాయతీ, మల్లారం పంచాయతీ, కేశ్వాపురం పంచాయతీ సర్పంచ్‌లు ప్రమాణ స్వీకారం కన్నులపండువగా జరిగింది. నూతన పాలకవర్గ సభ్యులకు, సర్పంచులకు అభినందనలు తెలిపారు. ప్రజలను మెప్పించే విధంగా పాలన సాగాలని, నిస్వార్థమైన సేవ పక్షపాతం లేకుండా పాలన అందించాలని, గ్రామంలోని సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా గా



భావించాలని సూచించారు. గెలుపు ఓటములు శాశ్వతం కాదని, ఎన్నికలకు ముందు



రాజకీయాలు వర్గాలు మాత్రమే ఉండాలని, తదనంతరం గ్రామాన్ని పూర్తిస్థాయిలో అందరూ



సహకరిస్తేనే గ్రామ అభివృద్ధి జరుగుతుందని, దీని ద్వారా ఆదర్శ గ్రామంగా తయారు చేసుకోవచ్చని పిలుపునిచ్చారు. ఓడిపోయిన వారు కూడా ప్రజలలో ఉంటే ఎప్పటికైనా గెలుపు సాధ్యమవుతుందని, నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని మనోధైర్యం కల్పించారు. గ్రామ



పంచాయతీ సర్పంచ్ ప్రభుత్వానికి గ్రామానికి మధ్య మధ్యవర్తిత్వం వహించి పథకాలు పూర్తి స్థాయిలో అమలయ్యేటట్లుగా చూడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అనధికారులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# 33 కేజీల గంజాయి పట్టివేత

**ముగ్గురు వ్యక్తుల అరెస్టు, కారు స్వాధీనం**

**మణుగూరు సిఐ పాటి నాగ బాబు**

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 22:** మణుగూరులో వాహన తనిఖీల్లో భాగంగా గంజాయిని అక్రమంగా తరలిస్తున్న నిందితులను పోలీసులు పట్టుకొని వారి వద్ద నుండి రూ. 16.10లక్షల విలువగల 33 కేజీల గంజాయిని, కారు స్వాధీనం చేసుకున్నట్లు మణుగూరు సిఐ పాటి నాగబాబు శుక్రవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మణుగూరు ఎస్సై ఎం శ్రావణ్ కుమార్ తన సిబ్బందితో కలిసి సోమవారం స్థానిక సమ్మక్క సారలమ్మ గుడి సమీపంలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సీలేరు సీలేరు నుంచి మణుగూరు వైపు వస్తున్న ఓ కారును ఆపి తనిఖీ చేయగా అందులో 24 ప్యాకెట్ల గంజాయి ఉన్నట్లు, ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని విచారించగా జనగామజిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం, తాటికొండ గ్రామానికి చెందిన మారుపాక యుగంధర్, చిల్పూర్ మండలం చిన్న పెండ్యాల గ్రామానికి చెందిన మచ్చ కాంత్ కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం విప్పల్ రెడ్డి పాలెం గ్రామంకు చెందిన దుద్దుకుంట్ల విజయభాస్కర్ రెడ్డి అనే ముగ్గురు



తమ స్నేహితుడు శ్రీనివాసరావు చెప్పడంతో సీలేరు వద్దగల చిత్రకొండకు వెళ్లి సుంద్రు సుందర్ రావు అనే వ్యక్తి దగ్గర నుండి 33 కేజీల గంజాయిని తక్కువ ధరలు తీసుకొని స్టేషన్ ఘనపూర్ లో ఎక్కువ రేటుకు అమ్మేందుకు తీసుకెళుతున్నట్లు చెప్పారు. దీంతో వారి వద్ద నుండి రూ. 16. 10లక్షల విలువగల గంజాయిని, వారు ప్రయాణిస్తున్న కారును స్వాధీనం చేసుకుని ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు

# దొంగతనం కేసులో ఆరు నెలలు జైలు శిక్ష

**ఖమ్మం లీగల్ డిసెంబర్ 22 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమ గోదావరి జిల్లాలచిత్రపూర్ గ్రామం చాట్రాయి మండలంనకు చెందిన త్రివేదుల సురేంద్రా సూర్యకి దొంగతనం కేసులో ఆరు నెలలు జైలు శిక్ష విధిస్తూ ఖమ్మం రెండవ అదనపు ప్రథమశ్రేణి కోర్టు న్యాయాధికారి ఏపూరి బిందుప్రియ సోమవారం తీర్పు చెప్పారు అదేవిధంగా ఇదే నిందితుని పై మరోమూడు కేసులలో గూడు ఆరు నెలలు జైలు శిక్ష విధిస్తు తీర్పు చెప్పారు కేసు వివరాలు ఖమ్మం అర్బన్ మండలం దంసలాపురం కాలనీకి చెందిన ఫిర్యాది వేరోజు వెంకటాచారి జనవరి 2025 నాడుఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్ళి11 జనవరి 2025ఇంటికి రాగా ఇంటి తాళాలు పగలగొట్టి ఇంటిలోని విలువైనబంగారు ఆభరణాలు లతో పాటు నగదు దొంగిలించినట్టుగా జనవరి 14 2025నాడు ఖానాపురంహవేలీ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు తర్వాత పోలీసులు కేసును విచారించి కోర్టులో చార్జిషీటు దాఖలు చేసినారు కేసును విచారించిన న్యాయాధికారి శిక్షనేరారుజువుకావడంతో పై విధంగా శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారుప్రాసిక్యూషన్ తరపున ఏపీపిఏ జి .రాహుల్ వాదించగా కోర్టు కానిస్టేబుల్ అల్వాల మదర్ సహకరించారు




# బైక్ పై విధులకు వస్తూ..అదుపుతప్పి తీవ్రంగా గాయపడ్డ అటెండర్

**కొణిజర్ల డిసెంబర్ 22 ప్రభాత వార్త :** తాను నడుపుతున్న స్కూటీ బైక్ అదుపుతప్పి కిందపడి తీవ్ర గాయాలు పాలైన ఘటన సోమవారం చోటు చేసుకుంది. కొణిజర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ (అటెండర్)గా విధులు నిర్వర్తిస్తున్న



ఎండి ఇషాక్ డ్యూటీ నిమిత్తం సోమవారం ఉదయం తన స్కూటీ నడుపుతూ ఖమ్మం వైపు నుండి కొణిజర్లకు వస్తున్న క్రమంలో తనికెళ్ల గ్రామం దాటి ఇండో ఖాతార్ సమీపంలోకి రాగానే తన బైక్ ఒక్కసారిగా అదుపు తప్పి రహదారి ప్రక్కన పడి తీవ్రంగా గాయపడ్డాడు. అటుగా వెళ్తున్న ప్రయాణికులు బాధితుడిని గుర్తించి ఎంపీడీఓ కార్యాలయానికి సమాచారం అందించి, చికిత్స నిమిత్తం 108 వాహనంలో ఖమ్మం ప్రభుత్వ వైద్యాశాలకు తరలించారు. .ప్రమాద ఘటన తెలుసుకున్న ఇంచార్జి ఎంపీడీఓ ఉపేంద్రయ్య చరవాణి ద్వారా కుటుంబ సభ్యులతో మాట్లాడి పరామర్శించినారు. తన తోటి సిబ్బందిలో ఒకరికి ప్రమాదం జరగడం పట్ల విచారం వ్యక్తం చేసి, భగవంతుణి ఆశీర్వాదంతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# న్యూ లిటిల్ ఫ్లవర్‌లో గణిత దినోత్సవం.

**ఏన్కూరు, డిసెంబర్ 22, ప్రభాత వార్త**

ఏనుకూరులోని న్యూలిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం..సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విజ్ఞాన ప్రదాత రామానుజన్ జయంతి..కరుణామయుడైన క్రీస్తు జన్మ దిన వేడుకలు ఒకే రోజు జరగడంతో పాఠశాల ప్రాంగణం అంతా కోలాహలంగా మారింది. గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన గణిత నమూనాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మరోవైపు సెమీ క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులు శాంతా క్లాజ్ వేషధారణలతో పలు వురిని అలరించారు. పాఠశాల ప్రాంగణంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాఠశాల చైర్మన్ పోతినేని భూమేశ్వరరావు మాట్లాడుతూ..విద్యార్థులు రామానుజన్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని పట్టుదలతో శాస్త్రీయ రంగంలో రాణించాలని పిలుపునిచ్చారు. ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలోకరస్పాండెంట్ వెంకట సాయి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# చెల్లని చెక్కు కేసులో సంవత్సరం జైలు శిక్ష

**ఖమ్మం లీగల్ డిసెంబర్ 22 ప్రభాతవార్త:**

బూర్గంపాడు గ్రామం మండలంబార్ల రత్నకుమారి కి చెల్లని చెక్కు కేసులో నిందితురాలికి సంవత్సరం జైలు శిక్షతో పాటు పిర్యాదికి ఐదు లక్షల రూపాయలు నష్టపరిహారం క్రింద చెల్లించాలని ఖమ్మం రెండవ అదనపు ప్రథమశ్రేణి కోర్టు న్యాయాది కారి ఏపూరి బిందు ప్రియ సోమవారం తీర్పు చెప్పారు. బూర్గంపాడుకు చెందిన ఫిర్యాది మంగిపుడి నాగమణి వద్ద నిందితురాలు తన కుటుంబ అవసరాల నిమిత్తం 10 మె 2020 నాడు ఐదు లక్షలు అప్పుగా తీసుకున్నది అదే రోజు ప్రామసరీ నోటు వ్రాయించి ఇచ్చినది ఫిర్యాది తన ఋణం తిరిగి చెల్లించమని ఒత్తిడి చేయగా 22 సెప్టెంబర్ 2021 నాడు చెక్కు నిందితురాలు ఫిర్యాదికి జారీ చేయగా అట్టి చెక్కును ఫిర్యాది తన బ్యాంక్ ఖాతాలో జమ చేయగా నిందితురాలి బ్యాంకు వారు ఎక్సీడ్ అరేంజ్మెంట్స్ అని మెమో ఇవ్వగా తరువాత ఫిర్యాది తన న్యాయవాది ద్వారా లీగల్ నోటీస్ జారీ చేసి కోర్టులో ప్రేవేటు కేసు దాఖలు చేయగా కేసులోని సాక్షలను విచారించిన న్యాయాదికారి నెరం బుజువు కావడంతో పై విదంగా శిక్ష విదిస్తు తీర్పు చేప్పారు. బూర్గంపాడు గ్రామం మండలంబార్ల రత్నకుమారి కి చెల్లని చెక్కు కేసులో నిందితురాలికి సంవత్సరం జైలు శిక్షతో పాటు పిర్యాదికి ఐదు లక్షల రూపాయలు నష్టపరిహారం క్రింద చెల్లించాలని ఖమ్మం రెండవ అదనపు ప్రథమశ్రేణి కోర్టు న్యాయాది కారి ఏపూరి బిందు ప్రియ సోమవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు బూర్గంపాడుకు చెందిన ఫిర్యాది మంగిపుడి నాగమణి వద్ద నిందితురాలు తన కుటుంబ అవసరాల నిమిత్తం 10 మె 2020 నాడు ఐదు లక్షలు అప్పుగా తీసుకున్నది అదే రోజు ప్రామసరీ నోటు వ్రాయించి ఇచ్చినది ఫిర్యాది తన ఋణం తిరిగి చెల్లించమని ఒత్తిడి చేయగా 22 సెప్టెంబర్ 2021 నాడు చెక్కు నిందితురాలు ఫిర్యాదికి జారీ చేయగా అట్టి చెక్కును ఫిర్యాది తన బ్యాంక్ ఖాతాలో జమ చేయగా నిందితురాలి బ్యాంకు వారు ఎక్సీడ్ అరేంజ్మెంట్స్ అని మెమో ఇవ్వగా తరువాత ఫిర్యాది తన న్యాయవాది ద్వారా లీగల్ నోటీస్ జారీ చేసి కోర్టులో ప్రేవేటు కేసు దాఖలు చేయగా కేసులోని సాక్షలను విచారించిన న్యాయాదికారి నెరం బుజువు కావడంతో పై విదంగా శిక్ష విదిస్తు తీర్పు చేప్పారు.

## నూతన పాలకవర్గాల కొలువుతీరిన వేళ

- 18 గ్రామపంచాయతీలలో పండగ కళ
- పార్టీల సందడి కుటుంబ సభ్యుల కోలాహలం
- నూతన పాలకవర్గాల ప్రమాణస్వీకారం

బూర్గంపహాడ్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:



ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపొందిన పాలకవర్గాలు మండల వ్యాప్తంగా 18 గ్రామ పంచాయతీలలో సోమవారం కొలువు తీరారు. అన్ని గ్రామపంచాయతీలలో పండగ వాతావరణం నెలకొంది. పాలకవర్గాల కుటుంబ సభ్యులతో గ్రామపంచాయతీలలో గెలుపొందిన అభ్యర్థులకు మద్దతు ఇచ్చిన పార్టీల నాయకులు కార్యకర్తలతో ఆయా గ్రామపంచాయతీలలో సందడి వాతావరణం నెలకొంది. ముందుగా సర్పంచ్ గా ఎన్నికైన నూతన సర్పంచులు గ్రామ అధికారుల చే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఉప సర్పంచులుగా ఎన్నికైన వారిని ప్రమాణ స్వీకారం చేయించారు. చివరిగా వార్డు సభ్యులుగా ఎన్నికైన ప్రతి ఒక్కరిని



ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యులు తమ గ్రామ అభివృద్ధికి పార్టీలకతీతంగా ప్రజల సమస్యలను పట్ల తక్షణమే స్పందిస్తూ మంచి ప్రజాప్రతినిధిగా నిలుస్తామని తెలియజేశారు. గ్రామపంచాయతీలలో మద్దతిచ్చిన పార్టీల నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించి పూల బొకేలు అందించు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థాయి అధికారులు ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## భక్తులను అలరించిన హనుమాన్ చాలీసా పారాయణం...

**దుమ్ముగూడెం. ప్రభాతవార్త :** ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని



పురస్కరించుకొని భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవాలయం వద్ద మిథులా స్టేడియం లో స్వరరాగసుధ భజన బృందం భద్రాచలం కళాకారులు నిర్వహించిన హనుమాన్ చాలీసా పారాయణం గోవింద



నామాలు కార్యక్రమం పలువురిని అలరించాయి తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ దుమ్ముగూడెం మండల ధర్మాచార్య లక్ష్మీ ౖ నగరం గ్రామానికి చెందిన ప్రముఖ కళాకారుడు పిలక నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం సోమవారం జరిగింది ఈ సాంస్కృతిక కార్యక్రమం పలువురుని మంత్రముగ్ధులను చేసింది ఈ కార్యక్రమంలో స్వరరాగసుధ భజన మండలి అధ్యక్ష కార్యదర్శులు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో న్యూ విజన్‌కు ప్రథమ బహుమతి

ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 22 ప్రభాతవార్త:



53వ రాష్ట్రస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన-2025, జిల్లా విద్యా, వైజ్ఞానిక ఆధ్వర్యంలో ఈ నెల 20, 21 తేదీలలో నిర్వహించిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో న్యూ విజన్ పాఠశాల మాథ్స్ విభాగం నుంచి ప్రదర్శించిన మ్యాథమెటికల్ మోడలింగ్ ప్రాజెక్ట్‌కు ప్రథమ బహుమతి లభించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.డి. అబాద్ అలీ తెలిపారు. ఈ ప్రదర్శనలో మ్యాథమెటిక్స్ సీనియర్ విభాగంలో విద్యార్థినులు బి.




మనస్విని, ఎం.డి. నిదా ఫిర్దోస్ పాల్గొనగా, గణిత ఉపాధ్యాయురాలు సెనగంపూడి మాధురి గైడ్ టీచర్‌గా వ్యవహరించారు. ఈ ప్రాజెక్ట్ జనవరి 7,8,9 తేదీలలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు అర్హత సాధించిందని తెలిపారు. సెమినార్ విభాగంలో ఎం.డి. నిదా ఫిర్దోస్ ప్రథమ బహుమతిని సాధించినట్లు తెలిపారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక వాసవి గార్డెన్స్‌లో ఈ ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి రామాయణం క్విజ్ పోటీలలో న్యూ విజన్ పాఠశాల విద్యార్థులు కే. కేతన (సీనియర్ విభాగం), సిహెచ్. తన్మయి (జూనియర్ విభాగం) ద్వితీయ బహుమతులను గెలుచుకున్నారని తెలిపారు. విజయం సాధించిన విద్యార్థులను న్యూ విజన్ విద్యాసంస్థల అకాడమిక్ డైరెక్టర్ సిహెచ్. కార్తీక్, ప్రిన్సిపాల్ ఎం.డి. అబాద్ అలీ ఉపాధ్యాయ బృందం అభినందించారు.


## అందరి ఆత్మ మిత్రుడు వడ్డే బోయిన నరసింహారావుశెట్టి

ఖమ్మం అర్బన్, డిసెంబర్ 22(ప్రభాతవార్త):

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ అందరి ఆత్మ మిత్రులని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు శెట్టి రంగారావు అన్నారు. సోమవారం తన పుట్టినరోజు సందర్భంగా తన నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్పొరేటర్ వడ్డేబోయిన నరసింహారావు ఎక్కడ



వుంటే గెలుపు అక్కడే అని అన్నారు. వడ్డేబోయిన నరసింహారావు తను నమ్ముకున్న కాంగ్రెస్ జెండాను ఏనాడు వీడలేదు అని కొనియాడారు. అతనుఅందరి ఆప్త మిత్రులు మనందరి వాడు అన్నారు.




## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్‌గా పడిసిరి శ్రీనివాస్


భద్రాచలం ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చట్టపరమైన, మానవ హక్కులు అండ్ ఆర్టీఐ విభాగం కమిటీ కన్వీనర్‌గా భద్రాచలంకు చెందిన న్యాయవాది పడిసిరి శ్రీనివాస్ సోమవారం నియమితులయ్యారని చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ హైదరాబాద్ గాంధీభవన్ నుండి లేఖను విడుదల చేశారు.

## గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలి

- న్యూ సెంచరీ కరస్పాండెంట్ ఆశిక్ లైక్

బూర్గంపహాడ్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:



గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని న్యూ సెంచరీ పాఠశాల కరస్పాండెంట్ ఆసిఫ్ లైక్ అన్నారు. బూర్గంపహాడ్ గ్రామపంచాయతీ నూతన పాలకవర్గాన్ని సోమవారం స్థానిక న్యూసెంచరీ పాఠశాల కరస్పాండెంట్ ఆశిక్ లైక్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంద నాగరాజును ఉప సర్పంచ్ గుండె వెంకన్నను 14 మంది వార్డు సభ్యులను శాలువాతో సత్కరించి పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కనీస మౌలిక వసతులైన మంచినీటి సౌకర్యం, పారిశుద్ధం, వీధిలైట్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ మంచి పాలకవర్గం గా పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షి ంచారు.

## సారపాక పంచాయతీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

సారపాక ,ప్రభాతవార్త:



సారపాక మేజర్ గ్రామపంచాయతీ స్థానిక ఎన్నికల్లో గెలిచిన నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం సారపాక పంచాయతీ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ముందుగా ఎంపీడీవో జమలారెడ్డి ఒకటవ వార్డు నుండి 18 వ వార్డు లో గెలిచిన వార్డు సభ్యుల ను ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ఐటిడిఏ పిఓ బి. రాహుల్, ఉప సర్పంచ్, కన్నధారి రమేష్, సర్పంచ్ గూగులోత్ కిషోర్ శివరాం నాయక్ లచే ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమానికి అన్ని పార్టీల నాయకులు సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల మద్దతు దారులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. మొదటి పాలకవర్గ సమావేశం సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్, పంచాయతీ కార్యదర్శి మహేష్, ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదటి పాలకవర్గ సమావేశంలో సారపాక లో ఉన్న పలు సమస్యలపై ముందుగా మొదటి సమావేశంలో చర్చించారు.



# సర్వజ్ఞలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం వేడుకలు



ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 22 ప్రభాతవార్త:

సర్వజ్ఞ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. పాఠశాల గణిత విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. అనంతరం రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. గణితం పట్ల ఆసక్తి పెంచుకోవాలని, ప్రపంచ గణిత శాస్త్ర రంగంలో రామానుజన్ వేసిన ముద్ర చెరిపివేయలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ నీలిమ , ప్రిన్సిపాల్స్ , ఉపాధ్యాయులు , సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రూప్ ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- జవాబుదారితనంతో పనిచేస్తూ ప్రభుత్వ వ్యవస్థపై నమ్మకం పెంచాలి
- బిసి సద్దీ సర్కిల్ లో కోచింగ్ తీసుకొని గ్రూప్ 3,4 లలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను అభినందించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, డిసెంబర్ 22, ప్రభాతవార్త:

ప్రభుత్వ వ్యవస్థ పై నమ్మకాన్ని పెంచుతూ కొత్తగా నియమితులైన ఉద్యోగులు జవాబుదారితనంతో పనిచేస్తూ ప్రజలకు విశిష్ట సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ప్రభుత్వ బీసీ సద్దీ సర్కిల్ నందు గ్రూప్ ఉద్యోగాలకు శిక్షణను తీసుకొని పోటీ పరీక్షలలో ప్రతిభ కనబర్చి మెరుగైన ర్యాంకులతో గ్రూప్ 3, గ్రూప్ 4 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు సోమవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు కలెక్టర్ కు పూలమొక్కలను అందించి మర్యాదపూర్వకంగా కలిసారు. కొత్తగా ప్రభుత్వ ఉద్యోగులుగా నియమకం అయిన వారిని కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగ వ్యవస్థను బలోపేతం చేసేందుకు పోస్టింగ్ ఎక్కడ వచ్చిన మంచి పని చేస్తే గుర్తింపు వస్తుందని, ఉత్తమంగా పనిచేస్తున్న వారికి ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. ఉత్తమ సేవలతో పనిచేసే శాఖకు, జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ కార్యక్రమాల అమలు చేసేందుకు బాధ్యతతో పనిచేయాలని, మీపై అధికారులతో కలిసి వృత్తి పట్ల, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని, ఉత్తమ సేవలతో అందరి అభిమానం పొందుతూ మంచి పేరు తెచ్చుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ బీసీ స్టడీ సర్కిల్ లో ఉత్తమైన శిక్షణ తీసుకొని దానికి పట్టుదల జోడించి చదువుకొని పోటీ పరీక్షలలో విజయం సాధించడం గర్వకారణం అని అన్నారు. ఉద్యోగం సాధించమని ఇక్కడితో ఆపకుండా ఉన్నత స్థానాలకు చేరుకుని ఇతరులకు ఆదర్శంగా నిలిచేలా ప్రతి ఒక్కరూ ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షి ంచారు.విజయం కోసం మాత్రమే పని చేస్తే మంచి ఫలితాలు రావాలని, మనం చేసే ప్రతి పని అద్భుతంగా చేసినప్పుడు ఆటోమేటిక్ గా విజయవంతం అవుతామని అన్నారు. మనం చేసే ప్రతి పనిలో 100 శాతం మనం దృష్టి పెట్టాలని అన్నారు. మనకు సమాజం నుంచి నేర్చుకున్న పాఠాలు సరి చేసుకుంటూ పని చేస్తే విజయం సాధిస్తామని అన్నారు . ప్రతి ఒక్కరూ ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని పెట్టుకొని, దానిని సాధించే దిశగా కృషి చేయడం వలనే మెరుగైన ఫలితాలు సాధిస్తామన్నారు. అనంతరం నూతనంగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన సందర్భంగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వారిని కలువా కప్పి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ ఐక్యతకు కలెక్టర్ ప్రశంసం ఏకగ్రీవ ఎన్నిక

- ఉద్యోగుల మధ్య సమన్వయానికి నిదర్శనమని హర్షం



ఖమ్మం డిసెంబర్ 22, ప్రభాతవార్త:

జిల్లాలో రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఎన్నికల్లో చోటుచేసుకున్న ఏకగ్రీవ ఫలితాలు ఉద్యోగుల మధ్య ఉన్న బలమైన ఐక్యతకు, పరస్పర సమన్వయానికి నిదర్శనమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రశంసించారు. ఇటీవల నిర్వహించిన ఎన్నికల్లో జిల్లా యూనిట్‌తో పాటు ఖమ్మం, కల్లూరు సబ్ డివిజన్లు, కలెక్టరేట్ యూనిట్లు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో నూతన పాలకవర్గ సభ్యులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల పోటీ లేకుండా ఉద్యోగులందరూ ఏకాభిప్రాయంతో కార్యవర్గాన్ని ఎన్నుకోవడం రెవెన్యూ ఉద్యోగుల్లో ఉన్న అత్యున్నత స్థాయి ఐక్యతను స్పష్టంగా చాటుతోందన్నారు. ఇదే సమన్వయాన్ని విధుల్లోనూ కొనసాగిస్తూ జిల్లాలో రెవెన్యూ సేవల నాణ్యతను మరింత మెరుగుపర్చాలని సూచించారు. రెవెన్యూ అనేది కేవలం ఒక శాఖ మాత్రమే కాదు. ప్రభుత్వ పరిపాలన మొత్తం సజావుగా కొనసాగించబడేది రెవెన్యూ వ్యవస్థ ద్వారానే అన్నారు. ఇది ఎంతో ఒత్తిడితో కూడుకున్న వ్యవస్థ అని అలాంటి విభాగంలో పనిచేసే ఉద్యోగుల సంక్షేమమే తమ మొదటి ప్రాధాన్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఉద్యోగులు తమ సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రెవెన్యూ ఉద్యోగులకు శిక్షణ అంశంపై సంఘం బాధ్యులు చేసిన విజ్ఞప్తికి కలెక్టర్ వెంటనే సానుకూలంగా స్పందించారు. కొత్తగా ఉద్యోగంలో చేరిన సిబ్బందికి రెవెన్యూ అంశాలపై సంపూర్ణ అవగాహన, ప్రాయోగిక శిక్షణ అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీనివల్ల ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలు అందించవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు, రెవెన్యూ ఉద్యోగులు, ఇటీవల జిల్లా కలెక్టర్‌కు వచ్చిన "బిట్స్ పిలానీ" ప్రతిష్ఠాత్మక అవార్డుకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) పద్మశ్రీలను కలిశారు. ఐక్యతతో నూతన బాధ్యతలు చేపట్టిన కార్యవర్గ సభ్యులందరికీ వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కారుమంచి శ్రీనివాసరావు, రాష్ట్ర కోశాధికారి బి.వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు తుంబూరు సునీల్ రెడ్డి, కార్యదర్శి కె.వి.వి. ప్రసాద్, ట్రెజరర్ క్రాంతి కుమార్, గౌరవ అధ్యక్షులు రవీందర్, ముజాహిద్, సాయి నరేష్, ఖమ్మం డివిజన్ అధ్యక్షులు సీహెచ్. సురేష్, కార్యదర్శి ఎం. శ్రీనివాస్, కల్లూరు డివిజన్ అధ్యక్షులు టి. కరుణాకర్ రెడ్డి, కార్యదర్శి డి. కరుణశ్రీ, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షులు పి. రాజేష్, కార్యదర్శి బి. రవి, ఇతర సంఘ సభ్యులు, పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే పాయం

పినపాక,ప్రభాత వార్త,డిసెంబర్ 22: నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సోమవారం మండలంలో పర్యటించారు. పాండురంగాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కొమరం వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా,మృతుని కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరామర్శించారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎప్పుడూ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.బాధిత కుటుంబ కాంగ్రెస్ నాయకులు కంది సుబ్బారెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, పాండురంగాపురం సర్పంచ్ భవతి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం స్థానిక రైతుల సమస్య విన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లువిద్యుత్ కు అంతరాయం లేకుండా సరఫరా అందించాలనిఏఈ వేణుగోపాల్ తో చరవాణి తో మాట్లాడారు. రైతులకు ఇబ్బందులు లేకుండా విద్యుత్ అందించాలని సూచించారు.

# విజయవంతంగా మాక్ డ్రిల్ నిర్వహణ

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- బొక్కలగడ్డ ప్రాంతంలో నిర్వహించిన మాక్ డ్రిల్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం డిసెంబర్ 22, ప్రభాతవార్త:





విపత్తుల నిర్వహణపై అవగాహన కల్పించేందుకు చేపట్టిన మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో విజయవంతంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఖమ్మం బొక్కలగడ్డ వద్ద జాతీయ విపత్తుల నిర్వహణ అధారిటీ ఆదేశాల మేరకు నిర్వహించిన వరద ప్రమాదాల మాక్ డ్రిల్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ఖమ్మంలోని మున్నేరు నదికి భారీ వరదలు గత 2 సంవత్సరాలుగా వస్తున్న నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఎన్.డి.ఎం.ఏ. ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విపత్తుల నిర్వహణపై మాక్ డ్రిల్ నిర్వహించినట్లు తెలిపారు. విపత్తు సంభవించినప్పుడు వివిధ శాఖల మధ్య సమన్వయంతో ఎటువంటి చర్యలు తీసుకోవాలి, ప్రజలను ఎలా సురక్షి త ప్రాంతాలకు తరలించాలి, ఎటువంటి సామాగ్రి సమకూర్చుకోవాలి వంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని మాక్ డ్రిల్ చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. పశు సంవర్ధక, విద్యుత్, మున్సిపల్, పోలీసు, రెవెన్యూ శాఖ, అగ్నిమాపక, మత్స్య మొదలగు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో విపత్తు వస్తే ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనే అంశం పట్ల మాక్ డ్రిల్ నిర్వహించినట్లు, దీని ద్వారా ఏవైనా గ్యాప్స్ ఉంటే తెలుసుకొని వాటిని సరి చేసుకోవడం జరుగుతుందని, మాక్ డ్రిల్ విజయవంతంగా నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. మున్నేరు నదికి గత రెండు సంవత్సరాలు గా భారీ వరదలు వచ్చినప్పుడు ముందు జాగ్రత్త చర్యల క్రింద ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించడం వల్ల ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా చర్యలు చేపట్టామని, జూన్ 2026 లోపు మున్నేరు నదికి రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి చేయడం లక్ష్యంగా పనులు కొనసాగుతున్నాయని అన్నారు. ఖమ్మం జనరల్ ఆస్పత్రి వద్ద వరదలలో ఎవరైనా చిక్కుకుంటే వారిని సంరక్షి ంచి వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రికి ఎలా తరలించాలి అనే దాని పట్ల కూడా మాక్ డ్రిల్ చేపట్టామని అన్నారు. అంతకుముందు వరదల కారణంగా బొక్కలగడ్డ ప్రాంతం ముంపుకు గురవుతుందని సమాచారం అందుకున్న జిల్లా కంట్రోల్ రూమ్, సంబంధిత అధికారులను, రెస్క్యూ బృందాలను అలర్ట్ చేస్తూ స్థానికంగా ఉన్న ఆపద మిత్రల వాలంటీర్లను అప్రమత్తం చేసి స్థానికంగా ఉన్న ప్రజలను రామ్ లీలా ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలలో జరుగుతున్న మాక్ ఎక్సర్సైజ్ లను టిజిఐసిసిసి సంచాలకుల కార్యాలయం నుండి జాతీయ విపత్తుల నిర్వహణ అధారిటీ మేజర్ జనరల్ సుధీర్ బాల్, సంబంధిత అధికారులు పర్యవేక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అడిషనల్ డిసిపి ప్రసాద్ రావు, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసా చారి, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, జిల్లా అగ్నిమాపక అధికారి అజయ్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా ఇరిగేషన్ అధికారి వెంకట్రాం, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కొలువుదీరిన పంచాయతీ పాలకవర్గాలు..

### - నూతన సర్పంచులు, ఉపసర్పంచులు ప్రమాణ స్వీకారం..

### - ఆలయాల్లో పూజలు, పల్లెల్లో ప్రదర్శనలు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 22:**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. మండలంలో మొత్తం 23 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగగా అన్ని పంచాయతీల్లో పాలకవర్గాలు నేడు కొలువుదీరాయి. రెండేళ్ల కాలంగా గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగకపోవడంతో పాలకవర్గాలు లేక వెలవెలబోయాయి. పంచాయతీలకు ప్రత్యేక నిధులు లేక అభివృద్ధి కుంటుపడింది. పల్లె ప్రజల సమస్యలు ఎక్కడికక్కడ పేరుకుపోయాయి. ఈ నేపథ్యంలోనే కొత్తగా గ్రామపంచాయతీల్లో పాలకవర్గాలు పదవీ బాధ్యతలు తీసుకోవడంతో కార్యాలయాలు పండగ వాతావరణంతో కళకళలాడాయి. ఉదయం 10:30 గంటల సమయానికి అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్దకు పాలకవర్గాలతో పాటు గ్రామాల్లోని నాయకులు, ప్రజలు, అభిమానులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. ప్రమాణ స్వీకార మహోత్సవం సందర్భంగా పంచాయతీ కార్యాలయాలను సుందరంగా తీర్చిదిద్దారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులతో నిబంధనల ప్రకారం ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సర్పంచులు, ఉపసర్పంచులు పదవీ బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు ఆయా



గ్రామాల్లోని ఆలయాల్లో ముందుగా ప్రత్యేక పూజలు చేసుకుని, ప్రదర్శనలతో పంచాయతీ కార్యాలయాల వద్దకు చేరుకున్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఒకేరోజు పాలకమండలిల ప్రమాణ స్వీకార మహోత్సవం జరగడంతో మండలం అంతటా సందడి నెలకొంది.






## నూతన సర్పంచులను సన్మానించిన బీఆర్ఎస్ జిల్లా నేత యల్లంకి

**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 22:**

నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన మాచినేనిపేటతండా గ్రామపంచాయతీ సర్పంచ్ లకావత్ రెడ్డి, కొమ్ముగూడెం సర్పంచ్ భూక్యా జ్యోతి, బేతాళపాడు సర్పంచ్ గుగులోతు సునీత, వెంగన్నపాలెం సర్పంచ్ అంగోతు రామారావులను బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ, వైరా నియోజకవర్గ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చావలమడుగు రామ్మూర్తి, నాయకులు దుద్దుకూరి నాగేశ్వరరావు, మూడు చిట్టిబాబు, దుద్దుకూరి కృష్ణప్రసాద్, బానోతు చిన్న,



రెడ్డిబోయిన రాము, భూక్యా జవహర్ లాల్ పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## బాధ్యతలు చేపట్టిన కాంగ్రెస్ సర్పంచ్‌లు...

### - 17 మంది సర్పంచ్‌లకు ఘనంగా సన్మానం చేసిన తూము చౌదరి

**లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి ఆశీస్సులతో, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి వ్యూహ చతురతతో మండల పరిధిలో మొత్తం 31 సర్పంచ్ స్థానాల్లో 17 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో



గెలిచిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను కలిసి శుభాకాంక్షలు తెలిపి, శాలువాకప్పి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము చౌదరి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గెలిచిన వారందరూ రాజకీయాలకు అతీతంగా గ్రామ ప్రజల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు అందేలా చూడాలని, గ్రామ ప్రజల హక్కులను అండగా నిలవాలని, ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం పొంది రానున్న ఏ ఎన్నికలైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలిచే విధంగా పనిచేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జెవిఎస్ చౌదరి, పెదబాబు, పూణ్ని. శ్రీనివాస్, మైనార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ గౌస్ పాషా, గెలిచిన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించాలి...

### - డిఎమ్ అండ్ హెచ్ఓ తుకారాం రాథోడ్

**పాల్వంచ, డిసెంబర్ 22 ప్రభాతవార్త:**



జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారామ్ రాథోడ్ బూర్గంపహాడ్, గౌతమ్ పూర్ గ్రామాలలో జరుగుతున్న కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమం భాగంగా జరుగుతున్న సర్వేను పరిశీలించడం జరిగినది. బూర్గంపహాడ్ జూనియర్ కళాశాలలో జరిగిన జాతీయ విపత్తు నిర్వహణ మాక్ డ్రిల్ కార్యక్రమంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను పరిశీలించడం జరిగినది. ఈ వైద్య శిబిరాలలో మొరంపల్లి బంజర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. భద్రాచలం జిల్లా ఉప వైద్య, ఆరోగ్య కార్యాలయం



నందు వైకుంఠ ఏకాదశి పర్వదినం లో నిర్వహించనున్న వైద్య, ఆరోగ్య శిబిరాలపైన డిప్యూటీ డిఎమ్ అండ్ హెచ్ఓ డాక్టర్ శ్రీధర్ నిర్వహిస్తున్న సమావేశంను సమీక్ష చేయడం జరిగింది. ఈ సమీక్షలో ఔషధాలు అందుబాటులో ఉంచాలని, అంబులెన్స్ ల నందు ప్రత్యేక వైద్య బృందలను ఉంచాలని, వైద్య సిబ్బందికి అవసరాల నిమిత్తం రెండు గదులు అందుబాటులో ఉంచాలని ఆదేశాలు జరిచేశారు. ఈ కార్యక్రమం డాక్టర్ శ్రీధర్, డాక్టర్ సైదులు, ప్రోగ్రామ్ అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## అట్టహాసంగా గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

### - దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రమాణ స్వీకారానికి బయలుదేరిన సర్పంచులు

### - పండుగ వాతావరణం తలపించేలా కొనసాగిన ప్రమాణ స్వీకారం మహోత్సవం

**చండ్రుగొండ ప్రభాతవార్త :** నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయితీ



సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారానికి ముందుగా చండ్రుగొండ గ్రామపంచాయతీలో గెలుపొందిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు అయ్యన్నపాలెం అభయ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ర్యాలీగా బయలుదేరి ప్రధాన సెంటర్ లోఉన్న ఇందిరమ్మ, అంబేద్కర్, విగ్రహాలకు పూలమాలలు వేసి గ్రామపంచాయతీ కి చేరుకున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార సభలో మండల విద్యాశాఖ అధికారి మహంకాళి సత్యనారాయణ, గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. బాధ్యతలు చేపట్టిన పాలకవర్గ సభ్యులను కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. గ్రామపంచాయతీల వారిగా ప్రమాణస్వీకారం చేసిన సర్పంచ్ ఉప సర్పంచ్లు 1) చండ్రుగొండ సర్పంచ్ గా ఇస్లావత్ రుక్మిణి, ఉప సర్పంచ్ గా అంతటి రామకృష్ణ, 2) బెండలపాడు సర్పంచ్ గా బొర్రా లలిత ఉప సర్పంచ్ గా బానోత్ బాలు, 3) దామరచర్ల సర్పంచ్ గా పోతిని సావిత్రి ఉప సర్పంచ్ గా సంగొండి రాఘవులు, 4) గానుగపాడు సర్పంచ్ గా కుంజ వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ గా సునావత్ శంకర్, 5) గుర్రం గూడెం సర్పంచ్ గా పద్దం రమేష్, ఉప సర్పంచ్ గా శీలం రమేష్ రెడ్డి, 6) మద్దుకూరు కోడెం కృష్ణవేణి, ఉప సర్పంచ్ గా బడిగెల శ్రావణ్, 7) మంగయ్య బంజర సర్పంచ్ గా మాలోతు గోపాలకృష్ణ, ఉప సర్పంచ్ గా తీట్ల వసంత, 8) తిప్పనపల్లి సర్పంచ్ గా ధరావత్ రామారావు, ఉప సర్పంచ్ గా సయ్యద్ అజ్జర్, 9) పోకల గూడెం సర్పంచ్ గా గుగులోతు బాబు, ఉప సర్పంచ్ గా యాసం లక్ష్మి, 10) రావికంపాడు సర్పంచ్ గా భుక్య సరిత, ఉప సర్పంచ్ గా కుక్కల ముత్యాలు, 11) రేపల్లె వాడ ఇరువ స్రవంతి, ఉప సర్పంచ్ గా గాలి పద్మ, 12) తుంగారం సర్పంచ్ గా గూగుల్ ప్రవీణ్ ప్రకాష్, భుఖ్య నరేష్, 13) సీతాయి గూడెం సర్పంచ్ గా పిట్టల రామ లక్ష్మయ్య, ఉప సర్పంచ్ గా మాయర సర్వేశ్, 14) వెంకటయ్య తాండ సర్పంచ్ గా మాలోత్ పద్మ, ఉప సర్పంచ్ గా బొర్రా విజయలక్ష్మి, ప్రమాణస్వీకారం చేశారు. వీరితోపాటు వార్డు సభ్యులు కూడా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాలోత్ బోజ్యానాయక్, చండ్రుగొండ గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మలపల్లి సురేష్, మండల నాయకులు సారేపల్లి శేఖర్, నన్నక సంపత్, కేశబోయిన నరసింహారావు, కిరణ్ రెడ్డి, నిమ్మగడ్డ శ్రీను, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొనగండ్ల వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు, నల్లమోతు వెంకటనారాయణ, చీదెళ్ల పవన్ కుమార్, చోటు, ఎండి షబ్బీర్, సిహెచ్ మనోహర్, కడియాల పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



## సోషల్ వెల్ఫేర్ గురుకుల ఉపాధ్యాయులపై పని భారాన్ని తగ్గించండి: టీఎస్ యుటిఎఫ్

**బోనకల్, ప్రభాతవార్త :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీలో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై మోపిన అధనపు భారాన్ని తగ్గించాలని టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గుగులోతు. రామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బోనకల్ మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం గురుకులంలో డ్యూటీ నిర్వహిస్తున్న ఇద్దరు వాచ్మెన్లు ఒక ఉపాధ్యాయుడు తో పాటు మరొక ముగ్గురు ఉపాధ్యాయులు బసచేయాలని ఉత్తర్వులు జారీ చేయడం అశాస్త్రీయం అని ఆయన అన్నారు. గురుకుల ఉపాధ్యాయులను మనుషులుగా గుర్తించాలని గురుకుల ఉపాధ్యాయులు భారాన్ని తగ్గించి వార్డెన్లను, కేర్ టేకర్స్ ను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ



సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సద్దా బాబు, మండల అధ్యక్షులు చిన్న రంగారావు, మండల ఉపాధ్యక్షులు పి. గోపాలరావు, మండల కోశాధికారిపి. నరసింహారావు, మండల ఆడిటర్ నరేంద్ర సింహ, మండల కార్యదర్శులు అల్వాల నాగేందర్, వి రామారావు,ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ జల్లా. కోటయ్య జి నిర్మల, బి.సౌభాగ్య లక్ష్మి , యు. గంగాభవానితదితరులు ఉన్నారు.

## బాణాపురం గ్రామ ఉపసర్పంచ్‌గా వత్సవాయి లక్ష్మీనారాయణ ప్రమాణస్వీకారం

**- పట్టువీడని విక్రమార్కునికి తగిన గౌరవ పదవి**

**ముదిగొండ ప్రభాతవార్త:** బాణాపురం గ్రామ ఉపసర్పంచ్‌గా వత్సవాయి లక్ష్మీనారాయణ అధికారికంగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు.గ్రామాభివృద్ధే లక్ష్యంగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, పార్టీలకు అతీతంగా పని చేస్తానని స్పష్టం చేశారు. అభివృద్ధి కోసం తాను సంపూర్ణ శక్తిసామర్థ్యాలతో అంకితభావంతో కృషి చేస్తానని ఉపసర్పంచ్ వత్సవాయి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.తమకు ఉపసర్పంచ్‌గా అవకాశం కల్పించిన గ్రామ శాఖకు, అలాగే వార్డు సభ్యులందరికీ ఆయన కృతజ్ఞతలు




తెలిపారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల సహకారంతో ముందుకు సాగుతానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సీనియర్ నాయకులు వార్డు నెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధే శ్వాసగా పనిచేయండి...

**- సిపిఐ జాతీయ నేత పువ్వాడ**

**చింతకాని ప్రభాతవార్త డిసెంబర్ 22:**

అభివృద్ధే శ్వాసగా పనిచేస్తే .. ప్రజలే తరతరాలు ఆదరిస్తారని సిపిఐ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే పువ్వాడ నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం చింతకాని మండలం బస్వాపురం గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారాణికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత గ్రామ ప్రత్యేకధికారిణి మానస నూతన పాలకవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం రాసాల మోహన్ రావు అధ్యక్షతన జరిగిన అభినందన సభలో పువ్వాడ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయం నుంచి బస్వాపురం సిపిఐ కంచుకోట అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎంతో కృషిచేశానని దాంతో ఈ ప్రాంత ప్రజలు ఇప్పటికీ తనను ఆదరిస్తారన్నారు. అభివృద్ధి చేస్తే ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని బస్వాపురం గత ఇరవై ఏళ్లుగా సిపిఐ గెలుస్తోందని తిరిగి మరలా ఐదవసారి సిపిఐ గెలవడం అభినందనీయమన్నారు. రాజకీయలకతీతంగా అభివృద్ధి చేసి



ప్రజలతో మమేకం అవ్వాలని నూతన పాలకమండలికి సూచించారు. కేక్ కట్ చేసి నూతన పాలకమండలికి తినిపించారు. అనంతరం గ్రామస్థులు పువ్వాడను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కూచిపుడి రవి, పావులూరి మల్లిఖార్జునరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు రాసాల మోహన్ రావు, మండల సహాయ కార్యదర్శి మార్గం శ్రీను, నూతన సర్పంచ్ ఆవుల నర్సింహారావు, మాజీ ఎంపీపీ కన్నెబోయిన విజయమ్మ, మాజీ సర్పంచ్లు రాసాల సాంబలక్ష్మి, బొడ్డు సుగణమ్మ కొండలరావు, ఉపసర్పంచ్ చంద్రకాని నర్సింహారావు, వార్డు సభ్యులు, సిపిఐ శాఖ కార్యదర్శి బద్దల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెలో కొలువుదీరిన పంచాయతీ పాలక వర్గం

**- పల్లెల్లో మొదలైన పంచాయతీ పాలన!**

**- ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులు..**

**చింతకాని ప్రభాతవార్త డిసెంబర్ 22:**

మండలంలోని 26 గ్రామ పంచాయతీల్లో నూతన పాలకవర్గాలు కొలువుదీరాయి. సోమవారం నాడు మండలములోని అన్ని పంచాయతీ కార్యాలయలలో సర్పంచ్ గా , వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు...మొదటగా చింతకాని పంచాయతీ కార్యాలయం లో ఎంపీడీఓ చంప శ్రీనివాసరావు సర్పంచ్ కిలారి మనోహర్, ఉప సర్పంచ్,వార్డు సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు,వార్డు సభ్యులతో ఆయా పంచాయతీల స్పెషల్ అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమాలతో పల్లెల్లో ఒక్కసారిగా రాజకీయ సందడి నెలకొనడమే కాకుండా, పండగ వాతావరణం సంతరించుకుంది అధికారిక లాంఛనంగా ప్రమాణ స్వీకారం.ప్రభుత్వ నిబంధనల ప్రకారం,ప్రత్యేక అధికారులు నూతన ప్రజాప్రతినిధులతో పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉంటామని, ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తామని అభ్యర్థులు ప్రమాణం చేశారు. ఈ సందర్భంలో ఆయా గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ గ్రామంలో ఎన్నికల వరకు మాత్రమే రాజకీయాలు ఉంటాయని తర్వాత గ్రామంలో సమస్యలు పరిష్కారం కోసం ప్రజలు అందరూ కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం అన్ని విధాలా తన సహకారం ఉంటుందని గ్రామ అభివృద్ధి మాత్రమే లక్ష్యంగా పని చేస్తానని



వారు తెలిపారు గ్రామంలో ఎవరికి ఏ సమస్య ఉన్నా వార్డు సభ్యుల ద్వారా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం గెలిచిన అభ్యర్థులను వారి అనుచరులు, గ్రామస్తులు పూలమాలలు, శాలువాలతో సత్కరించి సంబరాలు చేసుకున్నారు.ఈ పాలకవర్గాల ఏర్పాటు కేవలం ఒక పరిపాలనా ప్రక్రియ మాత్రమే కాదనీ మండల రాజకీయాల్లో ఒక కీలక మలుపుగా విశ్లేషకులు భావిస్తున్నారు.ఈ ఎన్నికల్లో ఎక్కువగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు గా ప్రజలు సర్పంచులను ఎన్నుకున్నారు.ఇప్పుడు కొలువుదీరిన పాలకవర్గాల్లో మెజారిటీ స్థానాలను దక్కించుకున్న పార్టీలు,రాబోయే పరిషత్ ఎన్నికలపై కన్నేశాయి.ఈసారి పాలకవర్గాల్లో గతంలో కంటే ఎక్కువ మంది యువతీ యువకులు, విద్యావంతులు చోటు దక్కించుకోవడం విశేషం.ఇది గ్రామాల అభివృద్ధిలో కొత్త ఒరవడికి నాంది పలుకుతుందని భావిస్తున్నారు.గత కొంతకాలంగా ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న పంచాయతీల్లో ఇప్పుడు ప్రజాప్రతినిధులు రావడంతో ప్రజల్లో ఆశలు పెరిగాయి.నిధుల సమీకరణ,పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీలు,సిసి రోడ్లు, తాగునీటి సమస్యలను పరిష్కరించడమే కొత్త పాలకవర్గాల ముందున్న ప్రధాన సవాలు సర్పంచులుగా గెలిచిన వారు ఇప్పుడు తమ ఉనికిని చాటుకోవడానికి సిద్ధమవుతుండగా, ఓడిపోయిన వర్గాలు ప్రతిపక్ష పాత్ర పోషించేందుకు సిద్ధమవుతున్నాయి.ఈ కొత్త పాలకవర్గాల పనితీరు రాబోయే పరిషత్ ఎన్నికలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది.గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా, రాజకీయాలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం అని ప్రమాణ స్వీకారం అనంతరం పలువురు సర్పంచులు ధీమా వ్యక్తం చేశారు మండలంలోని గ్రామ పంచాయతీలు కొత్త కళను సంతరించుకున్నాయి.




## షైన్ హై స్కూల్‌లో ఘనంగా మాథ్స్ డే సెలెబ్రేషన్...

**- ముఖ్య అతిధిగా భాగం సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు భాగం రాకేష్...**

**బోనకల్, ప్రభాతవార్త :** స్థానిక షైన్ హై స్కూల్ లో మాథ్స్ డే



సంబరాలు సోమవారం చాలా ఘనంగా జరిగాయి... చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు... వివిధ రకాల మాథ్స్ ప్రాజెక్ట్స్ చేసి అందరిని అబ్బురపర్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన భాగం రాకేష్ మాట్లాడుతూ, పిల్లలు చేసిన ప్రాజెక్ట్ వర్క్స్ ని మెచ్చుకున్నారు. పిల్లల్ని ప్రోత్సహించిన ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు... ఈ కార్యక్రమం లో భాగం సేవ ఫౌండేషన్ సభ్యులు యార్లగడ్డ రవి, స్వర్ణాకర్,కరెస్పాండంట్ అన్వర్ పాషా, డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ శ్వేత, గణితం భోదకులు నాగుల్ మీరా, శాంత, మల్లేశ్వరి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు..



## ప్రమాణ స్వీకారం చేసిన తొలి రోజునే ప్రజా సంక్షేమం వైపు అడుగులు వేసిన గోవిందాపురం ఏ కాంగ్రెస్ పార్టీ

**బోనకల్, ప్రభాతవార్త:** మండలంలోని గోవిందాపురం ఏ గ్రామంలో



గ్రామ సర్పంచిగా ఇస్రం కరుణ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ద్వారా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సర్పంచ్ లబ్దిదారులకు అందజేసినారు. గోవిందాపురం ఏ గ్రామంలో బొబ్బిళ్ళ చుక్కమ్మకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కును సర్పంచి చేతుల మీదుగా అందజేయడం జరిగినది. మొదటి రోజునే సంక్షేమ కార్యక్రమం చేయటం ప్రజలు ఆనందం వ్యక్తపరిచారు . లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి కి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి ఎంపీ రఘురాం రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వడ్డెబోయిన ఉపేంద్ర వార్డు నెంబర్లు గండమాల రాయప్ప వడ్డెబోయిన సతీష్ వినోద్ మిగిలిన వార్డు నెంబర్లు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు భాగం పాపారావు మాజీ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు కాపూరి జనార్దన్ రావు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం నాగేశ్వరరావు మొదలగు వారు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధే లక్ష్యంగా నూతన పాలకవర్గాలు పనిచేయాలి

**- ప్రజల సమస్యల పరిష్కారానికి పాలకవర్గాలు కృషి**

**- ప్రజలకు బాధ్యతాయుతమైన పాలన అందించాలి**

**- కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని**




**పాల్వంచ టౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:**



గ్రామాభివృద్ధే లక్ష్యంగా నూతన పాలకవర్గాలు పనిచేయాలని కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని పలు గ్రామ పంచాయతీలలో నూతనంగా ఏర్పాటు ఐన పాలకవర్గాల ప్రమాణస్వీకార కార్యక్రమంనికి కూనంనేని హాజరై నూతన సర్పంచ్ ఉప్ప సర్పంచలకు, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పంచాయతీ పరిధిలో ప్రజలకు బాధ్యతాయుతమైన పాలన అందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ మార్క్ పరిపాలన అందించాలని ప్రజాస్వామ్య విలువలు నిలబెట్టాలిని కోరారు. గ్రామ పంచాయితీల్లోని గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ ఎజెండాగా ఉండాలని సూచించారు. పంచాయతీల అభివృద్ధికి తను ఎమ్మెల్యేగా పూర్తి సహకారం అందిస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ విజయ భాస్కర్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి శ్రీ సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, నాయకులు గుండాల నాగరాజు, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, ఇట్టి వెంకట్రావు, నరహరి నాగేశ్వరరావు మన్నెం వెంకన్న, వైయస్ గిరి బాణాత్ రంజిత్ భూక్యా విజయ్ తేజావత్ వినోద్ మాలోత్ హరి శ్రీను కృష్ణ ఆవల సతీష్ జకరయ్య కొంగర అప్పారావు, పంచాయతీల కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్స్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్‌లో మూలన పడ్డ పారిశుద్ధ్య వాహనాలు

**- వాహన మరమ్మతులకు కేటాయించిన నిధులు ఎక్కడ..?**

**- మాజీ ఛైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి**

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:**



కొత్తగూడెం కార్పొరేషన్ లో పారిశుద్ధ్య వాహనాల నిర్వహణ లోపం కారణంగా పట్టణంలో పారిశుద్ధ్యం పడకేసిందని మున్సిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి మండిపడ్డారు. నగరంలో చెత్త తరలించే ఆటో ట్రాలీలు మరమ్మతులకు గురై మూలన పడ్డాయని చెప్పారు. చెత్త ట్రాలీలు మరమ్మతులకు గురవడంతో కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్య పనులు జరగడంలేదని తెలిపారు. నగరంలో కోతులు, కుక్కల బెడద ఎక్కువైందని వాటిని నివారించేందుకు మునిసిపల్ అధికార సిబ్బంది చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే కొత్తగూడెం మున్సిపాలిటీలో నిర్మాణం పూర్తయిన కమ్యూనిటీ హాళ్లను ఉపయోగంలోకి తేవాలని కోరారు. ఇంకా ప్రతిపాదనలో ఉన్న కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలను చేపట్టాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య వాహనాల మరమ్మతుల కోసం ఏడాదికి లక్షలాది రూపాయల నిధులు వెచ్చిస్తున్నారని, అయినా నిర్వహణ లోపం కారణంగా ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయని విమర్శించారు. వాహనాలు మూలన పడ్డ వాటిని మరమ్మతులు చేసి పట్టణాన్ని శుభ్రపరిచే పని చేయడంలో కార్పొరేషన్ అధికార సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని చెప్పారు. అసలు పారిశుద్ధ్య వాహనాలకు సరిపడా డ్రైవర్లు ఉన్నారా అని ప్రశ్నించారు. వెంటనే మూలన పడ్డ పారిశుద్ధ్య వాహనాలను బాగు చేసి కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో పేరుకుపోయిన చెత్తను శుభ్రపరచాలని డిమాండ్ చేశారు. అలాగే నిర్మాణం పూర్తయిన కమ్యూనిటీ హాల్ లను ఉపయోగంలోకి తేవాలని, ప్రతిపాదనలో ఉన్న కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలను వెంటనే చేపట్టాలని స్పష్టం చేశారు.

## పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు...

**- సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:**






సోమవారం హేమచంద్రపురం లో ఉన్న జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్లో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ అవినాష్ కుమార్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏఆర్ అధికారులు, సిబ్బంది సమక్షంలో ప్రార్థనలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ముందుగా క్రైస్తవ సోదరులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలు జరుపుకునే మతపరమైన,సాంస్కృతిక పండుగ అని అన్నారు.ప్రతి ఏటా క్రిస్మస్ పండుగను క్రైస్తవులంతా అంగరంగ వైభవంగా జరుపుకుంటారని తెలిపారు. ఈ సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.అన్ని మతాల ప్రజలు మతసామరస్యాన్ని పాటిస్తూ పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. అనంతరం సెమీ క్రిస్మస్ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ వేడుకలలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ఐలు సుధాకర్, నరసింహారావు, కృష్ణారావు, ఇతర పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## సింగరేణి దినోత్సవ ప్రధాన వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జిఎం(పర్సనల్)

**రుద్రంపూర్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:**



సింగరేణి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయము లో మంగళవారం నిర్వహించే సింగరేణి ఆవిర్భావ దినోత్సవ ప్రధాన వేడుకల నిర్వహణ ఏర్పాట్లను సోమవారం జిఎం(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిఎం(పర్సనల్) ప్రధాన వేడుకల వేదిక, ఇతర ఏర్పాట్ల గురించి సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ వేడుకలకు వచ్చే ముఖ్య అతిథులకు, సింగరేణీయులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా కావలసిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమములో డిజిఎం(పర్సనల్)లు కేసా నారాయణ రావు, ముకుంద సత్యనారాయణ, బి.శివ కేశవ రావు, బి.రాజగోపాల్, డిజిఎం(ఈ ఎం) రాజశేఖర్, ఎస్ఈ(సివిల్) రాజేంద్ర ప్రసాద్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్, డివై.ఎస్ఈ(ఈ ఎం) నరేష్ బాబు, ఇతర అధికారులు, సివిల్ ఎలెక్ట్రికల్ సిబ్బంది పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## మరింత బాధ్యత పెరిగింది...

**- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**

**లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త:**



లోతు వాగు గ్రామపంచాయతీ లో పాలకవర్గం ప్రమాణ స్వీకారం సోమవారం చేసింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడుతూ... సర్పంచ్ లపై మరింత బాధ్యత పెరిగిందని, కొత్తగా బాధ్యతలు చేపట్టిన వారిపై మరింత బాధ్యత పెరిగిందని చెప్పారు. సర్పంచ్ ఈసం కళ్యాణి, ఉపసర్పంచ్ యాకూబ్ పాషా తో పాటు పాలకవర్గంను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.



## త్రివేణిలో జాతీయ గణిత దినోత్సవ సంబురాలు

**లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త:** స్థానిక



లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జన్మదినాని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. చిన్నారులు రూపొందించిన వర్కింగ్ మోడల్స్, స్కిట్స్, నృత్యాలు, గణిత పాటలు, మ్యాథ్ మోడల్ షిప్ తయారి గణితంపై పిల్లలకు గల మక్కువను ప్రతిబింబించాయి. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ గణితము పట్ల విద్యార్థిని, విద్యార్థులు ఆసక్తిని కనబరిచి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ వి.సూర్యనారాయణ మూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య మరియు ఫాతిమా పాల్గొన్నారు.



# ప్రజల ప్రాణ రక్షణే ప్రధాన లక్ష్యం

## - జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ మాక్

## ఎక్స్ర్సైజ్‌లో పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

**ఖమ్మం వైద్య విభాగం, డిసెంబర్ 22(ప్రభాతవార్త):**

ప్రజల ప్రాణ రక్షణే ప్రధాన లక్ష్యమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బిజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.రామారావు అన్నారు.సోమవారంజాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ ఆధ్వర్యంలో హోమ్ అఫైర్స్ మంత్రిత్వశాఖ సహకారంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు వరదలు, పారిశ్రామిక ప్రమాదాల విపత్తులపై స్థానిక రాంలీలా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో నిర్వహించిన మాక్ ఎక్సర్సైజ్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. డి. రామారావు పాల్గొని వైద్య ఆరోగ్యశాఖ పక్షాన విపత్తుల నిర్వహణ గురించి వివరించారు.పునరావాస కేంద్రంలో బాధితుల కోసం ఏర్పాటు చేసిన తాత్కాలిక వసతి సదుపాయాలు, వైద్య సేవలు, త్రాగునీటి సరఫరా, పారిశుధ్య ఏర్పాట్లు, అత్యవసర ఔషధాల నిల్వలు, ప్రథమ చికిత్స




ఏర్పాట్లను డీ.ఎం.హెచ్.ఓ పరిశీలించారు. వరదల వంటి విపత్తుల సమయంలో ప్రజలకు సురక్షిత ఆశ్రయం, తక్షణ వైద్య సహాయం అందేలా ముందస్తు సన్నద్ధత ఎంతో అవసరమని సిబ్బందికి సూచనలు చేశారు. ఈ మాక్ డ్రిల్ ద్వారా విపత్తు పరిస్థితుల్లో సమర్థవంతమైన స్పందన ఉండాలని, ప్రజల ప్రాణ రక్షణే ప్రధాన లక్ష్యమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు తెలిపారు.ఈ కార్యక్రమములో డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా.వేణు మాధవ రావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్యశ్రీ, సీ.హెచ్.వో. రాజేశ్వరి, హెచ్.ఈ.వో. వెంకట్ రెడ్డి, బద్రు, హెల్త్ సూపర్‌వైజర్ జయపాల్, , ఏ.ఎన్.ఎం.లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రచారం

## - మందడపు శ్రీనివాసరావు

ఖమ్మం లీగల్ ప్రభాతవార్త: ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలోసీనియర్ న్యాయవాది, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మందడపు శ్రీనివాసరావు సమావేశంలో పాల్గొని ఖమ్మం బార్ ను ఉద్దేశించి మాట్లాడుతూ బార్ కౌన్సిల్ లో న్యాయవాదుల సంక్షేమం నికి పాటుపడతానని చెప్పారు. యువ న్యాయవాదులకు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించడం కోసం, హెల్త్ కేర్ బెనిఫిట్స్ కోసం ముందు ఉండి పని చేస్తానని అన్నారు, రాబోయే బార్ కౌన్సిల్ ఎన్నికల్లో న్యాయవాదుల సంక్షేమమే ప్రధాన ఎజెండాగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాని అన్నారు. రాబోయే బార్ కౌన్సిల్ ఎన్నికల్లో తనకు మొదటి



ప్రాధాన్యత ఓటు వేసి బార్ కౌన్సిల్ మెంబర్ గా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా సీనియర్ న్యాయవాదులు కొల్లి సత్యనారాయణ, ఏడునూతల శ్రీనివాసరావు, ఐలు కార్యవర్గం, సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన అడిషనల్ డీసీపీ లా అర్డర్

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:**

ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ను అడిషనల్ డీసీపీ లా అర్డర్ ప్రసాద్ రావు సందర్శించారు. సోమవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న అడిషనల్ డీసీపీ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు,.దిదిగివిళీ అప్లోడ్, జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు. పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, సస్పెక్ట్ షీట్‌లు, పెండింగ్ కేసులు పరిశీలించారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సెక్టార్



ఆఫీసర్ల భాధ్యతలు విధిగా అమలు చేయాలని సూచించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వివిధ కేసుల్లోని వాహనాలను పరిశీంచారు.

# ఏఎస్సైలుగా పదోన్నతి పొందిన 10 మంది హెడ్ కానిస్టేబుళ్లను అభిందించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:**

పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. వివిధ పోలీస్ స్టేషన్ లలో బాధ్యతలు నిర్వహించి హెడ్ కానిస్టేబుల్ గా నిరంతరంగా సేవలందించి ఏఎస్సై గా ఉద్యోగన్నతి పొందిన 10 మంది హెడ్ కానిస్టేబుళ్లను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం పోలీస్ కమిషనర్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి, అభినందనలు తెలియజేశారు. ఏఎస్సై గా పదోన్నతి పొందిన వారిని ఇతర జిల్లాలకు బదిలీ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఏడుగురు, ఖమ్మం జిల్లాకు ఒకరు, మహబూబాబాద్ జిల్లా కు ఇద్దరు బదిలీపై వెళ్ళనున్నారు.



**- ఏఎస్సై పదోన్నతి పొందిన వారిలో...**

డి. వెంకట సుబ్బారావు, వి. అప్పారావు, రి. పాపా రావు, ఎం.ఎస్. వెంకట సుబ్బారావు,బి. వెంకన్న, రీ. అంజం రాజు,తీ. వెంకటేశ్వరరావు,ల్టీ. హనీఫ్, టి.ఎస్.రామానుజా చారి,డి.వెంకటేశ్వర్లు,

# రాష్ట్రస్థాయికి త్రివేణి విద్యార్థి ప్రాజెక్టు ఎంపిక

**ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 22, ప్రభాతవార్త:** ఈ నెల 20,21 న రెండు రోజుల పాటు జరిగిన జిల్లా స్థాయి బాలల విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాల కు చెందిన విద్యార్థులు తయారుచేసిన మూడు ప్రాజెక్టులు ఒకటి ప్రథమ బహుమతిని, రెండు ద్వితీయ బహుమతిని కైవాసం చేసుకున్నారు..ప్రథమ బహుమతి గెలుపొందిన ప్రాజెక్టు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం విశేషం . ప్రథమ బహుమతి పొందిన ప్రాజెక్టు వివరాలు 8వ తరగతికి చెందిన హరి చరణ్ చేసిన క్రాప్ రెసిడ్యూ టు బయో అరోమాటిక్స్ జిల్లా స్థాయిలో మొదటి బహుమతి గెలుపొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక ఐంది . 9 వ తరగతికి చెందిన లోకేష్ సాయి చేసిన రైతా మిత్రా కి మరియు ఉత్తేజ్ చేసిన ఫైర్ ఫైటింగ్ రోబోట్ కి ద్వితీయ బహుమతులు లభించాయి .



బహుమతులు సాధించిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి విద్యాశాఖ అధికారిని చైతన్య జైనీ జిల్లా సైన్స్ కోఆర్డినేటలు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, సీఏసీ నటరాజ్,సెంట్రల్ సైన్స్ ఆఫీసర్ సుబ్బారావు, పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్,పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ,ముస్తఫా సైన్స్ ఇంచార్జ్ బాలాజీ ,క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు అభినందించారు.




# కెసిఆర్ వ్యాఖ్యలను ఖండించిన టిడిపి నాయకులు కూరపాటి, వాసిరెడ్డి

**ఖమ్మం అర్బన్, డిసెంబర్ 22 (ప్రభాతవార్త):**



తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబుపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం,రాష్ట్రనాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు ఖండించారు. సోమవారం స్థానితెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ అసత్యపు మాటలపై మండిపడ్డారు తెలంగాణ సెంటిమెంట్ అడ్డం పెట్టుకుని తెలంగాణ ప్రజలను అమరవీరులను బూటకపు మాటలతో పదేళ్లు మోసం చేసిందే కాక మాయ మాటలు చెప్పి చంద్రబాబు ఉమ్మడి రాష్ట్ర పాలనలో లోపాలున్నాయనడం సిగ్గుచేటని అన్నారు.ఉమ్మడి పాలనలో తెలంగాణ లో డౌలప్ చెందిన నగరాలు ఇప్పటికీ చూస్తే చంద్రబాబు అభివృద్ధి ఏంటో తెలుగు రాష్ట్రాల ప్రజలకు తెలుసు అని అన్నారు.బిఆర్ఎస్ నాయకులు ఇలా అసత్యపు మాటలు అనుచిత వ్యాఖ్యలు చేయబట్టే తమ పార్టీ తుడిచి పెట్టుకుపోయిందని, చంద్రబాబు పేరు ఎత్తందే మీ పార్టీ మనుగడ ఉండదని పదే పదే ఇలా ప్రెస్ మీట్ పెట్టి అబద్దాల మాటలు నిజం చేయాలని తెలంగాణలో తెలుగుదేశంపార్టీ ఉండొద్దని కుట్ర చేస్తున్నారని అన్నారు. ఈసారి 2028 సంవత్సరంలో తెలంగాణలో కూడా టీడీపీ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇకనైనా బూటకపు మాటలు అసత్యపు ప్రచారాలు మానుకొని నిజమైన ప్రతిపక్ష పార్టీ అసెంబ్లీ కి వెళ్ళి ప్రభుత్వంతో పని చేయించుకోనే పనిలో ఉండాలని హితవు పలికారు.అదేవిధంగా నిన్న ఏపీ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా వారి అభిమానులు బైక్ ర్యాలీ చేసి డీజే పాటలతో సంబరాలు చేసుకునేది చేసుకోక తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి వచ్చి జై జగన్ డౌన్ డౌన్ చంద్రబాబు అని నినాదాలు, వికృత చేష్టలు చేసిన సంగతి విధితమే.. దీనికి సంబంధించి తెలుగుదేశం పార్టీ నాయకులు అంతా కలిసి పాదయాత్రగా వెళ్లి ఎన్టీఆర్ సర్కిల్ లో బైఠాయించి రాస్తారోకో చేసి ఫిర్యాదు చేశారు. కావున టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఎక్కడ రాజకీయ ఘర్షణలు పడవద్దని శాంతి భద్రతలకు విగాథం కలిగించకూడదని సమన్వయం పాటించాలని అన్నారు. పోలీసులకు పిర్యాదు చేశాం కనుక చట్టం తనపని తాను చేసుకు పోతుందని తెలిపారూ.ఈ సమావేశంలో జిల్లా నాయకులు కేతినేని హరీష్, గుత్తా సీతయ్య, నాగండ్ల మురళి, వాసిరెడ్డి భాస్కరరావు, రాజేశ్వరి, మందపల్లి రజిని, నున్నా నవీన్, ప్యారిస్ వెంకన్న, గుడెపిన్ని నాగేశ్వరరావు, పాలడుగు కృష్ణ ప్రసాద్, కూచిపూడి జై, నల్లమోతు సత్యనారాయణ, కొలికొండ మురళి, తదితరులు పాల్గొన్నారు.

# నేడు సిరివెన్నెల సంగీత విభావరి

**ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 22 ప్రభాతవార్త:**

సిరివెన్నెల కల్చరల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఘంటసాల కల్చరల్ అసోసియేషన్ సహ సమర్పణలో ఈ నెల 23న ఖమ్మం వర్తక సంఘం భవన్ లో సినీ సంగీత విభావరి జరుగుతుందని ఆ సంస్థ అధ్యక్షులు డి. రవీంద్ర ఫణి తెలిపారు. ఆదివారం సాయంత్రం 6గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రముఖ గాయనీ గాయకులచే సంగీత విభావరి నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి శివకామేశ్వరి గ్రూప్స్ చేయూత

**అశ్వాపురం, ప్రభాతవార్త డిసెంబర్ 22:**

మండల పరిధిలోని చింతిర్యాల కాలనీ గ్రామానికి చెందిన దామెర్ల రాజా ఇల్లు ప్రమాదవశాత్తు దగ్ధం కావడంతో నిరాశ్రయులైన నిరుపేద కుటుంబానికి దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్టు, శివకామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు ఆధ్వర్యంలో బట్టలు,గిన్నెలు, నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోర్సా అలివేలు, ఉపసర్పంచ్ ఎన్నా అశోక్ కుమార్,మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యుడు



షరీఫుద్దీన్,కోర్లకుంట రాంబాబు తదితరులు పాల్గొన్నారు




# వలస ఆదివాసీలకు దుప్పట్లు పంపిణీ

**పినపాక, ప్రభాతవార్త, డిసెంబర్ 22:**

మండల పరిధిలోని తోగ్గూడెం పంచాయతీలోని టేకులగూడెం ఆదివాసీ ప్రజలకు సోమవారం ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు.పినపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రామిరెడ్డి,గాంధీ,గోపాలరావుపేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వినయ్,దీవెనకుమారీలు సేవాదృక్పథంతో పంపిణీ చేసినట్లు తెలిపారు.చలితీవ్రత రోజురోజుకి పెరుగుతున్న నేపథ్యంలో అటవీ ప్రాంతంలో చలితో ఇబ్బంది పడుతూన్న గిరిజనులకు సహాయం చేయాలనే



ఆలోచనతో ముందుకొచ్చినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.ఉపాధ్యాయులు అందించే సేవలకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఈద్గా ప్రహరీ నిర్మాణంకు భూమి పూజ

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 22:**



పినపాక వెంకటేశ్వర్లు సోమవారం మణుగూరు మున్సిపాలిటీలో ఈద్గా ప్రహరీ గోడ నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయన మాట్లాడుతూప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణతో పాటు పట్టణ మోలిక వసతుల అభివృద్ధే తమ ప్రధాన లక్ష ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఈ ఈ మధుకర్, మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు గ, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు , 14 టైర్ యూనియన్ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ అయితనబోయిన సతీష్ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు, ముస్లిం సోదరులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పంచాయతీలలో కోలువుతిరిన సర్పంచులు, పాలకవర్గం

**పినపాక, ప్రభాతవార్త, డిసెంబర్ 22:**



మండల పరిధిలోని 23 గ్రామపంచాయతీలలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా గెలుపొందిన అభ్యర్థులు సోమవారం పంచాయతీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయా గ్రామ ప్రత్యేక అధికారులు నూతనంగా ఎన్నికైన సర్పంచులచే, పాలకవర్గ సభ్యులచే ప్రమాణస్వీకారం



చేయించారు.అనంతరం సర్పంచ్ లకు గ్రామ ప్రత్యేక అధికారులు బాధ్యతలు అప్పగించారు.ప్రమాణ స్వీకారం అనంతరం గ్రామ ప్రత్యేక అధికారులు శాలువాతో సర్పంచ్ తో పాటు పాలకవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తామని,గ్రామస్తుల సహకారంతో అన్ని రంగాల్లో ముందుకు వెళ్తామని అన్నారు.కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారులు ఎంపీడీవో సంకీర్త్, తహసీల్దార్ గోపాల కృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు,మండల పరిషత్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం

## - సెమీ క్రిస్మస్ వేడుకలు..

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 22:**

మణుగూరులో అంబేడ్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి దళిత ప్రజాప్రతినిధులకు ఘన సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా సేవాసమితి ప్రతినిధులు మాట్లాడుతూ నూతనంగా గెలుపొందిన ప్రజాప్రతినిధులు నిరంతరం ప్రజల్లో ఉంటూ, ప్రజా సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఎటువంటి తారతమ్యాలకు వెళ్లకుండా భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ చూపిన బాటలో పాలన సాగిస్తూ గ్రామాలను అభివృద్ధి చేస్తూ ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దడంలో ప్రధానపాత్ర పోషించాలని సూచించారు. అనంతరం అంబేడ్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా సమితి మహిళా ప్రతినిధులు దేవకరుణ, స్వరూప, కల్పన, రాజమణి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఒకే రోజు అంగరంగ వైభవంగా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని, లోకానికి శాంతి, కరుణ, ప్రేమను చాటిన ఏసుక్రీస్తు జననం ఈలోకానికి గర్వకారణమన్నారు. అటువంటి క్రిస్మస్ పర్వదినాన్ని ప్రజలంతా కులమతాలకతీతంగా జరుపుకోవాలని సూచించారు. ప్రత్యేక ప్రార్థనల తర్వాత ఇక్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ సేవా సమితి నాయకులు ఎం. శ్రీనివాస రావు, పి. వెంకట్, వేర్పుల రవికుమార్, దామల్ల వెంకన్న, దొడ్డి భద్రయ్య, పీరినాకి నవీన్, బూర్గుల సతీష్, మద్దెల భద్రయ్య, మందడి సంజీవ్, తిరుపతి, రమేష్, వేమూరి రఘు, నక్కా సురేష్, కృష్ణ, వేర్పుల సురేష్, ఎడ్ల మధు, భద్రమ్మ, నర్సమ్మ, నాగమణి, కల్పన, శైలజ, స్వరూప, సువర్ణ, విజయ, తిరుపతమ్మ, అశ్విని, శ్రీకళ, జ్యోష్ణ, కవిత, ఉషారాణి, రాజేశ్వరి, సునిత, తదితరులు పాల్గొన్నారు.



# "సింగరేణి" ఒకప్పటి సిరుల తల్లి

## - గనుల వేలంతో నేడు మనుగడ కోల్పోతున్న కల్పవల్లి

**పినపాక నియోజకవర్గ ప్రతినిధి, ప్రభాతవార్త, డిసెంబర్,22:**

దక్షి ణాది రాష్ట్రాల ఆయుపట్టు గా శిలాజ ఇంధన ఉత్పత్తిలో కోల్ ఇండియాకు ధీటుగా బొగ్గు ఉత్పత్తి చేస్తున్న " సిరుల తల్లి సింగరేణి" పుట్టిన రోజు వేడుకలకు కూడా నిధులుబుకేటాయించు కోలేని దయలేని స్థితి కి చేరుకోవడం ఖచ్చితంగా దుర్దినం గా పరిగణించాలి. సింగరేణి ఒకప్పటి సిరుల తల్లి...లక్ష కు పైగా కార్మికులను కలిగిన అతి పెద్ద సంస్థ గా లక్షల కోట్ల ఆదాయ వనరులు కలిగిన పరిశ్రమ గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 136 ఏళ్ల క్రితం ఆవిర్భవించిన సింగరేణి నేడు సకల సంపదలు ఉండి కూడా దరిద్రం వెలి బుచ్చుతుంది.1871 లో దక్కన్ కంపెణి గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ఎల్లందు ప్రాంతం లోని సింగరేణి అనే కుగ్రామంలో పురుడు పోసుకున్న బొగ్గు ఉత్పత్తి ప్రక్రియ 1920 డిసెంబర్ 23 నుంచి సింగరేణి కాలరీస్ లిమిటెడ్ పేరుతో గడిచిన 136 ఏళ్ళు గా కొనసాగిస్తున్న తన బొగ్గు ఉత్పత్తి ప్రస్థానం అనేక ఒడిదుకులు ఎదుర్కొని బొగ్గు రంగం లో అనేక రికార్డులు సృష్టించింది. ఈ ఘనకీర్తి లో చీకటి సూర్యుల పాత్ర గురించి ఎంత చెప్పుకున్న తక్కువే. లక్ష కు పైగా కార్మికులు కలిగిన రోజుల్లో సంస్థ ఖాయిలా పడి ఇక నడపటం కష్టమే అని యాజమాన్యం చేతులెత్తేసిన తరుణం నుంచి ఏకంగా బి ఐ ఎఫ్ ఆర్ ను శాశ్వతంగా తీసివేసి స్థాయిలో బొగ్గు ఉత్పత్తి సాగించిన 3 దశాబ్దాల ప్రస్థానంపై సింగరేణి చరిత్రలో బంగారు అక్షరాల తో లిఖించ కోవాల్సిన పేజీలు ఎన్నో ఉన్నాయి. 1992 నాటి రాష్ట్ర ప్రభుత్వ ముందు చూపు ,సింగరేణి కార్మిక వర్గం పై ఉన్న అపార నమ్మకమే నేటి సింగరేణి ఘన వైభవం అని ప్రతి కార్మికుడు గర్వం గా చెప్పుకో దగ్గ సందర్భం. గోదావరి లోయలో విస్తరించిన బొగ్గు గనులు దేశ వ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న బొగ్గులో 9.2 బొగ్గు ఉత్పత్తి లో కీలక పాత్ర పోషిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో 6 జిల్లాల పరిధిలో 16 ఉపరితల గనులు,22 భూగర్భ గనులతో 80 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష ్యంగా సుమారు 40 వేలకు పైగా కార్మికులు కలిగిన సింగరేణి నేడు అత్యంత గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటోంది. బొగ్గు రంగంతో పాటు థర్మల్, సోలార్ విద్యత్ ఉత్పత్తి రంగాల్లోనూ కీలక అడుగులు వేసి ఎన్నో మైలు రాళ్లు చేరుకున్న సింగరేణి దేశవ్యాప్తంగా అమలు జరుగుతున్న సరళీకృత ఆర్థిక విధానాల నూతన ఒరవడి లో తన మనుగడ కోల్పోయే ప్రమాదం లో చిక్కుకుంది. ఇప్పటికే సంస్థలోని పలు బొగ్గు బ్లాక్ లు దేశ వ్యాప్తంగా ప్రకటించబడ్డ బహిరంగ వేలంలో అధికారికంగా పాల్గొనే పరిస్థితి దాపురించింది. ఒక పక్క తన పరిధిని విస్తరించుకుంటు ఇతర రాష్ట్రాల్లో బొగ్గు బ్లాకులను ప్రారంభిస్తూ కొత్త ఒరవడి లో సింగరేణి అంటూ సోషల్ మీడియా లో డబ్బాలు కొట్టుకుంటున్న సింగరేణి సొంత రాష్ట్రంలో బొగ్గు బ్లాక్ లను వేలం వేస్తుంటే ఏం చేస్తుంది అని కార్మికవర్గం గగ్గోలు పెడుతుంది. గడిచిన దశాబ్ద కాలంలో వార్షిక ఉత్పత్తి లక్ష సాధనలో తన రికార్డులు తానే బద్దలు కొట్టుకుంటూ వేల కోట్ల రూపాయలు లాభాలు ప్రకటించుకున్న సింగరేణి తన ఆవిర్భావానికి నిధుల లేమి ని ప్రకటించుకోవటం కార్మికుడు జీర్ణించు కోలేక పోతున్నాడు. సింగరేణి శత, శత వర్షాలు వర్ధిల్లాలి అని చప్పిడి, చప్పిడి నినాదాలు మోనంగా చేయటమే తప్ప మరేమీ చేయలేని చేతకాని కార్మిక సంఘాల మరింత శక్తిని కూడగట్టు కోవలని సింగరేణి పుట్టినరోజు సందర్భంగా వేడుకొందాం. గనుల వేలంతో మనుగడ ప్రశ్నార్థకం గా మారిన సిరుల తల్లికి జన్మదిన శుభాకాంక్షలు

# కారాటేలో విద్యార్థులకు గోల్డ్ మెడల్స్

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 22:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో ఈ నెల 21 జరిగిన స్టేట్ లెవెల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో మణుగూరు మండలం బోధి ధర్మ కరాటే అకాడమీ




విద్యార్థులు కాటా, స్పారింగ్ విభాగములలో మంచి ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించారని కరాటే కోచ్ ఇర్ప రవి కుమార్ దొర సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా కోచ్ ఇర్ప రవికుమార్ దొరను విద్యార్థులను తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# సింగరేణి జన్మదిన ఉత్సవాలపై యాజమాన్యం వైఖరిని నిరసించండి

ఇల్లందు అర్బన్, డిసెంబర్ 23, ప్రభాతవార్త :

గత కొన్ని సంవత్సరాలుగా సింగరేణి సంస్థలు కార్మికుల సమక్షంలో యాజమాన్యం ఎంతో ఆర్భాటంగా ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని ఆకస్మికంగా ఎలాంటి ప్రాధాన్యత లేని సాధారణ కార్యక్రమంగా నిర్వహించాలని యాజమాన్యం తలపెట్టడం పట్ల సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తీవ్రంగా ఆక్షేపిస్తున్నది. కన్నతల్లి లాంటి సింగరేణి జన్మదినోత్సవాన్ని ఇంట్లో పండగ నిర్వహించుకునే కార్మికులు యాజమాన్యం నిర్ణయం పట్ల ఆగ్రహంగా ఉన్నారు. సింగరేణి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడం వల్ల కార్మికులు స్ఫూర్తి పొందుతారు భవిష్యత్తు ఉత్పత్తి లక్ష్యాల సాధన పట్ల పున రంకితం అవుతారు. కార్మికుల కుటుంబ సభ్యులు పిల్లలు అధికార యంత్రాంగం కుటుంబాలన్నీ ఒకచోట చేరి మేమంతా ఒకటే అని భావనని ప్రకటిస్తారు. ఉత్తమ కార్మికులు పొందే బహుమతులు విద్యార్థులు పిల్లల ప్రతిభకు గుర్తింపులు, కార్మికుల కుటుంబాలు పిల్లలు ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాలు సింగరేణి సేవా సమితి కార్యక్రమాలు, సింగరేణి కుటుంబంలో ఒక గొప్ప అనుభూతిగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవాలు మిగులుస్తాయి. కానీ యాజమాన్యం సింగరేణి కార్మికుల అధికారుల, కుటుంబాల సంతోషంలో ఆనందంలో నీళ్లు చల్లి సింగరేణిలో నిరాశను నింపటం పట్ల సింగరేణి కుటుంబాలు విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. అవసరం లేకపోయినా రకరకాల కారణాలతో కోట్లాది



రూపాయల కార్మికుల కష్టార్జితమైన లాభాల్ని సింగరేణి నిధుల్ని అప్పనంగా బయట వ్యక్తులకు ఖర్చుపెడ్తున్న యజమాన్యం సింగరేణి సంస్థకే తలమానికమైన సింగరేణి తల్లి ఆవిర్భావ దినోత్సవానికి ఖర్చు పెట్టడానికి నిరాకరించి మొండి చేయి చూపడం పట్ల సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తన వ్యతిరేకతను ప్రకటిస్తున్నది. దానికి అనుగుణంగా సింగరేణి వ్యాప్తంగా యాజమాన్యం పట్ల నిరసనను ప్రకటిస్తూ నల్ల బ్యాడ్జీలను ధరించి సింగరేణి ఆవిర్భావదినం రోజున కార్మిక వర్గం అంతా యాజమాన్యం వైఖరిని నిరసించాలని పిలుపునిస్తున్నాం కావున ఈ నిరసన కార్యక్రమంలో సింగరేణి కార్మికులైన ప్రతి ఒక్కరు పాల్గొని కార్మికుల ఆగ్రహాన్ని యాజమాన్యం దృష్టికి తీసుకుపోవడంలో భాగస్వాములు కావలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కే సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, జే కే ఓ సి ఫిట్ సెక్రటరీ నాదెళ్ల శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, గోపి సింగ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు మండల టీడీపీ కమిటీ ప్రకటన నకిలీ

**- మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రాంచందర్ రావు**

ఇల్లందు అర్బన్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:

ఇల్లందు మండల తెలుగుదేశంపార్టీ (టీడీపీ) కమిటీని కొందరు వ్యక్తులు వ్యక్తిగతంగా ప్రకటించుకున్నారని, అది పూర్తిగా అవాస్తవమని మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రాంచందర్ రావు స్పష్టం చేశారు. నిన్న కొంతమంది ఇల్లందు మండల టీడీపీకిచెందినవారమని చెప్పుకుంటూ మండల కమిటీని ప్రకటించుకున్నారని, అది పార్టీ అధికారిక ప్రకటన కాదని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కొండపల్లి రాంచందర్ రావు, కొందరు వ్యక్తులు మండల కమిటీని వ్యక్తిగతంగా ప్రకటించి దందాలు, సెటిల్మెంట్లకు పాల్పడేందుకు



ప్రయత్నిస్తున్నారని, టీడీపీ ఆ తరహా సంస్కృతికి పూర్తిగా వ్యతిరేకమని అన్నారు. నియోజకవర్గ స్థాయి నుంచి, పార్లమెంట్ స్థాయి నుంచి లేదా రాష్ట్ర స్థాయి నుంచిఎటువంటి అధికారిక లెటర్ ప్యాడ్‌పై ఇల్లందు మండల కమిటీ ప్రకటన చేయలేదని ఆయన తెలిపారు. మండల కమిటీ ప్రపోజల్ లిస్ట్‌తో తామే నాయకులమని తప్పుడు ప్రకటనలు చేసే వారిపై క్రమశిక్షణ చర్యలుతీసుకుంటామని హెచ్చరించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఇటువంటి తప్పుడు ప్రకటనలను నమ్మవద్దని కొండపల్లి రాంచందర్ రావు కోరారు.

# గణిత శాస్త్రంలో శ్రీనివాస రామానుజన్ చేసిన కృషి అమూల్యం

ఇల్లందు అర్బన్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :

గణిత శాస్త్రంలో ప్రపంచ ప్రఖ్యాత భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చేసిన కృషి అమూల్యమని, ఆయన పేరు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ పేర్కొన్నారు. ఇల్లందులోని 13 వ నెంబర్ బస్తీలో గల ఖివిజ్ఞాన్ విద్యాసంస్థఖి లో సోమవారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి సూర్యనారాయణ ప్రధాన వక్తగా విచ్చేసారు. గణితశాస్త్రం లో శ్రీనివాస రామానుజన్ చేసిన కృషికి గుర్తింపుగా ఆయన జయంతిని జాతీయ గణిత దినోత్సవం గా జరుపుకోవాలని భారత ప్రభుత్వం 2012లో నిర్ణయించిందని ఆయన అన్నారు. గణితం అన్ని శాస్త్రాలకు తల్లి వంటిదని, గణిత శాస్త్రం లేకుండా ప్రపంచం ఏ రంగంలోనూ ముందంజ వేయలేదని, దైనందిన సమస్యల పరిష్కారానికి గణితం ఎంతో ఉపకరిస్తుందని, శాస్త్ర సాంకేతిక రంగా ల్లో పరిశోధనలకు గణితమే ప్రాతినిధ్యం వహిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచపురోగతికి, మానవాళి అభివృద్ధిలో దీని ప్రాముఖ్యతను ప్రజలకు వివరించడానికి జాతీయ గణిత దినోత్సవం దోహదపడ్తుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో విజ్ఞాన్ విద్యాసంస్థ గణితశాస్త్ర ఉపాధ్యాయులు జీ.వీ. నరసయ్య మాట్లాడుతూ సంఖ్యాశాస్త్రం, అనంత శ్రేణులు, ఫ్రాక్షన్స్ వంటి అంశాలపై శ్రీనివాస రామానుజన్ వేలాది సమీకరణలను రూపొందించారని, విద్యార్థుల్లో గణితం పట్ల భయాన్ని




పోగొట్టి వారిలో ఆసక్తిని పెంపొందించడానికి ఖిమాథ్స్ డేఖి ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. ఎటువంటి అధికారిక శిక్షణ లేకున్నా చిన్న వయసులోనే గణితంలో పట్టు సాధించి ప్రపంచ గణితశాస్త్ర మేధావుల్లో ఒకరిగా కీర్తించబడుతున్న శ్రీనివాస రామానుజన్ జీవితచరిత్రలోని ముఖ్యాంశాలు వివరిస్తూ స్ఫూర్తిదాయకులైన ఇలాంటి మేధోమూర్తులను విద్యార్థులు తమ రోల్ మోడల్ గా కలిగి ఉండాలని తెలిపారు. గణితం పట్ల ఆసక్తిని, అనురక్తిని పెంపొందించుకొని ఆత్మవిశ్వాసంతో జీవితంలో ఉత్తమ లక్ష్యాలను చేరుకోవాలని ఆయన అభిలషిస్తూ " గణితం యొక్క అందం దాని సరళత మరియు సంక్లిష్టత ఈ రెండింటిలోనూ ఉందని " పేర్కొన్న శ్రీనివాస రామానుజన్ కొటేషన్ లోని ఆంతర్యాన్ని వివరించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థలో ఏర్పాటు చేసిన వివిధ రకాల గణితశాస్త్ర సంబంధిత పోటీలలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు విద్యాసంస్థ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ తివారి బహుమతులు అందజేశారు.

# ఇల్లందు సుభాష్ నగర్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

ఇల్లందుఅర్బన్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:

ప్రపంచంలో ప్రతి కదలికా గణితంపైనే ఆధారపడి ఉంటుందని, గణితం లేని శాస్త్రంలో ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన మహనీయుడు శ్రీనివాస రామానుజన్ అని కొనియాడారు. ప్రతి విద్యార్థి రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకొని గణితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, కష్టపడి చదివి దేశాభివృద్ధికి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులకు గణిత అంశాలపై రంగవల్లి ముగ్గులు, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను



ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, కళ్యాణి సహా ఇతర ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# మసివాగు గ్రామంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**- పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య**

ఇల్లందు, డిసెంబర్ 23, ప్రభాతవార్త:



ఇల్లందు మండలం మసివాగు గ్రామ పంచాయతీలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఇరుముడి కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవోపేతంగా నిర్వహించారు. మసివాగు గ్రామ అయ్యప్ప మాలధారుల ప్రత్యేక ఆహ్వానం మేరకు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి చేరుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్యకు మాలధారులు, గ్రామస్తులు స్వాగతం పలికారు. అనంతరం జరిగిన మహా పడిపూజలో ఆయన పాల్గొని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆధ్యాత్మిక చింతన మనిషికి మానసిక ప్రశాంతతను ఇస్తుందని, అయ్యప్ప స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. పూజ ముగింపులో భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మసివాగు గ్రామ సర్పంచ్ మూడు సరస్వతి, కిన్నెర నర్సయ్య, చెన్నూరి శ్రీను, చెన్నూరి కృష్ణ, వెంకటపతి తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో అయ్యప్ప మాలధారులు, భక్తులు హాజరై గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపారు.

# అత్యుత్తమ ప్రతిభ కనపరచిన ఉత్తమ ఉద్యోగులు వీరే

ఇల్లందు అర్బన్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :



ఇల్లందు ఏరియా నుండి అత్యుత్తమ ప్రతిభ కనపరచిన ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారిని సోమవారం జియం కార్యాలయంలో ఏరియా జియం విసం కృష్ణయ్య ప్రకటించారు. ఈ సందర్భంగా జియం విసం కృష్ణయ్య మాట్లాడుతూ ఇల్లందు ఏరియా అధికారులకు, ఉద్యోగులకు మరియు యూనియన్ ప్రతినిధులకు సింగరేణి దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి ఇల్లందు ఏరియా నుండి కోయగూడెం మరియు జెకె ఒసి లో విధుల నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభను కనపరచిన అధికారులు మరియు ఉద్యోగులుగా ఏరియా హాస్పిటల్ నుంచి మెడికల్ సూపరింటెండెంట్ శ్రీమతి కుంభ శారద దేవి మరియు జెకె ఓపెన్ కాస్ట్ నుంచి సీనియర్ సర్వే అధికారి శ బానోత్ నాగేశ్వర రావు, యాస లక్ష్మి నర్సయ్య, సీనియర్ అస్సిసెంట్, మరియు కోయగూడెం ఓపెన్ కాస్ట్ నుండి గుగులోత్ రాజ్ కుమార్, జూనియర్ అస్సిసెంట్ ఎంపికైనట్లు గా జియం ప్రకటించారు. వీరిని సింగరేణి దినోత్సవం రోజు సన్మానించడం జరుగుతుందని అన్నారు.

# హైస్కూల్‌లో గణిత దినోత్సవ వేడుకలు

**అశ్వారావుపేట టౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:** గణిత మేధావి శ్రీనివాసరామానుజన్ జయంతి పురష్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో



జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమ వారం జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా రామానుజన్ చిత్రపటానికి పూలువేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం హెచ్‌ఎం పరుచూరి హరిత మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో గణితం ఎంతగా నేర్చుకుంటే భవిష్యత్‌లో అంతగా రాణించవచ్చేనని, అనన్య సామాన్యమైన గణిత శక్తితో గణిత మేధావి రామానుజన్ భారతదేశానికి గొప్పకీర్తిని తెచ్చిపెట్టారని అటువంటి వారి జీవితాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ క్రమంలో విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ, పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిఆర్‌పి ప్రభాకరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న మాజీ ఎంపిపి

**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:** మండలంలోని నారంవారిగూడెం కాలనీగ్రామ పంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కుప్పాల మంగ, ఉప సర్పంచ్ నాగ



రాంబాబుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పాల్గొన్నారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు వారిని అభినందించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకురాలు వగ్గెల పూజ, మాజీ వైస్‌ఎంపిపి చిట్లూరి ఫణీంద్ర, మందపాటి రాజమోహన్‌రెడ్డి, సత్యవరపు సంపూర్ణ, నక్క రాంబాబు, నారం రాధ, అమీర్, దుర్గారావు, ముత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌ఎస్‌ఎస్ సీతాకాల ప్రత్యేక శిబిరం ప్రారంభం

**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నారంవారిగూడెంలో అశ్వారావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఏడు రోజుల సీతాకాల ప్రత్యేక శిబిరం సోమవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అల్లు అనిత మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సేవా దృక్పదాన్ని అలవర్చాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. కావున మాకు గ్రామస్థులందరూ పూర్తి సహకారాలు అందించాలని కోరారు. సర్పంచ్ మనుగొండ నాగమణి మాట్లాడుతూ కళాశాల వారు ఈ కార్యక్రమానికి మా గ్రామాన్ని ఎంచుకోవడం చాలా సంతోషకరమన్నారు. కాగా మొదటి రోజు నారంవారిగూడెం గ్రామంలో విద్యార్థులు ప్రధాన రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్ల పొదలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ దేగల నర్సింహారావు, ఎపిఒ మానె శ్రీనివాసరావు, అధ్యాపకులు రాంబాబు, చాంద్‌పాషా, పంచాయతీ సెక్రటరీ రమేష్, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా దమ్మపేట పాలకవర్గ ప్రమాణ స్వీకారం

## శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త:** దమ్మపేట పంచాయతీ నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం సోమవారం ఘనంగా జరిగింది. కాంగ్రెస్ పార్టీ నుండి విజయం సాధించిన సర్పంచ్ పగడాల రమాదేవి, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీను ఇతర వార్డు





సభ్యులు గ్రామ పెద్దలు సమక్షాన ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొని కేక్ కట్ చేసి నూతన పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పంచాయతీ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని అన్నారు. అదే విధంగా మండలంలోని ముష్టిబండ, గండుగులపల్లి, తొట్టిపంపు, మందలపల్లి, జగ్గారం, బాలరాజుగూడెం, అంకంపాలెం, ఆర్లపెంట, పట్వారిగూడెం, రంగువారిగూడెం, మారప్పగూడెం పంచాయతీల కాంగ్రెస్ సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి సోయం ప్రసాద్, దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకులు ముళ్ళపూడి వెంకటేశ్వరావు తదిరులు పాల్గొన్నారు.

# పాతఅల్లిగూడెం సర్పంచ్‌ను సత్కరించిన జూపల్లి

**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పాత అల్లిగూడెం గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేసిన కుంజా శ్రీనివాస్‌ను కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సత్కరించారు. పంచాయతీ కార్యాలయానికి చేరుకొని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సుంకవల్లి వీరభద్రం, తుమ్మ రాంబాబు, నండ్ర రమేష్, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. పంచాయతీ ప్రజలకు రుణపడి ఉంటా: సంగం వెంకటమ్మప్రజా సేవ చేసేందుకు అవకాశం కల్పించిన గ్రామ పంచాయితీ ప్రజలకు రుణపడి ఉంటానని మల్లాయిగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన సంగం వెంకటమ్మ పేర్కొన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన ఆమె మాట్లాడుతూ పంచాయతీ ప్రజలకు ఎలాంటి పక్షపాతం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషిచేస్తానని అన్నారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పెద్దల సహకారంతో పంచాయతీని మరింత అభివృద్ధి చేసే దిశగా పనిచేస్తానని అన్నారు.








# ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

**దమ్మపేట రూరల్ డిసెంబర్ 22 ప్రభాతవార్త :** శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సోమవారం ఘనంగా గణిత దినోత్సవ వేడుకలను






నిర్వహించారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీరాముల శ్రీలత రామునిజనన్ చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాలికలకు, ముగ్గుల పోటీలను నిర్వహించారు. సీనియర్, జూనియర్,బాల బాలికలకు గణిత మేళా, క్విజ్ పోటీలు, సుడో గేమ్, గణిత ప్రాజెక్టుల ప్రదర్శన వంటి కార్యక్రమాలను నిర్వహించారు. తరగతుల వారీగా విద్యార్థిని, విద్యార్థుల ప్రదర్శనను పరీక్షి ంచి ఉత్తమ ప్రదర్శన కనబరిచి విద్యార్థిని ,విద్యార్థులకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయుడు ఎం. కృష్ణారావు, ఎ.శ్రీనివాసరావు, ఎస్ నరసింహారావు, ఎం మోహన్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్కెలగండిలో నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

**దమ్మపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పార్కెలగండి గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి సోమవారం పలువురు నాయకులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ కొమరం సుశీల, ఉప సర్పంచ్ యద్దిరాజు నాగరాజు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు, ములకలపల్లి మాజీ జెడ్పీటిసి సున్నం నాగమణి, మాజీ జెడ్పీటిసి పైడి వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావులు పాల్గొని సర్పంచ్, ఉప సర్పంచ్‌లను సాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్కెలగండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## గజ..గజ..గజ..ఇంత చలి ఎప్పుడూ లేదయ్యో

ఏన్కూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త

:విపరీతమైన చలికి జనం గజగజమంటున్నారు. వాతావరణంలో ఉష్ణోగ్రత త గ్గడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా విద్యార్థులు పాఠశా లకు వెళ్లేందుకు అవస్థలు పడుతున్నారు. మండలంలో చలి తీవ్రత ప్రజలను గజగజ వణికిస్తుంది. రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. గత పది ఏళ్ల రికార్డులను బద్దలు కొడుతూ.. చలితీవ్రత కొనసాగుతుంది. ఏది తా కినా చేతులు ముడుచుకుపోయి.. వణికిపోతున్నాయి. ఉదయం నిద్ర నుంచి లేవాలంటే.. చిన్న నుంచి పెద్దల వరకు బద్ధకంగా ఉంటుంది. మండలంలో రా త్రి అయింది అంటే చాలు.. అందరిా గజ గజ వణికి పోతున్నారు. ఉదయం సూర్యుడు నిండుగా వచ్చాకే.. బయటకు రావడానికి గ్రామస్తులు ఆసక్తి చూపె దుతున్నారు. ఎన్నడూ లేనంతగా ఇటీవల తక్కువఉష్ణోగ్రతలు నమోదవుతు న్నాయి. గత మూడు రోజులుగా ఉత్తరాది నుంచి వీస్తున్న శీతల గాలుల వల్ల ఈ పరిస్థితి నెలకొందని వాతావరణ శాఖ చెబుతుంది. వాతావరణ అంచనా ల ప్రకారం రానున్న కొన్ని రోజులు కూడా చలి తీవ్రత ఇదే విధంగా కొనసాగ నుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. అతి శీతల గాలులతో పాటు పొగ



మంచు పెరిగే అవకాశం ఉందంటూ వాతా వరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. దట్టమైన పొగ మంచు కారణంగా.. వే కువ జామునే ప్రయాణాలు చేసేవారు.. ముఖ్యంగా జాతీయ రహదారులపై వాహనాలలో ప్రయాణించేవారు అత్యంత జాగ్రత్త ఉండాలి. ఉదయం 9:00 గంటల వరకు ప్రయాణాలను వాయిదా వేసుకోవడం ఉత్తమము అని నిపు ణులు సూచిస్తున్నారు. ఉదయము 9:00 గంటలు దాటినా చలి తీవ్రత తగ్గ దం లేదు. రాత్రిపూట అయితే ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోతున్నాయి. సా యంత్రం 5:00 దాటిందంటే.. చాలు ఉష్ణోగ్రతలు అమాంతంగా పడిపోతున్నా యి. దట్టమైన పొగ మంచు చలిగాలులతో రహదారులపై జన సంచారం తగ్గి పోయింది. ద్విచక్ర వాహనదారులు.. రోజువారి కూలీలు శాలు వాలు.. స్వెటర్లు ధరించి బయటకు రావాల్సి వస్తుందని.. గ్రామాలలో చలి మంటలు



వేసుకొని చలిని తట్టుకుంటున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. చలి కాలంలో రోగనిరోధక శక్తి తక్కువగా ఉండే వృద్ధులు.. పిల్లల ఆరోగ్యం విషయములో మరింత జాగ్ర త్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. వీరికి శ్వాస కోశ సంబంధ వ్యాధు లు.. బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ల వల్ల గొంతు నొప్పి వచ్చే అవకాశం ఉంటుందని చె బుతున్నారు. ఇప్పటికే కీళ్ల నొప్పులు ఉన్నవారికి చలితీవ్రత పెరిగినప్పుడు అ వి మరింత ఎక్కువ అయ్యే ప్రమాదం ఉందని వారు చెప్పని దుస్తులు ధరించి తమ గది ఉష్ణోగ్రతను మరీ చల్లబడకుండా చూసు కోవాలంటున్నారు. ప్రతిరో జు గోరు వెచ్చని నీరు కనీసంమూడు.. నాలుగు లీటర్లు తాగాలని సూచిస్తు న్నారు. తాజాగా ఉండేనా భోజనము.. వెచ్చని సూపు తీసుకోవడం చాలా మంచిది. మసాలాలు తగ్గించి.. సమతుల ఆహారం తీను కోవడం ద్వారా రోగ నిరోధక శక్తిని పెంచుకోవచ్చుని సూచిస్తున్నారు. ఇంత తక్కువ ఉష్ణోగ్రత న మోదు అనేది గతంలో చూడలేదని స్థానికులు చెబుతున్నారు.




## నూతన సర్పంచులకు అభినందనలు

వైరా రూరల్ డిసెంబర్ 22 ప్రభాతవార్త



వైరా మండలంలో నూతనగా ఎన్నికైన సర్పంచుల ప్రమాణ స్వీకారానికి హాజరైన వారికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ మాజీ అధ్యక్షులు పువ్వాడ దుర్గాప్రసాద్ అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ నూతనంగా గ్రామ సర్పంచులు గా ఘన విజయం సాధించిన వారికి పాలకవర్గానికి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తూ రానున్న రోజుల్లో మీరంతా కష్టపడి గ్రామ అభివృద్ధి చేయాలని తద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావడమే కాకుండా మీరు కూడా మంచి పేరు సంపాదించాలని ప్రజా పాలనను ప్రజలకు చేరువ చేయాలని ఈ సందర్భంగా నూతనంగా సర్పంచులుగా విజయం సాధించిన వారికి పాలకవర్గానికి ప్రత్యేకమైన అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు... ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బొర్రా గంగారావు, వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సి రెడ్డి, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, ముదుముంతల గంగరాజు, వైరా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, వీరంశెట్టి సీతారాములు, వేముల రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు...

## కోలాహలమహోత్సవంలో... ప్రమాణ స్వీకారం

.. కొణిజర్ల డిసెంబర్ 22 ప్రభాత వార్త:

గ్రామపంచాయతీల్లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు, పాలక వర్గ సభ్యులైయిన ఉపసర్పంచులు, వార్డు సభ్యులు పదవీ ప్రమాణస్వీకార మహోత్సవం కొణిజర్ల మండలంలో సోమవారం పండుగ వాతావరణాన్ని తలపించేలా జరిగింది. మండల పరిధిలో ఉన్న మొత్తం 27 గ్రామ పంచాయతీల్లో ఏకగ్రీవాలతో కలిపి గెలుపొందిన మొత్తం 27 గురు సర్పంచులు 27 మంది ఉపసర్పంచులు, 254 మంది వార్డు సభ్యులు గెలుపొందినారు. వీరిలో సర్పంచులతో పాటు పాలక వర్గ సభ్యులైన ఉపసర్పంచులతో పాటు 237 మంది వార్డు సభ్యులు అందరు వారి వారి గ్రామ పంచాయతీల కార్యాలయాల్లో పండుగ వాతావరణంలో కొలహాలసంబరంగా ఆయా పంచాయతీల స్పెషల్ ఆఫీసర్లు, కార్యదర్శుల



సమక్షంలో మహోత్సవంగా పదవీ ప్రమాణం చేసినారు. అనంతరం ప్రమాణ పత్రంపై సంతకం చేసి, భాధ్యతలు చేపట్టినారు. మిగిలిన 17గురు వార్డు సభ్యులు వివిధ కారణాల చేత గైర్హాజర య్యారని తెలిపి, వీరికి మరలా రెండోసారి, లేక మూడోసారి హాజరైతే పదవీ ప్రమాణం చేయిస్తారని, లేనియెడల 90రోజులోపు హాజరు కాకపోతే వారు పదవి కోల్పోతారని స్థానిక ఇంచార్జి ఎంపీడీఓ ఆర్ ఉపేంద్రయ్య తెలిపారు. ఈ సందర్భంగా పదవీ భాధ్యతలు చేపట్టిన సర్పంచులు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఉన్న



సమస్యలపై తక్షణమే దృష్టి సారించి మెరుగైన ఆదర్శ గ్రామ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని హామీ తెలిపారు. వీరికి పలువురు ప్రముఖులు, నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు, శాలువాలతో సత్కారంచేసి, అభినందనశుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించినారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల పలు పార్టీలనాయకులు, ప్రజలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం కొన్ని గ్రామాల్లో బాణసంచా కాల్చి ఘనంగా విజయోత్స వ ర్యాలీలు ప్రశాంత వాతావరణంలో స్థానిక పోలీసు అధికారుల పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది.

## కాంగ్రెస్ నాయకుల అభినందనలు

వైరా రూరల్ డిసెంబర్ 22 ప్రభాతవార్త

వైరా మండలంలోని కొస్తాల గ్రామ లో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచ్ మంచాల విజయలక్ష్మి మరియు పాలక వర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ మాజీ చైర్మన్ సూత కాని జైపాల్, మిట్టపల్లి నాగి, దార్న శేఖర్, కట్ల సంతోష్, కట్ల నాగరాజు, ఆత్మ కమిటీ డైరెక్టర్ జాలాది రామకృష్ణ, బండారు తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా సర్పంచుల ప్రమాణ స్వీకారం

వైరా రూరల్ డిసెంబర్ 22 ప్రభాతవార్త

గ్రామపంచాయతీ సర్పంచ్ అయిన సభ్యుడైన అనే నేను అంటూ సోమవారం పల్లె పల్లెల్లో పాలకవర్గాలు కొలువుదీరాయి. ఖానాపురం రెబ్బవరం పుణ్యపురం అష్టగుర్తి పాలడుగు ముసలమడుగు కొండకుడిమ గన్నవరం గోవిందాపురం సిరిపురం లింగన్నపాలెం తాటిపూడి గొల్లపూడి స్టేజి పినపాక స్నానాల లక్ష్మీపురం గరికపాడు విప్పలమడక నారపనేని పల్లి గొల్లెనపాడు వల్లాపురం కొస్తాల దాచాపురం వైరా మండలంలోని 22 గ్రామపంచాయతీల్లో ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచులు ఉపసర్పంచ్ వార్డు మెంబర్లు సోమవారం వారి వారి గ్రామపంచాయతీలో సర్పంచుల ప్రత్యేక అధికారుల సమక్షంలో ఉదయం 10:30 గంటలకు ప్రజల ఎదుట సర్పంచి అను నేను అంటూ ప్రమాణస్వీకారం చేశారు ప్రమాణ స్వీకారం ఇలా .2024 ఫిబ్రవరి 1తో పాత పాలకవర్గాలు పదవి కాలం ముగిసింది ప్రత్యేక అధికారులు 20 నెలల పాటు ఇన్చార్జిగా వ్యవహరించారు. ఇటీవల ఎన్నికల్లో కొత్తగా గెలుపొందిన సర్పంచులు సోమవారం ఆయా పంచాయితీల్లో ప్రమాణ స్వీకారం చేశారు. పంచాయతీ కార్యదర్శి ఎన్నికల ఫలితాలు ధ్రువపత్రం (ఫారం 15) రిటర్నింగ్ అధికారి నుంచి అందుకుని ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తారు సర్పంచులు ఉప సర్పంచులు వార్డు సభ్యులతో ప్రత్యేక అధికారులు ప్రమాణ స్వీకారం చేయిస్తారు ఒక్కో ప్రత్యేక అధికారికి ఒకటికి మించి బాధ్యతలు ఉంటే పంచాయతీ కార్యదర్శులు చేయి స్తారు అవసరం చోట ఉపాధ్యాయులను నియమించారు . ప్రమాణ స్వీకా రం అనంతరం ప్రమాణ పత్రంపై నూతన సర్పంచులు సంతకం చేశారు. బడ్జెట్ ఆమోదం అభివృద్ధి పనులు రోడ్డు నీటి సరఫరా ఆరోగ్య విద్య వీధి దీపాలు పారిశుద్ధం పర్యవేక్షణ అదేవిధంగా గ్రామ అభివృద్ధి ఉపాధి హామీ స్వచ్ఛభారత వంటి కేంద్ర రాష్ట్ర పథకాలు అమలు చేయాల్సిన బాధ్యత వీరిపైనే ఉంటుంది పంచాయతీ ఆర్థిక నిర్వహణ లాభనష్టాలు రిపోర్టులో సమర్పించాలి . ఎన్నికల తర్వాత 15 రోజుల్లో తొలి గ్రామ సభ నిర్వహించాలి 15 ఆర్థిక సంఘం నిధులు రాబట్టుకునేలా చర్యలు చేపట్టాలి అనే కార్యక్రమం పై ప్రమాణ స్వీకారం రోజు తొలి రోజు గ్రామ అభివృద్ధిపై చర్చ కొనసాగించారు.

## శ్రీరామగిరి ఎన్నికల కౌంటింగ్ లో జరిగినా అవకతవకలపై విచారణ చేపట్టాలి

ఏన్కూరు, డిసెంబర్ 22, ప్రభాత వార

:మండల పరిధిలోని శ్రీరామగిరి గ్రామపంచాయతీలో 17వ తేదీ జరిగిన మూ డోవ విడత సర్పంచ్ ఎన్నికల కౌంటింగ్ లో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో నిలబడ్డ బండ్ల అంజమ్మ కోరారు ఏన్కూరు ప్రధాన సెంటర్ నుండి బండ్ల అంజమ్మ.. తన మద్దతుదారులతో కలిసి ర్యాలీగా బయలుదేరి మండల ప్రజా పరిషత్ కార్యాలయం.. తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వ హించి.. తహసిల్దార్ కార్యాలయం నందు నినాదాలు చేస్తూ తహసిల్దార్ శేషగిరిరావుకు ఎన్నికల కౌంటింగ్ లో జరిగి న అవకతవకలపై విచారణ చేపట్టాలని వినతి పత్రాన్ని అందజేశారు. అంజమ్మ మాట్లాడుతూ..శ్రీ రామగిరి గ్రామ పంచాయతీ ఎన్ని కలలో కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేశానని.. కౌంటింగ్ ప్ర క్రియలో అధికారులు కావాలని చాలా ఆ లస్యం చేశారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మా గ్రామ పంచాయతీలో 8.వార్డులు ఉండగా.. అందులో ఐదు వార్డులు కాంగ్రెస్ పార్టీ గెలిచిందని.. మిగిలిన



మూడు వార్డులు మాత్రమే బిఆ ర్ఎస్ పార్టీ గెలిచిందని.. వార్డుల ప్రకారం మెజార్టీ చూస్తే 114 ఉండగా.. బిఆర్ ఎస్ పార్టీకి 69 మాత్రమే ఉన్నాయని.. చెల్లని ఓట్లు 27ఉన్నాయి ఆమె అన్నా రు. కౌంటింగ్ సమయంలో రెండుసార్లు కరెంటు పోయిందని.. నాకు కౌంటింగ్ సమ యంలో ఎన్నికల ఏజెంట్ చివర మూడు వార్డులు ఉండగానే.. బిఆర్ఎస్ ఏజెంటు టీ బ్రేక్ చెప్పగానే ఆర్.ఓ టీబ్రేక్ ఇచ్చారని అప్పుడే మాకు అనుమా నం కలిగిందన్నారు. దాని వలన కౌంటింగ్ ప్రక్రియ చాలా ఆలస్య మైందన్నారు. రెండోసారి కరెంటు పోయి రాగానే నేను ఏడు ఓట్ల తేడాతో ఓడి పోయానని అధికారులు చెప్పడం జరిగిం దని.. కానీ నేను మళ్లీ రీ కౌంటింగ్ చే యమని ఆర్.ఓ వద్ద మొరపెట్టుకున్నా గాని ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. మేము 5 గంటల లోపు మాత్రమే చేస్తామని.. ఏడు గంటల సమయంలో మేము

చేయమని.. మీరు బయటకు వెళ్లాలంటే తప్పని సరిగా సంతకం చేయాలని నాపై ఒత్తిడి చేసి సంతకం చేయించారన్నారు. గతంలో మా గ్రామపంచాయతీలో జరిగిన ఓట్ల లెక్కింపు నాలుగు గంటల వ రకు ఫలితాలు వచ్చేవని.. కానీ ఈసారి జరిగిన ఎన్నికల కౌంటింగ్ 8:00 గంట ల వరకు లేట్ చేసి కావాలనే మాకు అన్యాయం చేశారని ఆమె ఆవేదన వ్యక్త ్తంచేశారు. ఏ వార్డులో ఎంత కౌంటింగ్ జరిగిందో కూడా చెప్పలేద ని.. మాకౌంటిం గ్ కూడా అధికారులు చెప్పలే దని.. మాకు ఎటువంటి ఆధారం కూడా ఇవ్వలే దని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు అన్యాయం జరిగిందని.. జిల్లా కలెక్టర్ కు.. ఉన్నత అధికారులకు మెమోరాండం అందజేస్తామని, జిల్లా అధికారులు తనకు న్యాయం చేసే విధంగా రీకౌంటింగ్ జరపాలని కోరిం ది. ఈ కార్యక్రమం లో తాళ్లూరి శ్రీనివాసరావు, తాళ్లూరి నవీన్, శివ కుమార్, రా మకృష్ణ, కంటేపూడి తిరపయ్య, రాయల దిలీప్, రాంబాబు, కొమ్మ శర వమ్మ, రంగా, నరసింహారావు, మహేష్, రేగళ్ల వెంకీ, అభిరామ్, హరినివాస్, కురం వెం కయ్య, వరస మల్లేష్, సత్యం, జారా కృష్ణవేణి, సుమలత, పెనక కోటమ్మ పాల్గొన్నారు.

# పంచాయతీల్లో కొలువుదీరిన నూతన పాలకవర్గం...

**- ప్రమాణ స్వీకారం చేసిన నూతన సర్పంచులు...**

**- పలు పంచాయతీల్లో హాజరైన ఎమ్మెల్యే...**

**సత్తుపల్లి డిసెంబర్ 22 ప్రభాతవార్త :**



గ్రామపంచాయతీ కార్యాలయాల్లోనూతన నూతనంగా ఎన్నికైన సర్పంచులు వార్డు సభ్యులతో గ్రామపంచాయతీ కార్యాలయాలు కళకళలాడాయి. ఈనెల 17వ తారీఖున జరిగిన స్థానిక సంస్థల సర్పంచులు వార్డ్ నెంబర్ లో ఎన్నికల్లో గెలుపొందిన ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు వార్డ్ నెంబర్లు అయ గ్రామపంచాయతీ కార్యదర్శులు ఆధ్వర్యంలో సర్పంచులు ప్రమాణ స్వీకారం చేసి కార్యాలయాల్లో కొలువుదీరారు. రెండేళ్ల నుంచి పాలకవర్గం లేక బోసిపోయి ఉన్న పంచాయతీ కార్యాలయాలు నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారంతో కార్యాలయాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

**- హాజరైన ఎమ్మెల్యే...**


మండలంలోని కిష్టారం గ్రామపంచాయతీ సర్పంచ్ నరుకుల్ల రాజేశ్వరి అప్పారావు, పాలకవర్గంసే సెక్రెటరీ రమణ చే రేజర్ల గ్రామపంచాయతీ సర్పంచి భీమిరెడ్డి అరుణ, కొత్తూరు గ్రామపంచాయతీ సర్పంచ్ అయినంపూడి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ ఎం రామ్మోహన్ రెడ్డి, తదితర పంచాయతీల్లో,ఏంసూరు మండలం యంసూరు సర్పంచ్ ఫక్రుద్దీన్ పాలకవర్గం సభ్యులు ప్రమాణ స్వీకారోత్సవానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ హాజరయ్యారు.


**- ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచులు...**

గంగారం గ్రామపంచాయతీ కాకర్ల రేవతి పాలకవర్గం చే సెక్రెటరీ ఎం రవి, కిష్టారం గ్రామపంచాయతీ సర్పంచ్ నరుకుల్లా రాజేశ్వరి అప్పారావు,



సెక్రటరీ రమణ ,రేజర్ల గ్రామపంచాయతీ సర్పంచ్ భీమిరెడ్డి అరుణ చే సెక్రెటరీ కె శ్రీరామ్ కుమార్, సదాశివుని పాలెం సర్పంచ్ చాట్లదుర్గ పాలకవర్గం సేక్రేటరీ వి రామకృష్ణ సే, తుంబూరు పంచాయతీ సర్పంచ్ కూసం పూడి వీరబాబు చే కార్యదర్శి ఎస్ నవీన్ , పాకల గూడెం సర్పంచ్ ఉప సర్పంచ్లు ధరావత్ సునీత, చిన్న శెట్టి మాధవరావు, లాసే గ్రామపంచాయతీ లలో సర్పంచులు వార్డ్ సభ్యులను అయగ్రామ కార్యదర్శులు సే ప్రమాణస్వీకారాలు చేయించారు. బుగ్గపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ బొడ్డు రోజా లక్ష్మి ్మ శివ పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరయ్యారు.







## ఆరోపణలు రుజువు చేస్తే రాజకీయాల నుండితప్పుకుంటాం...

**- మీ అక్రమ దందాలు నిరూపిస్తాం.. మీరు రాజకీయాల నుండి శాశ్వతంగా తప్పుకుంటారా..**

**- మాజీ ఎమ్మెల్యే సండ్రకు సవాల్ విసిరిన ఎమ్మెల్యే..**

**సత్తుపల్లి డిసెంబర్ 22 ప్రభాతవార్త :**



సత్తుపల్లి నియోజకవర్గంలో మీ పాలనలో చేసిన అవినీతి అక్రమాలు మట్టి దందా, కోడిపందాలు, క్రికెట్ బెట్టింగు ఇసుక మాఫియా, పేకాట లాంటి ఆగడాలు మితిమీరటంతో ప్రజలు జనరల్ ఎన్నికల్లో స్థానిక సంస్థలు ఎన్నికల్లో సైతం బుద్ధి చెప్పారని ఇంకా మతిభ్రమించి పారదర్శకమైన పాలన అందిస్తున్న మాపై నీతిమాలిన ఆరోపణలు చేయటం పద్ధతి కాదని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సవాల్ విసిరారు. మీరు మాఫియా ముఠాను పక్కన పెట్టుకొనిచేసిన అక్రమాలు అవినీతి వీడియోలు ఆడియోలతో సహా ఆధారాలు మా దగ్గర ఉన్నాయని నిరూపిస్తాం మీరు రాజకీయాలనుంచి శాశ్వతంగా తప్పుకుంటారని ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ , మాజీ ఎమ్మెల్యే సండ్రకు హెచ్చరికలు జారీ చేశారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండేళ్ల నుంచి సత్తుపల్లి ప్రాంత ప్రజలకు కనిపించని సండ్ర మరల ఏ మొహం పెట్టుకొని సత్తుపల్లి కి కొచ్చి లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆమె అన్నారు. అవినీతి అక్రమాలు అంటూ ఆరోపణలు చేస్తున్న సండ్ర వెంకట వీరయ్య నిరూపిస్తే తాము రాజకీయాలను తప్పుకుంటామని, మరి మేము నిరూపిస్తాం మీరు రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటారని సండ్రకు సవాలు విసిరారు. నియోజకవర్గంలో రెబల్ అభ్యర్థుల్ని తాము ఫోన్లు చేసి పిలవలేదని వారే వచ్చి కలుస్తున్నారని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్అన్నారు. బిఆర్ఎస్ లో గెలిచిన సర్పంచులు సైతం మాకు టచ్ లో ఉన్నారని మేము ఓకేఅంటే మీ సర్పంచులు మొత్తం ఖాళీ అయిమా వైపుకు వచ్చేలా ఉన్నారని ఈ సందర్భంగా దయానంద్ గుర్తు చేశారు. మీరు చేసే అవినీతి అక్రమాలు ప్రజలు గుర్తించి ఎన్నికల్లో మిమ్మల్ని తిరస్కరించారని అయినా మీకు పదవి లేదని మతిభ్రమించి మాట్లాడుతున్నారని పద్ధతి మార్చుకోకపోతే ప్రజల నుంచి ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని డాక్టర్ దయానంద్ ఆరోపించారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, గాదే చెన్నారావు, దొడ్డ శ్రీనివాసరావు, కమలపాషా, తదితరులు హాజరైయ్యారు.

## గీతాంజలిలో ఘనంగా గణితదినోత్సవ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 22 ప్రభాతవార్త:** ఖమ్మం పట్టణం శ్రీనివాస్ నగర్ లో ఉన్న గీతాంజలి విద్యానికేతన్ లో గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పాఠశాల కరెస్పాండెంట్ టి.వి అప్పారావు, డైరెక్టర్లు టి.పద్మ, టి. అరుణ్ లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ వేడుకలలో విద్యార్థులు గణిత నమూనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, అధ్యాపక



బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన ఎమ్మెల్యే...

**సత్తుపల్లి డిసెంబర్ 22 ప్రభాతవార్త :**



సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో నిరుపేదలకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకోవటంతో ఇళ్ళను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ సోమవారం ప్రారంభించారు. మున్సిపాలిటీలోని 13వ వార్డులో నిరుపేదలైన లబ్ధిదారులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు సకాలంలో నిర్మించుకున్నందుకు లబ్ధిదారులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమఆనందబాబు, డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్లకృష్ణయ్య, మానుకోట ప్రసాద్, అనిల్, జమలయ్య, డీఎన్ చారి, రాజు తదితరులు హాజరయ్యారు.

## నేడు సత్తుపల్లి కి ఉప ముఖ్యమంత్రి బట్టి రాక..

**సత్తుపల్లి డిసెంబర్ 22 ప్రభాతవార్త :**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సత్తుపల్లిలో మంగళవారం పర్యటించనున్నారు. సత్తుపల్లి కిష్టారం గ్రామాల మధ్య జే వి ఆర్ ఓసి వద్ద నూతనంగా నిర్మించిన సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయాన్ని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రారంభించనున్నారు. అనంతరం సాయంత్రం నాలుగున్నర గంటలకు విలేకరులతో సమావేశం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు తెలిపారు.

## సైన్స్ ఫెయిర్ లో న్యూఇరా విద్యార్థుల ప్రభంజనం

**ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 22, ప్రభాతవార్త:** బాల విజ్ఞాన ప్రదర్శన సైన్స్ ఫెయిర్ లో న్యూ ఇరా హైస్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభను కనబరిచారు. ఈ విజ్ఞాన ప్రదర్శనలో స్టెమ్ ఫర్ వికసిత్ ఆత్మనిర్భర్ భారత్ అనే ప్రధాన అంశంపై విద్యార్థులు వినూత్నమైన శాస్త్రీయ నమూనాలను ప్రదర్శించారు. ఇన్స్పైర్ విభాగంలో ప్రదర్శనకు 100 వర్కింగ్ మోడల్స్ ఎంపిక కాగా రాష్ట్రస్థానికి 10 మోడల్స్ని ఎంపిక చేసి పంపుతున్నారు. అందులో మూడు న్యూఇరా విద్యార్థులు రూపొందించినవే అవడం గమనార్హం. అలాగే సైన్స్ఫేర్ లో 743 ఎగ్జిబిట్స్నుండి ఏడు సబ్జెక్ట్స్ లో జూనియర్ విభాగంలో మొదటి స్థానం, సినియర్ విభాగంలో రెండు మొదటి స్థానాలు ఒకటి రెండవ స్థానాలలో న్యూఇరా విద్యాసంస్థల విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్ట్స్ ఉన్నాయి. ఇన్స్పైర్ ప్రాజెక్ట్ విభాగంలో అక్షయ మల్టీ పర్పస్ ఆటోమేటిక్ ఇరిగేషన్ సిస్టమ్, జైత్ర మాణిక్యం రూపొందించిన నదుల చుట్టూ లీవీస్ నిర్మాణం, పి. రితిక రూపొందించిన వైర్లెస్ ఎలక్ట్రిసిటీ సిస్టమ్ రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం గర్వకారణంగా నిలిచింది. విజయం సాధించిన విద్యార్థులను న్యూఇరా విద్యాసంస్థల చైర్మన్ ఐ.వి.రమణారావు , డైరెక్టర్ డాక్టర్ పి. భూమేశ్వరరావు విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.



# కొలువు తీరిన కొత్త పాలకవర్గాలు

### అట్టహాసంగా విజేతలైన సర్పంచ్ లు మద్దతుదారులతో ర్యాలీలు

### బాణాసంచా కాల్చుతూ రాజకీయ పార్టీల శ్రేణులు ఆనందోత్సవాలు

*నేలకొండపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త:*



నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ పాలవర్గాలు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నేలకొండపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన శీలం వెంకటలక్షి ్మ తమ పార్టీ శ్రేణులతో గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు డీజే సౌండ్ సిస్టంతో బాణాసంచా కాల్చుతూ ఆనందోత్స వాలతో నినాదాలు చేశారు. బోదులబండ గ్రామంలో జరిగిన గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత



పాల్గొన్నారు. ఆ గ్రామ సర్పంచ్ కట్టెకోల నాగార్జున తో పాటు వార్డు సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు. మండలం లోని 32 గ్రామ పంచాయతీలలో సర్పంచ్ లు, వార్డు సభ్యులు ప్రమాణాస్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా పంచాయతీలలో స్పెషల్ ఆఫీసర్లు, పలు చోట్ల పంచాయతీ కార్యదర్శులు సభ్యులతో ప్రమాణాస్వీకారం చేయించారు. కోనాయిగూడెం పంచాయతీ ప్రమాణ స్వీకారం కార్యక్రమం కు కాంగ్రెస్ కు చెందిన వార్డు సభ్యులు గైర్హాజర్ అయ్యారు. గ్రామాలలో జరిగిన నూతన పాలకవర్గాల ప్రమాణ స్వీకార మహోత్స వాలు సందడిని నెలకొల్పాయి. పంచాయతీ పాలకవర్గాలు ప్రమాణ స్వీకారం మహోత్స వం అనంతరం పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఆ తర్వాత పంచాయతీ పాలకవర్గాల తొలి సమావేశంలను నిర్వహించారు.





# పాలకులు ఉంటేనే పరిపాలన బాగుంటుంది

### పంచాయతీ చట్టాలను అమలు చేస్తూ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి

### జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత వెల్లడి

*నేలకొండపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త:*

పంచాయతీలకు పాలకులు ఉంటేనే బాగుంటుందని జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) పి.ఆశాలత వెల్లడించారు. సోమవారం బోదులబండ గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఆమె పాల్గొని నూతన సర్పంచ్ కట్టెకోల నాగార్జున, వార్డు సభ్యులతో ఆమె ప్రమాణ స్వీకారం చేయించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన తొలి సమావేశంలో డిపిఓ ఆశాలత మాట్లాడుతూ జిల్లాలో ఒక్క పంచాయతీ మినహా 576 పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించినట్లు చెప్పారు. సోమవారం నుంచి కొత్త పాలకవర్గాలు పాలన ప్రారంభమవుతుందని అన్నారు. కొత్త పాలకవర్గాలు పంచాయతీ రాజ్ చట్టం ను అమలు చేస్తూ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని చెప్పారు. నూతన సర్పంచ్ లు నిస్వార్థంగా పని చేయాలని ఆమె అన్నారు. సచివాలయం తరహాలోనే పాలన ఆదర్శంగా సాగాలని చెప్పారు. ప్రతీ పని కి పంచాయతీ తీర్మానాలు తప్పనిసరిగా చేసుకోవాలని అన్నారు. పంచాయతీలు అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం నుంచి వచ్చే నిధులే కాకుండా పన్నులు చాలా అవసరం అన్నారు. అందుకే జిల్లాలో పన్నుల వసూళ్ల కు ప్రత్యేక కార్యచరణను రూపోందించనున్నట్లు తెలిపారు. పంచాయతీ లలో పని చేసే మల్టీఫర్పస్ వర్కర్స్ విషయంలో పాలకులు ఇష్టం లేని వారిని తొలిగించే చర్యలకు పాల్పడుతున్నారనే ప్రచారంను ఆమె ఖండించారు. అలాంటివి ఏమీ ఉండవని, మల్టీఫర్పస్ వర్కర్స్ తో సమన్వయం చేసి పనులు చేయించుకోవాలని ఆమె చెప్పారు. జిల్లాలోని నూతన పాలకవర్గాలకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, సర్పంచ్ కట్టెకోల నాగార్జున్, ఉప సర్పంచ్ స్వాతి, వార్డు సభ్యులు చింతలపాటి భాస్కరరావు, మణేమ్మ, సర్వేష్, గండారపు ఉపేంద్రమ్మ, కట్టెకోల పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



# పండుగలా ప్రమాణస్వీకార మహోత్సవం..

### పంచాయతీల్లో కొలువుదీరిన పాలకవర్గాలు

### అభివృద్ధే ధ్యేయంగా పాలన సాగిస్తామని ప్రతిన

### ప్రతిఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

### ప్రమాణస్వీకారం అనంతరం నూతన సర్పంచులు

*కూసుమంచి, డిసెంబర్22 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలంలోని గ్రామాలలో సోమవారం పండుగను తలపించేలా పంచాయతీలలో పాలకవర్గాల ప్రమాణస్వీకార మహోత్స వం జరిగింది. ఈ కార్యక్రమాలతో పంచాయతీ కార్యాలయాలు గ్రామస్తులతో కిటకిటలాడాయి. అధికారులు గెలిచిన ప్రజాప్రతినిధులతో ప్రమాణ స్వీకారం చేయించారు. దీంతో మండలంలోని అన్ని పంచాయతీలలో నూతన పాలకవర్గాలు పరిపాలన పగ్గాలను చేపట్టాయి. ఆ సందర్భంగా పలు గ్రామాలలో సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణస్వీకారోత్స వ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ లు తుంబూరి దయాకర్ రెడ్డి, భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి హాజరై మాట్లాడారు. పంచాయతీలకు పాలకులు ఉంటేనే బాగుంటుందని ఆయన అన్నారు. కూసుమంచి, గోరీలపాడుతండా, ధర్మతండా తదితర గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఆయన ప్రత్యక్షంగా పాల్గొని నూతన సర్పంచ్, వార్డు సభ్యులకు పలు సూచనలు చేశారు. కొత్త పాలకవర్గాలు పంచాయతీ రాజ్ చట్టంను అమలు చేస్తూ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని చెప్పారు. నూతన సర్పంచ్ లు నిస్వార్థంగా పని చేయాలని అన్నారు. సచివాలయం తరహాలోనే పాలన ఆదర్శంగా సాగాలని చెప్పారు. ప్రతీ పనికి పంచాయతీ తీర్మానాలు తప్పనిసరిగా చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవతో పంచాయతీలకు నిధులు అందజేసే బాధ్యత తీసుకోనున్నట్లు తెలిపారు. మంత్రి మాట వమ్ము చేయకుండా పారదర్శకంగా పాలన సాగించాలని, జిల్లాలో ఆదర్శ పంచాయతీలుగా నిలవాలని ఆకాంక్షి ంచారు.






# రూరల్ లో కొలువుదీరిన పాలకవర్గాలు....

### ముగిసిన స్పెషలాఫీసర్ల పాలన...

### అట్టహాసంగా సర్పంచ్ ల ప్రమాణ స్వీకారోత్సవాలు...

*ఏదులాపురం మున్సిపాలిటీ ప్రభాతవార్త*

గ్రామ పంచాయతీ పాలన బాధ్యతల నుండి స్పెషల్ ఆఫీసర్లు తప్పుకున్నారు. ఈ స్థానంలో స్థానిక సంస్థల్లో ఇటీవల విజయం సాధించిన పంచాయతీ పాలక వర్గాలు బాధ్యతలు చేపట్టాయి.మండలంలో మొత్తం 21 గ్రామ పంచాయతీలలో నూతన పాలక వర్గాలు సోమవారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా నూతసర్పంచ్ లు,వార్డు మెంబర్లతో స్పెషల్ ఆఫీసర్లు ప్రమాణ స్వీకారం చేయించి నూతన బాధ్యతలు అప్పగించారు.నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులు గ్రామాల్లో ఊరేగింపు,ర్యాలీగా పంచాయతీ కార్యాలయానికి చేరుకుని ప్రమాణ స్వీకరాలు చేయడం జరిగింది.మండలంలో మొత్తం 21 గ్రామ పంచాయతీలు ఆరెకోడు సర్పంచ్ గా అరెంపుల రమాదేవి,ఆరెకోడు తండా సర్పంచ్ గా గుగులోత్ మంగమ్మ,ఆరెంపుల సర్పంచ్ గా బండి సతీష్,చింతపల్లి సర్పంచ్ గా ఆరెంపులు మరియమ్మ,దారేడు సర్పంచ్ గా బత్తుల వెంకటేశ్వర్లు,గోళ్ళపాడు సర్పంచ్ గా గుండు శ్రావణి, గూడురుపాడు.సర్పంచ్ గా పుచ్చకాయల శ్రీదేవి,కాచిరాజుగూడెం సర్పంచ్ గా మాలోతు హరి,కామంచికల్ సర్పంచ్ గా బొప్పి ప్రభాకర్రావు,కస్నాతండా సర్పంచ్ గా బానోత్ పాపా,కొండాపురం సర్పంచ్ గా దాసరి పద్మ,మంగళగూడెం సర్పంచ్ గా మేకల సత్యనారాయణ,ఎం. వెంకటాయపాలెం సర్పంచ్ గా వేగినాటి విజయ్ కుమార్,పడమటి తండా సర్పంచ్ గా బోడా భీమా నాయక్,పల్లెగూడెం సర్పంచ్ గా చూడురు సృజన,పోలేపల్లి సర్పంచ్గా బత్తిని మహేష్, పోలిశెట్టిగూడెం సర్పంచ్ గా కళ్లెం జాన్ రెడ్డి,పొన్నెకల్ సర్పంచ్ గా కోటి శ్రీనివాస్ రావు,తల్లంపాడు సర్పంచ్ గా కుమ్మరి అంబేద్కర్,తనగంపాడు సర్పంచ్ గా జర్పుల అశ్విని,తీర్థాల సర్పంచ్ గా భూక్యా శైలజ లు సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా నూతన పాలక వర్గానికి ఆయా గ్రామాల్లోని రాజకీయ పార్టీల ముఖ్య నేతలు అభినందనలు తెలిపారు.అట్టహాసంగా సీపీఎం సర్పంచుల ప్రమాణ స్వీకారం...మండలంలోని నాలుగు గ్రామాల్లో పోటీ చేసిన సీపీఎం అభ్యర్థులు నాలుగు గ్రామాల్లో అఖండ మెజారిటీతో విజయ దుందుభి మోగించారు.ఈ సందర్భంగా మండలంలోని పొన్నెకల్,ఎం.వెంకటాయపాలెం,కాచిరాజు గూడెం,అరేకోడు గ్రామాల సర్పంచులు సోమవారం సీపీఎం శ్రేణులతో కలిసి అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు.ఎర్ర చీరలు,ఎర్ర చొక్కాలు ధరించి డప్పు నృత్యాలతో గ్రామపంచాయతీ కార్యాలయాలకు చేరుకొని ప్రజలకు నిస్వార్థంగా సేవ చేస్తామని ప్రమాణం చేశారు.ఈ సందర్భంగా కాచిరాజు గూడెం సర్పంచ్ మాలోత్ హరి ప్రమాణ స్వీకారానికి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.విక్రమ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. నిష్పక్షపాతంగా పాలన అందించాలని సర్పంచ్ కు సూచించారు.నూతన పాలకవర్గానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు నంద్ర ప్రసాద్,మండల నాయకులు తుమ్మల సురేష్,పీ.మోహన్ రావు, నందిగామ కృష్ణ,పి.సంగయ్య,పొన్నం వెంకట రమణ,మోహన్ రావు,మధు, సత్యనారాయణ తదితర మండల,గ్రామ నాయకులు హాజరయ్యారు.





# అత్యవసర సమయాల్లో అప్రమత్తత ద్వారా నష్టాలను నివారించవచ్చు

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**విపత్తుల సమయంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్**



**బూర్గంపహాడ్, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

విపత్తుల సమయంలో సమర్థవంతమైన స్పందన కోసం విస్తృత స్థాయి మాక్ డ్రిల్ విజయవంతంగా నిర్వహించబడిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన మా డ్రిల్ లో ప్రత్యక్షంగా పాల్గొని, ఐడీఓసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ (నివీది) ద్వారా అన్నిశాఖల చర్యలను పర్యవేక్షి ంచారు. మాక్ డ్రిల్‌ను ఫైర్ శాఖ అధికారి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో, అబ్జర్వర్‌గా ఎన్‌డీఆర్‌ఎఫ్ కమాండర్ సుఖేందర్ దత్ పర్యవేక్షణలో నిర్వహించారు .క్షేత్ర స్థాయిలో ఈ మాక్ డ్రిల్ బూర్గంపాడు మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీలోని వరద ప్రభావిత ప్రాంతంలో జరిగింది. ఇందులో ప్రజలను సురక్షి తంగా రక్షి ంచడం, లైఫ్ జాకెట్లు, బోట్లు ఉపయోగించి వారిని పునరావాస కేంద్రాలకు తరలించడం, అవసరమైన వైద్య సేవలు, త్రాగునీరు, భోజనం, తాత్కాలిక నివాసం వంటి సేవలను డెమో రూపంలో ప్రదర్శించడం జరిగింది. వివిధ శాఖల అధికారులు సిబ్బందితో కలిసి ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి, క్షేత్రస్థాయిలో సేవలను బాధితులకు అందించడం, ఫైర్, ఇరిగేషన్, గజ యితగాళ్ల పాత్రను, వారు చేపట్టే అత్యవసర చర్యలను ప్రాక్టికల్‌గా ప్రదర్శించారు .పునరావాస కేంద్రాల్లో బాధితులకు త్రాగునీరు, భోజనం, అత్యవసర వైద్య సేవలు, మందుల పంపిణీ వంటి కార్యక్రమాలను డెమో రూపంలో చూపించారు. అలాగే, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాల ద్వారా బాధితులకు తక్షణ వైద్య సేవలు అందించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ సిబ్బంది (ఈఎమ్ సి) రెవెన్యూ సిబ్బంది కూడా పాల్గొని, బాధితులకు అవసరమైన ఏర్పాట్లు , సహాయ సేవలను సమన్వయంతో అందించారు. అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అత్యవసర సమయంలో అప్రమత్తత ద్వారా నష్టాలను నివారించవచ్చని, యువత, విద్యార్థులు, శాఖల అధికారులు సమన్వయంతో చురుగ్గా పాల్గొనాలి అని చెప్పారు. ఎన్‌సిసి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, అత్యవసర పరిస్థితుల్లో వారు ఏ విధంగా స్పందించాలో, ఎలాంటి చర్యలు చేపడతారో తెలుసుకున్నారు. మాక్ డ్రిల్ ద్వారా జిల్లా యంత్రాంగం అత్యవసర పరిస్థితులలో సమన్వయంతో, క్రమశిక్షణతో పనిచేయగల సామర్థ్యాన్ని ప్రదర్శించిందని, భవిష్యత్తులో సంభవించే ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కోవడానికి ఇలాంటి మాక్ డ్రిల్‌లు కీలకమని కలెక్టర్ తెలిపారు. విపత్తుల సమయంలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ విపత్తుల సమయంలో అన్ని బృందాలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ అన్నారు. ఆధ్యాత్మిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించాలి అని తెలిపారు. ప్రతి సంవత్సరం వరదలు సంభవించే బూర్గంపహాడ్ లాంటి ప్రాంతాల్లో ఇటువంటి మాక్ డ్రిల్ నిర్వహించడం ద్వారా ప్రజల్లో, అధికారుల్లో విశ్వాసం పెరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ సింగ్, పోలీస్ శాఖ సిబ్బంది, ఎన్ డి ఆర్ ఎఫ్ అధికారి, సీనయ్య, డిడిఆర్‌ఎఫ్ సిబ్బంది, ఎన్సిసి, ఫైర్, రెవెన్యూ, వైద్యశాఖ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




# జాతీయ మెగా లోక్ అదాలత్‌లో మొత్తం 4589 కేసుల పరిష్కారం

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:**

జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన క్యాలెండర్ కేసులు 383, డ్రంక్ అండ్ డ్రైవ్3098, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన కేసులు, ఈపెట్టి కేసులు1117 తదితర కేసులు మొత్తం 4589 కేసులు పరిష్కృతం కాబడినయని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది గత వారం రోజుల నుండి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి రాజీమార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని, ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించినందున ఈ కేసులు పరిష్కరించబడినాయని తెలిపారు. కేసుల పరిష్కారానికి కృషి చేసిన జిల్లా పోలీస్ అధికారులను, సిబ్బందిని ఎస్పీ ఈ సందర్భంగా అభినందించారు. లోక్ అదాలత్ ద్వారా ఇట్టి కేసుల పరిష్కారానికి ప్రతిభ చూపిన అధికారులు, కోర్టు డ్యూటీ ఆఫీసర్లకు తగిన రివార్డులను అందజేయడం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగానే జిల్లాలో నమోదైన 71 సైబర్ క్రైమ్ కేసులను పరిష్కరించి, ఇట్టి కేసులలో నగదును కోల్పోయిన బాధితులకు 15,86,229 రూపాయల నగదును కోర్టు ద్వారా అందజేయడం జరుగుతుందని తెలిపారు.



# న్యూ ఇరా జాన్సన్ కిడ్స్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**ఖమ్మం విద్యావిభాగం, ప్రభాతవార్త, డిసెంబర్ 22**

స్థానిక న్యూఇరా జాన్సన్ కిడ్స్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. విద్యార్థులు దేవదూతలు, శాంతాక్లాజా వేషధారణలతో ఆకట్టుకున్నారు. అనంతరం చిన్నారుల నృత్యాలు, పాటలతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ భూమేష్ కుమార్ కేట్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రిస్మస్ పండుగ ప్రేమ, త్యాగానికి ప్రతీక అని అన్నారు. డిసెంబర్ 25 అనేది క్రీస్తు పుట్టిన వేడుక అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చరిత్రకు జీవం పోస్తున్న ఖమ్మం ఖిల్లా జాఫర్ బౌలి సుందరీకరణ

**రోప్‌వే పనుల పరిశీలనలో కమిషనర్**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త డిసెంబర్ 22:**

శతాబ్దాల చరిత్రకు ప్రతీకగా నిలిచిన ఖమ్మం ఖిల్లా, ఖమ్మం జిల్లాకు మాత్రమే కాదు తెలంగాణ రాష్ట్రానికే ఒక విశిష్ట వారసత్వ కట్టడం. కాకతీయులు, తరువాత కుతుబ్‌షాహీ పాలకుల కాలంలో వ్యూహాత్మకంగా నిర్మించ ్బడిన ఈ ఖిల్లా, ఖమ్మం నగర సంస్కృతి- చరిత్రలకు అద్దం పడుతోంది. ఖిల్లా పైభాగం నుంచి కనిపించే నగర దృశ్యం, చారిత్రక నిర్మాణ శైలి, శిల్పకళా నైపుణ్యం నేటికీ సంద ్శకులను ఆకర్షిస్తున్నాయి. అటువంటి అపార చారిత్రక ప్రాధాన్యం కలిగిన ఖమ్మం ఖిల్లా పరిసర ప్రాంతంలో ఉన్న జాఫర్ బౌలి (బావి) సుందరీకరణ పనులు మరియు రోప్‌వే ప్రాజె క్ట్‌కు సంబంధించిన పనులను ఖమ్మం కమిషనర్ ఈరోజు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సంద ర్భంగా టూరిజం శాఖ అధికారులు, సంబంధిత ఏజెన్సీ ప్రతినిధులతో కమిషనర్ సమగ్రంగా చర్చించి, చారిత్రక వారసత్వాన్ని కాపాడుతూ ఆధునిక పర్యాటక సదుపాయాలు కల్పించేలా పనులు జరగాలని సూచించారు. ఖిల్లా అందాన్ని మరింత పెంచేలా జాఫర్ బౌలి సుందరీకరణ, పర్యాటకులకు సులభంగా ఖిల్లా చేరుకునే విధంగా ప్రతిపాదిత రోప్‌వే ప్రాజెక్ట్ రూపకల్పన ఉండాలని కమిషనర్ స్పష్టం చేశారు. భద్రతా ప్రమాణాలు, పర్యావరణ పరి రక్షణ, నిర్మాణ నాణ్యతపై ఎలాంటి రాజీ లేకుండా నిర్ణీత కాలవ్యవధిలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ అభివృద్ధి కార్యక్ర మాల ద్వారా ఖమ్మం ఖిల్లాను రాష్ట్ర స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడంతో పాటు, స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరగను న్నాయని అధికారులు తెలిపారు. చరిత్ర, సంస్కృతి, పర్యాటకాన్ని మేళవిస్తూ ఖమ్మం నగరానికి కొత్త గుర్తింపు తీసుకువచ్చే దిశగా కమిషనర్ చేస్తున్న ప్రయత్నాలు ప్రశంసనీయం అని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# ఆళ్లపాడులో కాంగ్రెస్ నుండి సిపిఎంలో పలువురి చేరిక



**బోనకల్, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుంచి పలువురు సోమవారం సిపిఎంలో చేరారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, జిల్లా నాయకులు దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్ మాట్లాడుతూ.. సీపీఎంలోకి చేరికలు ఒక మంచి శుభపరిణామమన్నారు. గ్రామంలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. సీపీఎంలో చేరిన వారిలో కందుల సత్యం, దొంతిబోయిన తిరుపతి, మరీదు ధనమూర్తి, మరీదు పరశురామ్, మరీదు చిన్న సైదులు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు పారా లక్ష్మీనారాయణ, పారా ఉమ, మర్రి తిరుపతిరావు, ఉప సర్పంచ్ బండి సైదమ్మ, శాఖ కార్యదర్శి బండి నాగేశ్వరరావు, పుల్లయ్య, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# మండలంలో నూతన సర్పంచులకు పట్టాభిషేకం

.ఏన్కూరు,డిసెంబర్ 22, ప్రభాతవార్త

:2024 ఫిబ్రవరి 1వ తేదీతో పాత పాలక వర్గాల పదవీకాలం ముగిసింది.ప్రత్యే క అధికారులు 20 నెలలపాటు ఇన్చార్జీలుగా వ్యవహరించారు.గ్రామ పంచా యతీ కార్యదర్శులు..అధికారులు ఎన్నికల ఫలితాల ధ్రువ పత్రాలు(ఫారం 1 5)రిటర్నింగ్ అధికారుల నుంచి అందుకొని మండలంలోని అన్ని గ్రామపంచా యతీలలో కొత్త పాలక వర్గాలతో మొదటి సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల పరిధిలోని 21 గ్రామ పంచాయ తీల కార్యాలయాలలో డి ఎల్ పి ఓ విజయలక్ష్మి..మండల పరిషత్ అభివృద్ధి అధికారి భాగ్యశ్రీ..ఎంపీవో జీవీఎస్ నారాయణ..పంచాయతీ కార్యదర్శులు.. సమక్షంలో గ్రామ ప్రథమపౌరులు సర్పంచులు..ఉప సర్పంచులువార్డుసభ్యు లతో..ఆయా గ్రామాలలో అధికారులు..చేతుల మీదుగా ఉదయం10:30 ని మిషాలకు ప్రమాణ స్వీకారం చేయించారు.భారత రాజ్యాంగానికి..తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం2018 కు అనుగుణంగా గ్రామ పంచాయతీ సర్పం చినైన..వార్డు సభ్యుడునైన..అను..నేను



శాసనం ద్వారా ఏర్పా టైన భారత రాజ్యాంగం పట్ల..నిజ మైన విశ్వాసం..విధేయత కలిగి ఉండి..నేను స్వీకరిం చబోతున్న విధిని నమ్మ కంగా నిర్వహిస్తానని..భగవంతుని పేర..సత్యనిష్ఠ తో ప్రమాణం చేస్తున్నానని భద్రుతండా సర్పంచ్ బానోతు లక్ష్మ..భగవాన్ నా యక్ తండా సర్పంచ్ ధారావత్ మణి..బురద రాఘవపురం సర్పంచ్ సాగబో యిన రాణి..గార్లఒడ్డు స ర్పంచ్ భూక్య నర్సి..కేసుపల్లి సర్పంచ్ బానోతు వెం కటేశ్వర్లు..కోదండరాంపురం తండా సర్పంచ్ బానోతు సైదమ్మ..మేడే పల్లి స ర్పంచ్ బండ్ల స్వాతి..మూల పోచారం సర్పంచ్ ధర్మ సోత్ లలిత..పెద్దిని కృష్ణ య్య బంజర సర్పంచ్ ధారావత్ ప్రమీల..రాయమాదారం సర్పంచ్ ధ రావత్ సోనీ..రాజలింగాల సర్పంచ్ ధనసరి నవీన్..రేపల్లెవాడ సర్పంచ్ అజ్మీర సురే ష్..శ్రీరామగిరి సర్పంచ్ జార సాంబయ్య..సూర్య తండా సర్పంచ్ ధా రావత్ రామకోటి..తిమ్మారావుపేట సర్పంచ్ గుగులోతు సుమలత..తూతక్కలింగ న్నపేట సర్పంచ్ గుగులోతు ప్రవీణ్..ఎర్రబోడు తండా సర్పంచ్ తేజావత్తు లలి త..నూకలంపాడు సర్పంచ్ ఇంజం శేషగిరిరావు..హిమాంనగర్ సర్పంచ్ లకా వత్తు సరోజ..జన్నారం ఎస్టీ కాలనీ సర్పంచ్ బానోతుమణి..గంగుల నాచారం సర్పంచ్ మలకం లక్ష్మి..తో పాటు..ఆయా గ్రామాల ఉపసర్పంచులు..వార్డు మెంబర్లు ప్రమాణం చేశారు.ప్రమాణ స్వీకారం పత్రాలపై సంతకం చేసిన అ నంతరం నూతన పదవి బాధ్యతలు చేపట్టారు.నూతన పదవి బాధ్యతలు చేపట్టిన వారికి గ్రామస్తులు..ప్రజా ప్రతినిధులు శాలువాలతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.గ్రామాలలో చేపట్టనున్న అభివృద్ధి పనులు..సంక్షేమ పథకాల నిర్వహణ..సమస్యలను పరిష్కరించేందుకు తీసుకోవలసిన చర్య లపై చర్చించారుఈ కార్యక్ర మంలో వివిధ పార్టీల కార్యకర్తలు..ప్రజాప్రతి ని ధులు,గ్రామస్తులు,పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

కారేపల్లి డిసెంబర్ 22: ప్రభాత వార్త

గ్రామపంచాయతీలో పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించడంతోపాటు పంచాయతీ అభివృద్ధికి పాటుపడతానని మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమారాణి అన్నారు. సింగరేణి మండలం మాదారం గ్రామపంచాయతీలు సోమవారం సర్పంచు వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారాన్ని పంచాయతీ కార్యదర్శి వాసం విజయ్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఉమా రాణి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ఎజెండాగా పెట్టుకొని పని



చేస్తానన్నారు .రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలతో కలిసి పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.. గ్రామ అభివృద్ధికి అందరి సహాయ సహకారాలు అవసరమన్నారు. పంచాయితీలో రహదారులపై వరద నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలోవేములపల్లి వీరన్న కావేటి పద్మ అజ్మీర శారద అజ్మీర నర్సింగ్ అజ్మీర బాలాజీ వాంకుడోత్ భారతరజనీ పాయం మునేందర్ బర్మావత్ సౌందర్య బానోతు మంగమాజీ ఎంపీటీసీ భాగం రూప నాగేశ్వరరావు మాజీ సర్పంచ్ అజ్మీర్ నరేష్ మంకెన్ని చిన్న సైదులు తుమ్మోజు రామ్మూర్తి అజ్మీర రవి మంకెన్ని పెద్ద సైదులు కాసాని లక్ష్మీనారాయణ ఎస్కే బందెల్లి తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి ఆసుపత్రి సీజ్

.ఏన్కూరు,డిసెంబర్ 22, ప్రభాతవార్త

:మండల కేంద్రమైన ఏనుకూరులోని ప్రధాన సెంటర్ పక్కనే ఉన్న గాయత్రి ఆ సుపత్రిలో నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి అనుమతులు లే కుండా నిర్వహిస్తున్నా ఆసుపత్రిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు సిబ్బందితో కలిసి సీజ్ చేశారు.సోమవారం గాయత్రి ఆసుపత్రిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు ఆకస్మికంగా తనిఖీ చేశా రు.ఈ తనిఖీల్లో ఆసుపత్రి నిర్వహణలో జరుగుతున్న అనేక అక్రమాలు వెలు గు చూశాయి. కేవలం



ఆర్.ఎం.పి అర్హత కలిగిన కొలిశెట్టి నరేష్ అనే వ్యక్తి..ని యమ నిబంధనలను అతిక్రమించి తన పరిమితికి మించిన వైద్య సేవలు ప్ర జలకు అందిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.నరేష్ ఎం.బి.బి.ఎస్ డాక్టర్ లాగా పైకి నటిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని..క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం కింద ఆసుపత్రికి ఎటువంటి రిజిస్ట్రేషన్ లేదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు స్పష్టం చేశారు.కొలిశెట్టి నరేష్ నియమ నిబంధన లకు విరుద్ధంగా వైద్యం చేయడం ప్రజల ఆరోగ్యానికి అత్యంత హానికరమని పేర్కొంటూ..ఆసుపత్రిని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.ఆసుపత్రిలో వైద్య రికార్డులను స్వాధీనం చేసుకున్నామని..బాధ్యులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని డాక్టర్ రామారావు హెచ్చరించారు.ఈ సందర్భంగా జిల్లా వై ద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు మాట్లాడుతూ..అర్హత కలిగిన వైద్యుల వద్దనే ప్రజలు వైద్యం చేయించుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ భూక్యా రాములు,ఆ సుపత్రి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలకులుగా..ఆదర్శ గ్రామాల భివృద్ధికి కృషి చేయాలి..

కొణిజర్ల డిసెంబర్ 22 ప్రభాత వార్త :

గ్రామ పంచాయతీల్లో గెలుపొందిన సర్పంచులు, పాలకవర్గ సభ్యులు అందురూ సమిష్టి కృషితో ముందుకు సాగి ఆదర్శ గ్రామాల అభివృద్ధికి పాటుపడి ప్రజలు మెచ్చే ప్రజా పాలకులుగా మంచి గుర్తింపు తెచ్చుకోవాలని శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సూచించారు. గెలుపొందిన సర్పంచులు, పాలక వర్గ సభ్యులు అందరు సోమవారం పదవి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా స్థానిక కొణిజర్ల మండల కేంద్రంలో గల పంచాయతీ కార్యాలయం ఆవరణలోకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే నారాయణరావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,స్థానిక కొణిజర్ల మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు అధ్యక్షాధ్వర్యంలో సర్పంచుల అభినందన సన్మాన సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షు లు నూతి సత్యనారాయణ కొణిజర్ల సర్పంచ్గా ఎన్నికైన గూదే పుష్పావతిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో గెలుపొందిన సర్పంచులు, పాలక వర్గ సభ్యులు అందరూ సమిష్టి కృషితో ముందుకు సాగి గాంధీ జీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాల నిర్మాణస్థాపనే ధ్యేయంగా పని చేసి ఆదర్శ గ్రామాల అభివృద్ధికి బాటలు వేసేలా కృషి చేసి ప్రజలు మెచ్చే ప్రజా పాలకులుగా గుర్తింపు తెచ్చుకొని, ఇందిరమ్మ గ్రామ రాజ్యపు వెలుగులతో నింపాలని ఆకాంక్షిస్తూ అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ, స్థానిక వైరా నియోజకవర్గ నాయక ప్రముఖులు, సిపిఎం, సిపిఐ పార్టీల నాయకులు పలువురు సర్పంచులు, ఆయా స్థానిక గ్రామాల నాయకులు, ప్రజలు హాజరై ఎమ్మెల్యేకి బ్రహ్మరథం పట్టినారు.

## కారేపల్లి సర్పంచ్ గా మేదరి టోనీ



కారేపల్లి,డిసెంబర్ 22 ప్రభాతవార్త

గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన అజెండా అని, మరి ఇతర ఏజెండాలు లేవని కారేపల్లి సర్పంచ్ మేదరి టోనీ అన్నారు.సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి నెహ్రూ స్పెషల్ ఆఫీసర్ వాడు నూతనంగా ఎన్నిక కాబడిన గ్రామ సర్పంచ్ టోనీ,ఉప సర్పంచ్,వార్డు మెంబర్లతో ప్రమాణ స్వీకారం నిర్వహించారు.అనంతరం సర్పంచ్ మేదరి టోనీ మాట్లాడుతూ...మండల ప్రజలు తనపై నమ్మకం ఉంచి ఇంతటి విజయాన్ని అందించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ.. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలుపుటకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని,నిస్వార్థ సేవతోనే రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు.అందరి ఆదరణతోనే నేడు విజయం సాధించానని అన్నారు.ప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధిపరచడంలో నిస్వార్ధంగా సేవ చేస్తానని తెలిపారు.కులమతాలకు ప్రాంతాలకు పార్టీలకు అతీతంగా వార్డు మెంబర్ల సహకారంతో కారేపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు.సింగరేణితో పాటు మిగతా గ్రామపంచాయతీలో సైతం సర్పంచ్ అభ్యర్థుల ప్రమాణ స్వీకారం పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి



కారేపల్లి డిసెంబర్ 22: ప్రభాతవార్త

గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ఎజెండాగా పెట్టుకొని పని చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామకృష్ణ పిలుపునిచ్చారు . సింగరేణి మండలం బాజు మల్లయ్య గూడెం నూతనంగా ఎన్నికైన సిపిఐ సర్పంచ్ కోరం కోటమ్మ ఉపసర్పంచ్ పోతురాజు ఉపేంద్ర పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్స వానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూరాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాలని అన్నారు. గ్రామ అభివృద్ధికి అందరి సహాయ సహకారాలు అవసరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీలకు ఇచ్చే నిధులను పెంచి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం నూతనంగా ఎన్నికైన పాలకవర్గం కృషి చేయాలన్నారు. అనంతరం నూతన పాలకవర్గాన్ని అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల కార్యదర్శి పాపినేని సత్యనారాయణ జిల్లా సమితి సభ్యులు ఉంగరాల సుధాకర్ ఏ ఐ టి యు సి నాయకులు వీరు నాయక్ దుద్దుకూరు వెంకటేశ్వరరావు రాయల రామారావు భాగం వెంకన్న శాఖ కార్యదర్శి బొమ్మగాని మహేష్ వార్డు సభ్యులు ఈసాల వెంకటేశ్వర్లు కోరం రాధా జర కోటమ్మ శాఖ నాయకులు పుసులూరి రాంబాబు,రాజు తదితర నాయకులు పాల్గొన్నారు

## మాణిక్యారం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

కారేపల్లి డిసెంబర్ 22 ప్రభాతవార్త

సింగరేణి: మండలం మాణిక్యారంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన ప్రజాప్రతినిధులు సోమవారం పదవి ప్రమాణ స్వీకారం చేశారు. సర్పంచ్ గా భూక్యా పద్మ వాచ్యా, ఉప సర్పంచ్ గా భూక్యా సునీత ప్రమాణ స్వీకారం చేశారు. వార్డు సభ్యులుగా నామా శ్రీదేవి, భూక్యా కోటయ్య, అజ్మీరా జ్యోతి, భూక్యా రేఖ, భూక్యా సునీత, అజ్మీర నాగేష్, భూక్యా విజయ, గుగులోత్ ప్రమీల, భూక్యా అశోక్, బాణోత్ శారద పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. పంచాయతీ కార్యదర్శి బి.నవీన్ వీరిచే ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొర్లపాటి కృష్ణమూర్తి, ధారావత్ బద్యాలాల్, యడ్లపల్లి సంతోష్, చాగంటి వెంకటేశ్వర్లు (చిన్న), ఈదర చలపతి, కోటేశ్వరరావు, భూక్యా రంగారావు, భూక్యా సైదా , భూక్యా రాంబాబు ,కుణుసోత్ వెంకట్రామ్ ,కుణుసోత్ సక్రూ, జేత్య, అనసూరి అప్పారావు,గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడి

### ఘనంగా జాతీయ గణిత దినోత్సవం వేడుకలు

నేలకొండపల్లి డిసెంబర్ 22 ప్రభాతవార్త: విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జ్యోతి వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు శ్రీనివాస



రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ గణితం వల్ల విద్యార్థుల మెదడు చురుకుగా పనిచేస్తుందని చెప్పారు. గణిత ఆచార్యులు డాక్టర్ జ్యోతిర్మయిరాణి విద్యార్థులకు గణితం యొక్క వివిధ రకాల అనువర్తనలు, శ్రీనివాస రామానుజన్ గణితంలో చేసిన కృషిని, వారి జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించి చెప్పారు. గణిత దినోత్సవ సందర్భంగా నిర్వహించిన వివిధ రకాల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వెంకటేశ్వర్‌రెడ్డి, ఇతర అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## తొలిరోజే గ్రామ పాలనను ప్రారంభించిన సర్పంచ్ లు

నేలకొండపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త : వివిధ గ్రామాలలో ప్రమాణ స్వీకారం చేసిన తొలి రోజే పలువురు సర్పంచులు గ్రామ పాలనను ప్రారంభించారు. అజయ్ తండా గ్రామ సర్పంచ్ గా తేజావత్ శివాజీ సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన వెంటనే గ్రామాభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో గొర్రెలు, మేకలకు ఆయన నట్టల నివారణ మందు వేసి కార్యక్రమానికి ప్రారంభించారు. గతంలో భైరవునిపల్లి గ్రామ పంచాయతీలో అజయ్ తండా గ్రామం కలిసి ఉన్నప్పుడు తేజావత్ శివాజీ సర్పంచ్ గా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకున్నారు. ఆ తర్వాత భైరవునిపల్లి గ్రామం నుంచి అజయ్ తండా ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పడింది. ఇటీవల జరిగిన అజయ్ తండా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గ్రామ పంచాయతీ సర్పంచ్ గా తేజావత్ శివాజీ మరొక పర్యాయం సర్పంచ్ గా ఎన్నిక కావడం గమనార్హం. గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన వెంటనే పశుసంవర్ధక శాఖ ఏర్పాటు చేసిన గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందుల ప్రారంభ కార్యక్రమంలో సర్పంచ్ శివాజీ పాల్గొని ప్రజలను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ తేజావత్ శివాజీ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని చెప్పారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఆయన చెప్పారు. అలాగే, మంగాపురంతండా పంచాయతీ సర్పంచ్ ధీరావత్ ఆశోకరాణి సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించి తొలి సంతకం అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. విద్యార్థులతో ముచ్చటించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం ఎలా ఉంటుందని, టీచర్లు రెగ్యులర్ గా వస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. మెరుగైన విద్య ను అందించేందుకు అందరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు. విద్యార్థుల సంఖ్య ను మరింత పెంచాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువు గ్రామస్తులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకెళతాం..

కూసుమంచి, డిసెంబర్ 22 (ప్రభాతవార్త) : బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు శ్రమించి భారతదేశంలో ప్రజాస్వామ్యానికి పునాదులు వేసిన భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకెళతామని కూసుమంచి మేజర్ పంచాయతీలో ఇటీవల



గెలిచిన బీజేపీ వార్డు సభ్యులు 8వ వార్డు గుండా ఉపేందర్ రెడ్డి, 5వ వార్డు మంద నవ్యచంద్రశేఖర్ గౌడ్ తెలిపారు. సోమవారం పంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం సందర్భంగా వారు ముందుగా కూసుమంచి మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రమాణ స్వీకారానికి హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అనుసరించే తాము ఈ రోజు ప్రజాస్వామ్య బద్ధంగా ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొని విజయం సాధించడం జరిగిందని అన్నారు. అంబేద్కర్ మార్గం అనుసరణీయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్...

ఏదులాపురం మున్సిపాలిటీ ప్రభాత వార్త : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు సోమవారం ఏదులాపురం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నాయుడుపేట వద్ద రామలీలా



ఫంక్షన్ హాల్లో విపత్తుల నిర్వహణపై మాక్ డ్రిల్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. విపత్కర సమయాల్లో శాఖల మధ్య సమన్వయం, ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించిన తరువాత తీసుకోవాల్సి న జాగ్రత్తలపై ఆయా శాఖల అధికారులు, సిబ్బంది చేపట్టాల్సి న కార్యక్రమాలపై డెమో నిర్వహించారు. ప్రత్యేక స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. పునరావాస కేంద్రాలకు బాధితులనుతరలించిన తరువాత వారికి అందించాల్సి న సదుపాయాలను సిబ్బందికి వివరించారు. సురక్షి త తాగునీరు, భోజన వసతి, వైద్య సేవలు, మందుల పంపిణీ తదితర కార్యక్రమాలను డెమో రూపంలో చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్

## కొలువు తీరిన కొత్త సర్పంచ్ లు, పాలక వర్గం

చిగురుమామిడి, ప్రభాత వార్త: చిగురుమామిడి మండలంలో గత రెండేళ్లుగా ఎదురుచూస్తున్న నూతన సర్పంచులకు ఎట్టకేలకు అధికారం చేతికి వచ్చేసింది. సోమవారం రోజున మండలంలోని 17 గ్రామాల్లో నూతనంగా ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు, పాలకవర్గం, ఉప సర్పంచ్ ల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు ఆయా గ్రామాలను పాలించిన స్పెషల్ ఆఫీసర్లు నూతనంగా ఎన్నికైన సర్పంచులకు పరిపాలన పదవీ బాధ్యతలను అప్పగించి ప్రమాణ స్వీకారం చేయించారు. సుందరగిరి గ్రామ స్పెషల్ ఆఫీసర్ అయిన తహసిల్దార్ ఎం రమేష్ సర్పంచ్, పాలక వర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయించారు. చిగురుమామిడిలో ఆకవరం భవాని, రేకొండలో అల్లెపు సంపత్, బొమ్మనపల్లి లో కొంకట మోనిక, సుందరగిరిలో జంగ శిరీష, ఉల్లంపల్లిలో అలువాల శంకర్, కొండాపూర్ లో మార్క రాజ్ కుమార్, నవాబుపేటలో గూళ్ల రజిత, గాగిరెడ్డిపల్లి లో సన్నీళ్ల కవిత, ఇందుర్తిలో చింతపూల నరేందర్, ముదిమాణిక్యంలో బోయిని రమేష్, రామంచలో ఒంటెల కిషన్ రెడ్డి, ఒగులాపూర్ లో గడ్డం రమాదేవి, చిన్న ముల్కనూర్ లో సాంబారి భారతమ్మ, పీచుపల్లి లో పీచు సత్యనారాయణరెడ్డి, లంబాడిపల్లి లో కాటం సంపత్ రెడ్డి, సీతారాంపూర్ లో గోగురి లక్ష్మి, గునుకులపల్లిలో గునుకుల మధుసూదన్ రెడ్డి గార్లు సర్పంచ్ లుగా ప్రమాణ స్వీకారం చేశారు. రెండేళ్లుగా గ్రామాలు అభివృద్ధి లో వెనుకబడ్డాయని, తమ పరిపాలన కాలం ఐదేళ్లలో గ్రామాలను అన్ని



రంగాలలో అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తామన్నారు. తమను గెలిపించిన గ్రామస్తులందరికి రుణపడి ఉంటామని, గ్రామ పాలకవర్గం, ఉపసర్పంచ్ గ్రామస్తుల సహాయ సహకారాలతో గ్రామాలను డెవలప్మెంట్ చేసుకోవాలన్నారు. సుందరగిరి లో విజయోత్సవ సంబరాలతో బాటు గ్రామస్తులకు నూతన సర్పంచ్ భోజనాలు ఏర్పాటు చేశారు.

## బాధితకుటుంబానికి బీమాచెక్కు అందజేసిన బ్యాంకు అధికారులు

### రూ.25లక్షల చెక్కు నామినీకి అందజేత

కూసుమంచి, డిసెంబర్ 22 (ప్రభాతవార్త) : బ్యాంకు నుంచి లోన్ తీసుకుని, ఇన్సూరెన్స్ చెల్లించిన ఖాతాదారుని కుటుంబానికి బ్యాంకు అధికారులు సోమవారం రూ. 25లక్షల బీమా చెక్కు అందించారు. వివరాల్లోకి వెళితే.. యూనియన్ బ్యాంకు పాలేరు శాఖ



యందు పాలేరు గ్రామానికి చెందిన ఎడవెల్లి వీరభద్రారెడ్డి అనే ఖాతాదారుడు లోన్ తీసుకున్నారు. ఇటీవల కాలంలో ఆయన ప్రమాదవశాత్తు చనిపోవడం జరిగింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఖాతాదారుడు 27 వేల రూపాయల చెల్లించి ఇన్సూరెన్స్ చేసుకోవడం జరిగింది. ఆ ఇన్సూరెన్స్ కు సంబంధించి 25 లక్షల బీమాని వారి కుటుంబానికి యూనియన్ బ్యాంకు అనుబంధ సంస్థ అయిన కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ 25 లక్షల రూపాయల క్లైమ్ చెక్కుని యూనియన్ బ్యాంకు రీజినల్ హెడ్ హనుమంతు రెడ్డి, బ్రాంచ్ మేనేజర్ రమేష్, కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ రీజినల్ మేనేజర్ శివ కుమార్ ఆధ్వర్యంలో ఖాతాకు నామినీగా ఉన్న వీరభద్రారెడ్డి భార్య ఎడవెల్లి వాణికి చెక్కు అందించినట్లు బ్యాంకు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి ఖాతాదారుడు బీమా చెల్లించి, కుటుంబానికి తగిన భరోసా ఇవ్వాలని సూచించారు.

## చెరుకు తోటలో కొండచిలువ కలకలం

## కొండచిలువ

### కొట్టి చంపిన కూలీలు

నేలకొండపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త: చెరుకు నరుకుతున్న కూలీలకు ఒక్కసారిగా కొండ చిలువ కనిపించింది. దీంతో ఆందోళనతో కూలీలు పరుగులు తీశారు. వివరాలు ఇలా ఉన్నాయి. మోటాపురం గ్రామంలో రామూర్తి అనే రైతుకు చెందిన చెరుకు తోటలో



సోమవారం ఉదయం ఏపీ కి చెందిన కూలీలు చెరుకు నరికేందుకు తోటలోకి వెళ్లారు. చెరుకు కొట్టేందుకు పని ప్రారంభించగానే కొండ చిలువ ఒక్కసారిగా కదిలింది. దీంతో కూలీలు ఉలిక్కిపడ్డారు. భయంతో చెరుకు తోటలో పరుగులు తీశారు. కొద్దిసేపటికి కూలీలు మరి కొంత మంది గ్రామస్తులు ఘటనా స్థలంకు చేరుకుని కొండ చిలువ ను హతమార్చారు. దాదాపు 12 అడుగులు, 40 కిలోల బరువు ఉంది. కూలీలు అప్రమత్తంగా ఉండటం వలన పెను ప్రమాదం తప్పిందని ఏపీ చెందిన కూలీలు తెలిపారు.

# అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలవాలి

**కామేపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త:**

పల్లె సీమలే దేశానికి పట్టుగొమ్మలు అని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అ భివృద్ధి చెందినట్లు అని పలికిన మహా త్మా గాంధీ చెప్పిన విధంగా గ్రామాలను అభివృద్ధి చేసుకొని, ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని పాలకవర్గ సభ్యులకు జిల్లా కాంగ్రెస్ నాయకులు, మాజీ జెడ్పిటిసి మేక ల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హను మంతరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్ బాబు పిలుపునిచ్చారు. కామేపల్లి మండల వ్యాప్తంగా నూతనం గా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవ ర్గాలు సోమవారం కొలువు తీరాయి. ఈ నేపథ్యంలో కామేపల్లి మండలం కొమ్మినే పల్లి, రుక్కి తండా, పలు గ్రామ పంచాయ తీల ప్రమాణ స్వీకార మహోత్స వంలో మ ల్లి బాబు యాదవ్ ముఖ్య అతిథిగా పా ల్గొని నూతన పాలకవర్గ సభ్యులకు, సర్పంచులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలను మెప్పించే విధంగా పాలన సాగాలని, నిస్వార్థమైన సేవ పక్షపాతం లేకుండా పాలన అందించాలని, గ్రామం లోని సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా గా భావించాలని సూచించారు. గెలుపు ఓటములు శాశ్వతం కాదని, ఎన్ని కలకు ముందు రాజకీయాలు వర్గాలు మాత్రమే ఉండాలని, తదనంతరం గ్రామాన్ని పూర్తిస్థాయిలో అందరూ సహక రిస్తేనే గ్రామ



అభివృద్ధి జరుగుతుందని, దీని ద్వారా ఆదర్శ గ్రామంగా తయారు చేసుకోవచ్చని పిలుపునిచ్చారు. ఒడిపో యిన వారు కూడా ప్రజలలో ఉంటే ఎప్ప టికైనా గెలువు సాధ్యమవుతుందని, నిరుత్సా హ పడాల్సిన అవసరం లేదని మనోధైర్యం కల్పించారు. గ్రామ పంచాయ తీ సర్పంచ్ ప్రభుత్వానికి గ్రామానికి మధ్య మధ్యవర్తిత్వం వహించి పథకాలు పూర్తి స్థాయిలో అమలయ్యేటట్లుగా చూడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అధి కారులు, అనధికారులు, కొమ్మినేపల్లి సర్పం చ్ ధరావత్ అనురాధ, రుక్కి తండా స ర్పంచ్ గుగులోతు రమాదేవి, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, పరిమిశెట్టి సాం బయ్య, వార్డు మెంబర్లు బానోతు బుజ్జి, జాటోత్ కవిత, చిన్నబోయిన అరుణ, ఉబ్బ ని నాగార్జున, కురసం రామ్మూర్తి, గుగులో తు కిషన్, ధనియాకుల మాధవరావు, ధ నియాకుల బేబీ, భూక్య అరుణ, బాదావ త్ రాజి, షేక్ మీరాంబి, ధరావత్ లాలు, దొడ్డ పరమేష్, బానోత్ రామచంద్ర, గ్రామ పెద్దలు గుగులోతు రవి, కొమ్మినేని శ్రీనివా సరావు, శీలం పుల్లయ్య, షేక్ రబ్బానీ పాషా, జక్కంపూడి వెంకటేశ్వర్లు, మేకల లక్ష్మీనారాయణ, దేరంగుల తిరుపయ్య, రాయల నాగ శంకర్, బండి ఉపేందర్, జన్నారపు లింగయ్య, దొడ్డ వేణు, చల్ల మల్లయ్య, భూక్య నాగేంద్రబాబు, బాదావ త్ నాగరాజు, ఉబ్బని రాములు, ఉబ్బని భద్రయ్య , చిన్నబోయిన కృష్ణ, సత్యం, కోట రాజు కోట అనిల్, వీరబాబు, కానబోయిన బిక్షం, జాటోత్ రామ, కురసం అచ్చయ్య, బానోతు దేవ సింగ్, బానోతు దానియా, కార్యకర్తలు భారీగా పాల్గొ న్నారు.

# ఆనందోత్సాహాలతో సర్పంచుల పట్టాభిషేకం

**నేరేడుచర్ల డిసెంబర్ 22 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మండలంలోని నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గం ఆనందోత్సవాల మధ్య ప్రమాణ స్వీకారం చేశారు, మండలంలో 19 గ్రామ పంచాయతీలకు ఎన్నికైన సర్పంచులు ,168 వార్డులకుఎన్నికైన వార్డు మెంబర్ల చే ఎండిఒ సోమ సుందర్ రెడ్డి, తహసిల్దార్ సురభి సైదులు, ఎంపీఓ నాగరాజు, వ్యవసాయ అధికారి జావేద్ లతో పాటు గ్రామ కార్యదర్శులు నూతన పాలకవర్గ సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు, దిర్శించర్ల సర్పంచ్ గా ఎన్నికైన బుర్రి శీను, కల్లూరు సర్పంచ్ గా చలసాని మంజుల శ్రీనివాసరావు, పెంచికల్ దిన్న సర్పంచిగా నర్సింగ్ చిన్న స్వాములు, చిల్లేపల్లి సర్పంచ్ గా కోడిది అవర్థ, బక్కయ్య గూడెం సర్పంచ్ గా శానం సుభద్ర, మోడల్ నిన్న సర్పంచిగా వంగాల సుజిత,





దావారం సర్పంచిగా చింతకుంట్ల వీరారెడ్డి, జానల్దిన్న సర్పంచిగా గజ్జి సరిత, కందుల వారు కూడా సర్పంచిగా ఊటుకూరి మాధవరెడ్డి, లాల్ లక్ష్మీపురం సర్పంచ్ గా పర్వతం చిన్న వెంకన్న, మేడారం సర్పంచ్ గా పారపల్లి నత్యనారాయణ, ముకుందాపురం సర్పంచ్ గా పల్లె ఎల్లమ్మ, రోళ్లవారిగూడెం సర్పంచ్ గా భానోత్ విజయ, సోమవారం సర్పంచ్ గా షేక్ రహీముద్దీన్, వైకుంఠపురం సర్పంచ్ గా బెజ్జం భవాని, ఎల్లారం సర్పంచ్ గా దుండిగల వనజ, ఫతేపురం సర్పంచ్ గా ఎదుల్ల సుజిత, పులగంబండ సర్పంచ్ గా భానోత్ మంగ, పురుగుల తండా సర్పంచ్ గా భానోత్ నాగు నాయకుల తో పాటు ఉపసర్పంచ్ లు వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు, గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవాలలో ఎన్నికల్లో మద్దతు ప్రకటించిన రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉపాధి హామీలో హామీ నీ తొలగిస్తే నిర్వీర్యమే..

**నేరేడుచర్ల డిసెంబర్ 22 ప్రభాతవార్త**

ఉపాధి హామీ పథకంలో హామీ నీ తొలగిస్తే పథకం నిర్వీర్యమేనని తెలంగాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు ఆరోపించారుమహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం రద్దు చేయడంపై నేరేడుచర్ల లో గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేసిన సందర్భంగా మాట్లాడుతూ2005లో తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసేందుకే కేంద్రం కొత్త బిల్లు తీసుకొచ్చిందని విమర్శించారు, ఈ కొత్త బిల్లు చట్టమైతే ఉపాధి హామీ చట్టం తల లేనిమొండెంగాతయారవుతుందన్నారు. గ్రామీణ



కూలీలకు కొద్దిమేరకైన అండగా వున్న ఈ చట్టాన్ని కేంద్రం రద్దు చెయ్యబోతుందా? అని ప్రశ్నించారు. కొత్త చట్టం ద్వారా ఏ మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారన్నారని పనిదినాలు 125 రోజులకు పెంచుతున్నట్లు చెప్పి, 60 రోజులు పని నిషేధం విధించారని విమర్శించారు. ఉపాధి హామీ పనులు ఫిబ్రవరి 20 నుంచి జూన్ 20 వరకు 75 శాతానికి పైగా జరుగుతాయని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని. ఉపాధి హామీ చట్టం అమలుకు కేంద్ర ప్రభుత్వం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వాలు 10 శాతం నిధులు ఇస్తున్నాయని కొత్త బిల్లు ప్రకారం 40 శాతం వాటా రాష్ట్రాలు ఇవ్వాలని పేర్కొనడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకంరాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పొదిల వెంకట్ ప్రజా సంఘాల నాయకులు బత్తిని శ్రీనివాస గౌడ్ బండి శ్రీనివాస్ హోతీరాం నాయక్ అంబటి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి

**ఏన్కూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త :**

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని కల్లూరు ఏసీపీ వ సుందర యాదవ్ అన్నారు. సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించేం దుకు తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్ బీ) ఆధ్వర్యం లో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమం లో .సోమవారం రేపల్లెవాడ గ్రామములో సైబర్ నేరాలపై ఏసీపీ వసుంధర యాదవ్ ప్రజలకు అవగాహన కల్పించారు. .మారుతున్న టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్నారన్నారని.. అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. ఆన్‌లైన్ మోసాలు ఎ క్కువగా జరుగుతున్న నేపథ్యంలో వాట్సప్ లో వచ్చే లింక్‌లను ఎవరు కూడా ఓపెన్ చేయవద్దని పేర్కొన్నారు. సైబర్ నేరాల్లో విద్యావంతులే అధికం గా మోసపోతుండడం బాధాకరమన్నారు. మల్టీలెవల్ మార్కెటింగ్..ఇన్వెస్ట్ మెంట్ ఫ్రాడ్..ఇతర ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆమె అన్నారు. డిజిటల్ అరెస్ట్ అనేది చట్టంలో లేదని.. ఏ పోలీస్ అధికారి నేరుగా వాట్సప్ వీడియోకాల్స్ చేయరని.. డిజిటల్ అరెస్టులు అని ఎవరైనా కాల్స్ వ స్తే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని ఆమె అన్నా రు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్లకు బలంగా మారిందన్నారు. సైబర్ నేర గాళ్ల చేతిలో నష్టపోతే తక్షణమే1930లో ఫిర్యాదు చేయాలని ఆమె కోరారు.

## నేడు కామేపల్లి లో ఉచిత హోమియో వైద్య శిబిరం

**కామేపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన కామేపల్లి లోని శ్రీ గురు హరిహర మహా క్షేత్రం (శివాలయం సద్గురు మందిరం) వద్ద మాస్టర్ ఇకే ఆధ్యాత్మిక సేవాసంస్థ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత హోమి యో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు దేవా లయ కమిటీ సభ్యులు సోమవారం తెలి పారు. ఉదయం 8 గంటల నుండి మధ్యా హ్నం 2 గంటల వరకు శిబిరం కొనసాగు తుందని తెలిపారు. అని వయస్సు గల వారికి అన్ని రకముల వ్యాధులకు ఉచి తంగా మందులు ఇవ్వడం జరుగుతుంద న్నారు. ఈ సదవకాశాన్ని గ్రామస్తులు, రోగు లు, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాల కొరకు 9848568398, 9866218599, 9966135068 లను సంప్రదించాలని వారు కోరారు.

## గ్రామ అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తా

## తాళ్లగూడెం ఉపసర్పంచ్ శెట్టి శ్రీనివాస రావు

**కామేపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త:**

గ్రామ అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తా నని కామేపల్లి మండలం తాళ్ల గూడెం పంచాయతీ ఉప సర్పంచ్ శెట్టి శ్రీనివాస రావు అన్నారు. స్థానిక పంచాయతీ కార్యా లయంలో సర్పంచ్ లకావత్ సునీత, వా ర్డు సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం శ్రీనివాసరావు మాట్లా డారు. ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేయ డం జరుగుతుందన్నారు. గ్రామ అభివృద్ధి కి ప్రత్యేక ప్రణాళికలతో కార్యాచరణ రూ పొందించి అమలు చేస్తామన్నారు. పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలపడం జరుగుతుం దన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కొలువు దీరిన కొత్త పంచాయతీ పాలకవ ర్గాన్ని అభినందించారు. శాలువా కప్పి సత్కరించారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు

## ప్రపంచ తెలుగు కవుల కవితోత్సవానికి కొత్తపల్లి కృష్ణారావు కు ఆహ్వానం

**కామేపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త:**

ప్రపంచ తెలుగు కవుల కవితోత్సవానికి కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేం ద్రంలో ఫార్మసిస్ట్ గా పని చేస్తున్న కొత్తపల్లి కృష్ణారావుకు ఆహ్వానం అందింది. కళారత్న తెలుగు రక్షణ వేదిక జాతీయ అధ్యక్షు డు పొట్లూరి హరి కృష్ణ ఆధ్వర్యంలో తు మ్మలపల్లి కళా క్షేత్రంలో పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఇండియన్ మెడి కల్ అసోసియేషన్ లోవిజయవాడ బుక్ ఫెస్టివల్ భవనం లో రామ్మోహన్ రాయ్ గ్రంథాలయంలో ఐదు వేదికల్లో కవి సమ్మే ళనాలు నిర్వహించనున్నారు. ఈ సంద ర్భంలో ప్రముఖ కవులు, రాష్ట్ర సాంస్కృ తిక శాఖ మంత్రి, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు చలపాక ప్రకాశ్ హాజరు కాను న్నారు. కొత్తపల్లి కృష్ణారావు సోమవారం ఆహ్వాన పత్రిక ను అందుకున్నారు.

## నక్ష బాటను గుర్తించిన అధికారులు

**రాజపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త:**

కబ్జాకు గురైన నక్ష బాటను ప్రభుత్వ అధికారులు గుర్తించారు. వివరాల్లోకెళితే మండలంలోని బొందుగుల గ్రామంలోని ఓ ప్రైవేట్ వెంచర్ లో నక్షబాట కబ్జాకు గురైందని గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రభుత్వ అధికారులు సోమవారం రోజు సర్వే చేపట్టారు. నక్ష బాటని గుర్తించారు. రెండు రోజుల్లో వెంచర్ యాజమాన్యులు గ్రామస్తులకు బాటను